REGD NO- A 81.　విడిప్రతి 0-20 న. పై.　22-11-63 శుక్రవారం

జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 35]　సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి　[సంచిక 47

కేంద్రంలో క్రొత్తమంత్రి

కేంద్రంలో విద్యామంత్రిగా క్యాబినెట్ హోదాతో శ్రీ ఎం. సి. చాగ్లా నియమింపబడినారు. అట్లనే విద్యాశాఖలో ఉపమంత్రిగా ఉత్తరప్రదేశ్ పార్లమెంటు సభ్యుడు శ్రీ భక్తదర్శన్ నియమితులైనారు. ఆహారశాఖలో ఉపమంత్రిగా వున్న శ్రీ ఏ. ఎం. థామస్‌కు సహాయమంత్రిగా హోదా పెంచబడింది. ఇవిగాక కొన్ని క్రొత్తశాఖలు, శాఖల పునర్విభజనలు గూడా జరిగినవి. కేంద్రంలో మంత్రుల నియామకము; శాఖలమార్పులు - చేర్పులు ఒకనాటికి తెగని నిరంతర కార్యక్రమంగా కొనసాగుచూ, యిప్పుడూ అనిశ్చితస్థితి తాండవమాడుచున్నది!

శ్రీ చాగ్లా నియామకంతో క్యాబినెట్ మంత్రుల సంఖ్య 11 అయింది. బహుశా జనవరిలో శ్రీ సంజీవయ్యగారి నియామకం వుండవచ్చునేమో.

శాసనసభలో నెల్లూరు

★ మైనర్ ఇరిగేషన్ కేటాయింపులో జిల్లాకు 10 లక్షల రూపాయలే!
★ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రస్తావన
★ జిల్లాలో శిస్తు ఋణాల బకాయీలు

(మా హైదరాబాదు విలేఖరి)

గత ఆర్థిక సంవత్సరంలో, అనగా 1962-63 లో, మైనర్ ఇరిగేషన్‌స్కీముల క్రింద ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం రు 208 లక్షలు ఖర్చుచేయగా, అందు నెల్లూరు జిల్లాలో రు 977 వేలు మాత్రమే ఖర్చయింది.

పశ్చిమగోదావరిలో రు33లక్షల26వేలు, కృష్ణాలో రు 24లక్షల 75వేలు, గుంటూరు జిల్లాలో రు 23లక్షల 68వేలు, మెదక్-హైదరాబాద్ జిల్లాల్లో రు 19లక్షల 73వేలు ఖర్చుచేశారు.

కరువుకాటకాలకు నిలయమైన అనంతపురంజిల్లాలో రు 188 వేలు, వెనుకబడిన ఆదిలాబాద్ జిల్లాలో 470 వేలు ఖర్చయింది.

మైనర్ ఇరిగేషన్ పథకాల విషయంలో ప్రభుత్వం తెల్గాజిల్లాలకు యీ విధంగా హెచ్చుమొత్తాలు వెచ్చించేకంటే, ప్రాజెక్టుల విషయంలో వెనుకబడిన ప్రాంతాలకు తొలిప్రాధాన్యతనిచ్చే విధంగా ప్రభుత్వం తన విధానాన్ని పునర్విమర్శించుకోవడం అవసరం.

నెల్లూరు జిల్లాపేరుకు డెల్టాజిల్లా అనేగాని యీ జిల్లాలో కోవూరు, నెల్లూరు తాలూకాలు తప్పితే మిగతా అన్ని తాలూకాలు, మరీ ముఖ్యంగా దర్శి, పొదిలి, కనిగిరి, కందుకూరు, ఉదయగిరి తాలూకాలు, యిటు వెంకటగిరి తాలూకా, రాపూరు, గూడూరు తాలూకాలు యిరిగేషన్ విషయంలో యెంతో వెనుకబడి వున్నాయి.

నెల్లూరు జిల్లావాడు, యీ జిల్లా ప్రజల అవసరాలు బాగుగా గుర్తెరింగిన వి. వి. గారి హయాంలోనైనా మైనర్ యిరిగేషన్ సౌకర్యాల విషయంలో జిల్లాకు న్యాయం జరిగేట్లు చూచుకొందురుగాక.

ఇది విన్నారా?

★ 1961-62 ఆఖరుకు 177 లక్షల రూపాయల మొత్తం కరెంటుబిల్లు బకాయి వున్నాయట. (తెలంగాణా 108 లక్షలు, ఆంధ్ర 69 లక్షలు)

★ ఒక పారిశ్రామిక వేత్త తన ఫ్యాక్టరీ నిర్మాణకాలంనుండి గూడా యేదోఒక మిషమీద కరెంటు ఛార్జీలు కట్టకుండా 24 లక్షల 40 వేలకు బకాయిలను పేర్చారట.

★ పేచీలోలేనిమొత్తం 9 లక్షలు అని తేలినా, అదీచెల్లించకుండా సతాయిస్తున్నారట!

★ ప్రభుత్వేతర జాయింట్ స్టాక్ కంపెనీలలో మన రాష్ట్రప్రభుత్వం 413 లక్షలు పెట్టుబడి పెట్టింది.

★ అందులో 7 కంపెనీలు లిక్విడేషన్‌లో వున్నాయి. వాటిల్లో ప్రభుత్వం పెట్టుబడి 25లక్షల 68 వేలు.

★ ప్రభుత్వకార్యాలయాల లెక్కల స్థానిక తనిఖీలలోగానీ, సెంట్రల్ ఆడిట్‌లోగానీ మొత్తం 17,067 పద్దుల ఖర్చులకు 1961-62 నాటికి అభ్యంతరాలు తెల్పబడినాయి. అందులో మూడేళ్ళపైనుంచి పరిష్కృతంకాకుండావున్న ఆక్షేపణలు పబ్లిక్‌వర్క్సు శాఖలో 2726, ప్లానింగ్‌లో 386, వ్యవసాయశాఖలో 446, రివిన్యూలో 346, విద్యాశాఖలో 292, పరిశ్రమలశాఖలో 190 ఆక్షేపణలు మూడేళ్లకుమించి పాతబడివున్నాయట.

నెల్లూరు సెంట్రల్ బ్యాంకు

నెల్లూరుజిల్లా కోపరేటివ్ సెంట్రల్ బ్యాంకును "సి" తరగతి బ్యాంకుగా నిర్ణయించిన మాట నిజమేనని శ్రీ వేమయ్యగారి ప్రశ్నకు జవాబుగా అసెంబ్లీలో ఆర్థికమంత్రి అంగీకరించారు.

మన యీ సెంట్రల్ బ్యాంకుకు రావలసిన బాకీలలో వాయిదాలు తీరిపోయిన బాకీలు దాదాపు 170 లక్షలుపైగా వుంటుందని, అందువల్ల ప్రభుత్వం ప్రత్యేకంగా యీ బ్యాంకుకు ఆర్థిక సహాయం చేయ లేదనికూడా వారు సెలవిచ్చారు.

గడువు దాటిపోయిన బకాయీలనన్నింటిని సక్కర్చిగా వసూలు చేసేందుకు యిద్దరు డిప్యూటీ రిజిష్ట్రార్లను ప్రత్యేకంగా నియమించినట్లు గూడా వారు విశదీకరించారు.

రైతులకు పరపతి సౌకర్యాలు కొత్తగా కల్పించేందుకు, బ్యాంకు సంబంధిత ఇతర కార్యకలాపాల నిర్వహణకు రిజర్వుబ్యాంకు వద్ద రు 67 లక్షల 84 వేల రూపాయలు అప్పుచేసుకునేందుకు ప్రభుత్వం హామీ వుందని దాని ఆధారంపై రిజర్వుబ్యాంకు నుంచి సెంట్రల్ బ్యాంకుకు పరపతి లభిస్తూన్నదని, మొత్తంమీద సెంట్రల్ బ్యాంకు పరిస్థితి సంతృప్తికరంగానే వుందని శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు వివరించారు.

బ్యాంకు నిధులుగాని, బ్యాంకుపేరుతో

—కొరవ 12 వ పేజీలో

గుంటూరు ఛేర్మెన్ పదవి

సిటిజన్స్‌ఫ్రంట్ నాయకులమధ్య కీచులాట

రంగాన్ని హైదరాబాదుకు మార్చాలని హనుమయ్య ఆలోచన

మున్సిపల్ ఎన్నికలలో ప్రజాస్వామ్యవాదుల విజయానంతర పరిణామాలు, "సిటిజన్స్‌ఫ్రంట్" నాయకుల పదవీ వ్యామోహం హాస్యాస్పదంగా తయారైంది. కమ్యూనిస్టు శక్తులను ఓడించడమే ధ్యేయంగా ఏర్పడిన ప్రజాస్వామ్యవాదుల కూటమి ఈనాడు "ఛేర్మెన్" పదవికొరకు, కుల, మత, వర్గతత్వాలను, అధికార, అనధికార కాంగ్రెసు పార్టీ ముఠాలను లేవనెత్తి కదనానికోరంగు మారుస్తోంది.

గతసంచికలో వెలువడించినట్లు ఈ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీగా పోటీ చేయక పోవటానికి ముఖ్యకారకులైన శాసనసభ్యుడు శ్రీ చేబ్రోలు హనుమయ్య తమ ఆశయాన్ని సాధించుకోలేని పరిస్థితులకు లోనై ఎన్నికల అనంతరం రంగస్థలాన్ని హైదరాబాదుకు తరలించటానికి తహ తహ లాడుతున్నారు. పురపాలక శాఖామాత్యులు వీరికి రక్షణ ఇవ్వగలరనే ఆశ, వదంతి, బాగవ్యాప్తిలోవున్నది.

కాంగ్రెసులో కురువృద్ధునిలాటి శ్రీ రావెల సూర్యనారాయణ తమకూ ఛేర్మెన్ అవకాశం అంతో ఇంతో కలదంటున్నారు.

ఈనెల 11-వ తేదీన ఛేంబర్ ఆఫ్ కామర్సులో జరిగిన ఫ్రంటు కౌన్సిలర్ల సన్మానసభలో ఫ్రంట్ నాయకులలో ముఖ్యులు, శ్రీ బ్రహ్మానందరెడ్డిగారికి ముఖ్యులు అయిన శ్రీ తమ్మారంగారెడ్డిగారు ఈసారి ఛైర్మన్ పదవి క్రొత్తవారికి ఇవ్వడం వాంఛనీయం అని అన్నప్పుడు ఆ సభలోనేవున్న శ్రీ చేబ్రోలు హనుమయ్యగారు ఆశ్చర్యచకితులైనట్లు తెలుస్తోంది.

శ్రీ కొత్త రఘురామయ్య, శ్రీ దామోదరం సంజీవయ్య వర్గంవారైన శ్రీ శనక్కాయల అంకమ్మను ఛైర్మన్ చేయాలని పట్టుదలతో ఆ పనికై జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వెనిగళ్ళసత్యనారాయణను పని చేయవలసినదిగా నియోగించినట్లు,అందుపై వారు గుంటూరువచ్చి ఆ ప్రయత్నంలో తీవ్రంగా పనిచేస్తున్నారు. ఇంతవరకు, గుంటూరు పురపాలక సంఘానికి తెలగకులస్థులు ఛైర్మన్ కాలేదుగనుక ఈసారి అవకాశం వారికి యివ్వాలని, మాజీ శాసనసభ్యులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు ప్రభృతులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. శ్రీ మేడూరి ముఠా రాజకీయాలలో శ్రీ సంజీవరెడ్డి వర్గంవారైనా,స్థానిక రాజకీయాలలో సంజీవయ్య వర్గంవారైన శ్రీ అంకమ్మను బలపరచడం కేవలం స్వకులస్థుడనే అభిమానంతోనేకాదా? అని కొందరు వాదిస్తున్నారు.

ఇక శ్రీ బ్రహ్మానందరెడ్డి వర్గం జిల్లా ముఖ్యకేంద్రంలో తమ వర్గఅభ్యర్థి అధ్యక్షుడుకావడం అవసరం అన్న భావంతో తమవర్గానికి ప్రారంభంనుండీ అండదండలుగావుంటున్న వైశ్యకులస్థులైన శ్రీ తెల్లాకుల కోటేశ్వరరావుగారిని, లేకపోయిన పక్షంలో వారి అంగీకారంతో శ్రీ కొండా వెంకటేశ్వరరెడ్డిని అధ్యక్షునిగా చేయాలని చూస్తున్నారు. ప్రముఖ వర్తకశ్రేష్ఠుడు శ్రీ మద్ది సుదర్శనం గతంలో ఛైర్మన్‌గా తమవారైన శ్రీ రావిపూడి సుబ్బారావు స్వల్పకాలమే వ్యవహరించారని, అందువలన ఈసారి వారికి అవకాశమివ్వాలని తమ కులస్థులకు నచ్చచెప్పచూసుకుంటున్నారు.

'శీలానంద్'

శ్రీ నడింపల్లివారి అండదండలలో విజయం సాధించిన శ్రీ కొండలపాటి అంకమ్మ చౌదరి తమకులస్థులైన శ్రీ చేబ్రోలు హనుమయ్యతో చేతులుకలిపి గురువుకు పంగనామాలు పెట్టినట్లే చెప్పుకొంటున్నారు.

ఈనాడు కౌన్సిలర్లుగా ఎన్నికైనవారిలో 19మంది సిటిజన్స్ ఫ్రంట్,11మంది ప్రజాసమితి, 7గురు స్వతంత్రులు కలరు. 'సిటిజన్స్ ఫ్రంట్'లో 10 మంది శ్రీ చేబ్రోలు హనుమయ్యగారిని బలపరచేవారు, 9 మంది శ్రీ శనక్కాయల అంకమ్మను బలపరచేవారు కలరంటున్నారు. శ్రీ రావెల సూర్యనారాయణగారు కూడ ఫ్రంటులో సగంమంది, స్వతంత్రులుగా ఎన్నికైన వారిలో కొందరు తమను బలపరచేవారున్నారంటున్నారు.

తుదకీ న్యాయంపరింలో విజయులెవరౌతారో అన్నది ఎవ్వరూ తేల్చి చెప్పలేకపోతున్నారు. ప్రథమంలో వ్రాసినట్లు ప్రపంచరాజకీయాలు మొదలు పంచాయతీ రాజకీయాలవరకు గుంటూరు మండలమే రచ్చకెక్కుతున్నదన్న వాక్యం అక్షరాలా యదార్థమైంది. విజయులైనవారిలోకన్న మిగతావారిలోనే మనస్పర్థలెక్కువ గోచరిస్తోంది. వచ్చేవారంనాటికి అభ్యర్థివరణం పూర్తికావచ్చు. అనుకోని హఠాత్పరిణామాలు జరిగే సూచనలు కన్పిస్తున్నవి.

• • •

స్థానిక వారపత్రిక "ప్రజావాణి" తాలూకు న్యూస్‌ప్రింటు 450 రీములను విజయవాడ స్పెషల్ సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు శ్రీ సత్యనారాయణగారి పర్యవేక్షణలో,గుంటూరుస్పెషల్ ఎ.సి.టి.ఒ.శ్రీఆదివిష్ణుగారు గుంటూరులోని సిటీపేపర్‌హౌస్ 'విజయ పేపరు ప్యాన్సీమార్టు' షాపులకు సంబంధించిన గోడౌనులనుండి స్వాధీనపరచుకొన్నారు.దీనివిలువరూ10,500లు. ఇదేమిటని ప్రజావాణి! అని ప్రజావాణి వినిపోతున్నది.

• • •

—కొరవ 12-వ పేజీలో

**** నిర్మల ****

బొమ్మల క్యాలెండరు

1-11-1963 మొదలు

200 గ్రాముల కాఫీపొడిగాని

200 గ్రాముల వక్కపొడిగాని

రెండూ కలసి 200 గ్రాములుగాని కొన్నవారికి 14×20 సైజు క్యాలెండరు ఒకటి ఉచితముగా ఉన్నంతవరకూ నెల్లూరు ట్రంకురోడ్డులోని మారెండు షాపులలో ఎచ్చటనైనా యివ్వబడును.

నిర్మల కాఫీవర్క్సు

(1) ఏ. సి. సుబ్బారెడ్డిపార్కుదగ్గర ట్రంకురోడ్డు - నెల్లూరు.　(2) పూర్ణాటాకీసు ప్రక్కన ట్రంకురోడ్డు - నెల్లూరు.

జమీ్ందారైతు

సంవత్సరం వందా రు. 10-00
6 నెలలకు ,, 6-00
అంతకు తక్కువకాలమువకు పంపరు.

స్థాపితం :: 1920.

రెడ్డి అండ్ కో., (REGD.)

గోపాలపురం (తూ. గో. జిల్లా)

బొల్లి - మే హ పొ డ - మేహ పద్మలు సమస్త చర్మ వ్యాధులకు ప్రత్యేక చికిత్స. శాస్త్రీయ ఆయుర్వేద ఔషధములు లభించును. కేట్లాగు - నలభై ఉచితం. బ్రాంచి:-

ట్రంకురోడ్డు – నెల్లూరు.

గుడివాడ ప్రి॥డి॥ము॥ కోర్టులో

Sc. No. 357 of 1963.

మరిరెడ్డి శేషవస్వామి —వాది.
బొమ్మిశెట్టి జ్వాలారామయ్య S/o బావ సయ్య – సాకిం - యా త ము క్క ల - ఒంగోలు తాలూకా —ప్రతివాది.

ఈ నెంబరులో ప్రతివాదికి దావానోటీసు నిమిత్తం 4-12-63 తేదికి వాయిదా వేసినారుగాన మీకు అక్షేపణలు వున్నయెడల వాయిదారోజున ఉదయం 11 గంటలకు సైకోర్టువారియెదట తెలుపుకోవలెను. లేనియెడల తదుపరి గ్రంధం జరుపబడును.

—తుర్లపాటి వెంకటాచలకర్మ,
వాదితరపు అడ్వకేటు.

కావలి సబ్ జడ్జి కోర్టులో

Small No. 175 of 1960

E. P. 178 of 1963

పొన్నూరు వెంకటసుబ్బయ్య సాకిం కావలి —వాది.

1. మస్తేపు వెంకయ్య 2. అ. కొండయ్య 3. అ. కోటేశ్వరరావు 4. మస్తేపు క్రిష్ణయ్య మంయినరయినందున గార్డియన్ తండ్రి 1-వ ప్రతివాది వెంకయ్య దినక్రాక మిట్టపాశం కావాలి తాలూకా —ప్రతివాదులు.

ఈ క్రింది పట్టీదాఖలా ప్రతివాదుల ఋణబంధము తాం స్థిరాస్థిని 2-12-63 తేదిన సైనబ్ కోర్టుయెదుట వేలం చేయబడును.

పెద్యూలు:- వెల్లారు రిం డీం యిలాకా కావలి సబ్ రిజిష్టరులో చేరిన కావలి తాం దినక్రాక గ్రామంలో ప్రతివాదుల ఋణబంధము తాం కె 414 రు వట్టాగల కోరు మాగాణి సర్వే నె 417/2 రు యి 1-25 ట్లు శిస్తు రూ. 14-0-0 లుగల భూమి 1-4-53 తేదిన ప్రతివాదులు రూ. 2000/- లకు నెల 1-కి 100 కి 0-8-0 లు లెక్క వడ్డీతో వ్రాయించి యిచ్చివుండే అయికం అసలుపాయిదాలకు లోబడి పాట రూ. 200/- లు.

—యం. వెంకటనారాయణయ్య,
వాది అడ్వకేటు.

నంద్యాల డి॥ ము॥ కోర్టులో

అ. No. 170 of 1963

ఓబులపు తాత సాం పడకండ్ల —వాది.
గెరా మరియమ్మ, భర్త ఓబన్న సాకిం తిమ్మనపల్లె అల్లగడ్డ తాం —ప్రతివాది.

ఈ నెంబరు వాది ప్రతివాది అయిన సివయిన ప్రోనోటు కాసీబట్టి రూ. 576/- లకు దావా దాఖలుచేసినాడు. అందుపైన కోర్టువారు 26-11-63 తేదికి వాయిదా వేసివున్నారు. సదరు వాయిదా దినం వుదయం 10 గంటలకు సీకు అక్షేపణ వున్నయెడల సీపు హాజరై కోర్టువారికి తెలుపుకొనవలయును. లేనంతట యిచ్చు పార్టిగ తీర్మానించెదరు.

—కొట్టి ఓబులపతి.
వాది అడ్వొకేటు.

జమీ్ందారైతు

శ్రీ శోభకృత్ కార్తీక శుద్ధ షష్ఠి
శుక్రవారం 22-11-1963

ముఖ్యమంత్రిసలహా


జిల్లాకలెక్టర్లకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డిగారు వాలుగు సూచనలు గావించారు. ధరలను అదుపులో పెట్టవలసిందనీ; రాబోవు పంచాయతీ ఎన్నికలను న్యాయంగా, నిష్పాక్షికంగా నిర్వహించవలసిందనీ; పేరుకొనిపోయివున్న భూమిశిస్తు, ఋణాలు వగైరా బకాయిలను శీఘ్రగతి వసూలుచేయవలసిందనీ; మద్యనిషేధకాలు సిబ్బందిలో వ్యాపించిపోయిన అవినీతిని అరికట్టవలసిందని ముఖ్యమంత్రి కలెక్టర్లకు యిచ్చిన సలహాలలో ముఖ్యమైనవి. కలెక్టర్ల సమావేశాన్ని ప్రారంభిస్తూ, శ్రీ సంజీవరెడ్డి ఈ సూచనలు చేశారు. శ్రీ సంజీవరెడ్డిగారు రెండవసారి ముఖ్యమంత్రి అయినతర్వాత జరిగిన కలెక్టర్ల రెండవసమావేశం యిది.

ముఖ్యమంత్రి కలెక్టర్లకు నిర్దేశించిన ఈ కార్యక్రమం అత్యంత ముఖ్యమైనదని వేరుగా చెప్పనవసరంలేదు.

ధరల పెరుగుదలకు సంబంధించి పరిస్థితిని ముఖ్యమంత్రి చాల శేలికగా భావిస్తున్నారనిపిస్తున్నది. ధరల పెరుగుదల చాల స్వల్పమని వారు చెలిబిచ్చారు. క్రొత్తధాన్యం వస్తుందికాబట్టి, ఈ పరిస్థితి సర్దుబాటైపోగలదనే ఆశాభావాన్ని గూడా వారు ప్రకటించారు. కాని ధాన్యం ధరలు ఇటీవలి సంవత్సరాలలోనేగాదు, యుద్ధకాలంలోగూడా పెరగనంత అందుబాటుగాని స్థాయికి ఎగబ్రాకినవి. యుద్ధ కాలంలో వెల్లారు మొలగొలుకులు వుట్టి 400 రూపాయలమ్మితే 'అబ్బ' అన్నాము. ఈనాడు అదే 480 రూపాయలు ధర పలుకుతున్నది. చిల్లరగా మార్కెట్‌లో సేరు 95 న. పై. అమ్ముతున్నది. నిత్యంతోపాటు తక్కిన అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నది.

ధాన్యంధర అరస్మాత్తుగా ఈ విధంగా పెరగడంవల్ల వినియోగదార్లయిన సామాన్యప్రజలు బాధపడినా, ఉత్పత్తి దార్లయిన రైతులకైనా లాభదాయకమా అంటే, అదీలేదు. ఇటీవల ధాన్యానికి ఈ విధమైన ధరలేకపోవడంవల్లను, ఋణ అవసరాలవల్లను, నిల్వవుంచుకునే వనతి లేనందువల్లను రైతులలో అత్యధికభాగం వుట్టి రూ. 300 లకంటే తక్కువగానే శెగనమ్ముకున్నారు. అందువల్ల ఇప్పుడు రైతులవద్ద ధాన్యంలేదు; కొద్దిగావున్నా అవి అర్థికంగా స్థిమితం గలిగిన పెద్ద రైతులవద్దనే వున్నవి. వ్యవసాయోత్పత్తులమీదనే దేశసౌభాగ్యము, వ్యాపారికల విజయము ఆధారపడివున్నదని; రైతుశ్రేయస్సే తమధ్యేయమని పదేపదే ప్రకటించే మన పాలకులు రైతులకిస్తున్న ప్రోత్సాహము, అధికారోత్పత్తికి చేస్తున్న దోహదమూ యిదా! ప్రభుత్వ విధానం ఇటు రైతులకు, అటు వినియోగదార్లకుగూడా నష్టదాయకంగా వుంటున్నది. అహోరాత్రాలశ్రమించి పండించిన ధాన్యాలకు ధరలు ఇటీవలి సంవత్సరాలలోనేగాదు, యుద్ధకాలంలోగూడా పెరగనంత అందుబాటుగాని స్థాయికి ఎగబ్రాకినవి. యుద్ధ కాలంలో వెల్లారు మొలగొలుకులు వుట్టి 400 రూపాయలమ్మితే 'అబ్బ' అన్నాము. ఈనాడు అదే 480 రూపాయలు ధర పలుకుతున్నది. చిల్లరగా మార్కెట్‌లో సేరు 95 న. పై. అమ్ముతున్నది. నిత్యంతోపాటు తక్కిన అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నది.

ధాన్యంధర అరస్మాత్తుగా ఈ విధంగా పెరగడంవల్ల వినియోగదార్లయిన సామాన్యప్రజలు బాధపడినా, ఉత్పత్తి దార్లయిన రైతులకైనా లాభదాయకమా అంటే, అదీలేదు. ఇటీవల ధాన్యానికి ఈ విధమైన ధరలేకపోవడంవల్లను, ఋణ అవసరాలవల్లను, నిల్వవుంచుకునే వనతి లేనందువల్లను రైతులలో అత్యధికభాగం వుట్టి రూ. 300 లకంటే తక్కువగానే శెగనమ్ముకున్నారు. అందువల్ల ఇప్పుడు రైతులవద్ద ధాన్యంలేదు; కొద్దిగావున్నా అవి అర్థికంగా స్థిమితం గలిగిన పెద్ద రైతులవద్దనే వున్నవి. వ్యవసాయోత్పత్తులమీదనే దేశసౌభాగ్యము, వ్యాపారికల విజయము ఆధారపడివున్నదనీ



రాజాజీహితవు శిరోధార్యము
మున్నేత్రులు ఈతరుణాన్ని జారవిడువరాదు

ఈసంస్థలు పాకకావళి కండేలోపల మున్నేత్రులు మన రాజ్యాంగంలోని అధికార భాషకు సంబంధించిన భాగాన్ని దహనం చేయడం సాగిస్తారో లేక వదిలి వేస్తారో తెలియదు. ద్రవిడనాడ్ అనే ప్రత్యేక రాజ్య నిర్మాణ నినాదాన్ని వీరు విడిచిపెట్టి నందుకై అభినందించిన ముఖ్యమంత్రి ఈ దహన సంస్కార కార్యక్రమాన్ని తీవ్రంగా నిరోధించి, కార్యకర్తలను గట్టిగా దండించడానికి పూనుకున్నారు. వెంటనే మున్నేత్రుల హితైషి రాజాజీ దహన సంస్కారాన్ని గావించి అన్నాదురై అనుచరులు తమ శక్తులు వన్నిపనులలో వడరాదని, సాంకేతికంగా ఒక ప్రతిని కాల్చడం అనే పనును తెల్పే ఒక విధానమైనప్పటికి అది ఈ కాలంలో నిరుపయోగం గనుక అట్టి కార్యక్రమాన్ని మున్నేత్రులు విరమించడం మంచిదని సలహాయిచ్చారు.

'లోగడ ఇ.వి. రామస్వామినాయకర్, ఇ. వి. కె. సంపత్ వగైరాలు (ద్రవిడ కజగం-మున్నేత్రుల పితృసంస్థ) ఇటు వంటిపనులుచేస్తే గొప్పద్రోహం కానపుడు, మేముచేస్తే అవుతుందా? ఏమిటీవింత?' అని అన్నాదురై అడిగినారు. రెండూ సమానమైన దోషము తో కావచ్చును. అంతమాత్రాన మున్నేత్రులు దూకుడు అంగీకారం కాదు.

హిందీకి విరుద్ధంగా ఉద్యమం చేయదియడానికి అన్నిటికంటె నీలైనమార్గం

> **వారం...వారం...**
> **దేశద్రిమ్మరి**

మున్నేత్రుల కేమిటంటె, రాజాజీతో కలిసి, ఆ ఛత్రఛాయన ఐక్య నాగిపోవడమే. కాని, తద్విరుద్ధంగా, దుష్టమైన దహన మార్గాలను వీరవలంబిస్తే, ప్రజాశక్తి నిర్దాక్షిణ్యంగా వీరిని అణచివేస్తుంది. రాజాజీ మందలిస్తారు. నాయకర్ అనందిస్తారు. మంచి శాస్త్రిఅరిగించగ కామరాజ్ సంతృప్తి చెందుతారు. వర్తమానివైతే విన్నారా? అని శక్తవత్సలం సానుభూతిని వెల్లడిస్తాడు.

అందువలన, రాజాజీహితవు మున్నేత్రులకు శిరోధార్యము. మున్నేత్రులవర్యను సమర్థించే రాజాజీధోరణిని బాటియువారు చెప్పరూ అంగీకరింపక సుకోండి. అయిన వ్యక్తికి అయిన తన విచిత్ర విశ్వపరమాణువుల కొనంగిన సలహా చక్కనిది. సమయానికి వారిని ఆ వయో-జ్ఞాన-వృద్ధు ఆదుకున్నారు. ఈ తరుణాన్ని వారు జారవిడువకూడదు.

బ్రాహ్మణేతరులయందు అధికంగా, ముఖ్యంగా యువజన మండలిలో, అందులోనూ ఉపాధ్యాయ బృందాలలో తమిళనాట ద్రవిడ మున్నేత్ర కజగానికి పలుకుబడి వున్నమాట నిజం, ఈ సంఘపు నాయకుల తమిళ ప్రసంగాలకు ముగ్ధులు కాని వారు లేరనేది నిజం. అట్టి ప్రభావశాలురైన ఈ సంఘీయులు రాజాజీ నాయకత్వాన లేక హితోపదేశాన కొత్తదారి త్రొక్కి, దేశంలో ఒక ప్రజాస్వామిక రాజకీయ

—8 వ పేజీలో

అరేబియాకు అల్లకల్లోలానికి ఇంత దగ్గరి చుట్టరికమా? సిరియా-ఇరాక్ సీమలు కలిసిపోయి ఏక లేక సంయుక్త ప్రభుత్వంగా రూపొందగలవని వింటిమిగదా, ఇంతలో ఏమి ముప్పు వచ్చి ముంచుకవచ్చిందయ్యా?

ఇరాక్ పాలకవర్గంలో అతివాదుల-మితవాదుల సంఘర్షణ రేగిందట. అతివాదులు తిరగబడితే, నెగ్గలేదట. అందువలన, మితవాదుల చేతుల్లో ఇరాక్ భద్రపడినదట.

సిరియాలో అందుకు భిన్నంగా జరిగిందట. మితవాదులలోడి అతివాదులు గెల్చినారట.

అతివాదులు ఈజిప్టు నియంతకు బద్ధవిరోధులట. మితవాదులు అతడితో కొంతవరకు రాజీ పడడానికి అంగీకరిస్తారట. అనగా, ఈజిప్టుమహానాయకుడైన నాజర్ గాడనే మళ్లీ కల్లోలం పుట్టించింది.

నాజర్ శక్తులను అధఃపతనం చేయడానికే, సిరియా-ఇరాక్ సీమలలో బాత్ సోషలిస్ట్ పార్టీలు విజృంభించి రాజ్యాధికారాన్ని చేబట్టినవి. అంతట నాజర్ శక్తులు తమ ఎత్తుగడలను కాము వేయగా, బాత్ సోషలిస్టుపార్టీ శక్తులు చీలినవి. లోలోన వచ్చి కీర్తిని,తృప్తుపట్టిన స్వరాజ్య పారిశుధ్ధ విప్లవకీర్తిని గడించివున్నారు. కానీ క, క్రమేపీ, ఇతర నిర్మాణయుక్తమైన ప్రజాస్వామిక శక్తులకు తావొసంగడంన్నాయం. కాను రాజకీయాలనుండి విరమించేలోపుగా ఒక మాత్రశక్తి ఉత్పన్నమై వుండవలెను.

అట్టిశక్తికి మూలాధారం బాత్ సోషలిస్ట్ పక్షంలోవున్నది. దానితో కలహించే నాజర్ అరేబియా భావి భాగ్యోదయానికి పునాదులు వేయలేడు. దానితో రాజీపడి, దాని పెరుగుదలకు తానై ప్రోత్సాహమిచ్చి, భావి చరిత్రకారునిచేత పొగడ్త సందడం ఆయనకు తగినపని.

అరేబియాలోని రాజకీయ పరిణామం నెమ్మదిగా నాజర్ మహాశక్తియందు మార్పును కలిగించవచ్చునేమో చూదాం.

• • •

ఏ విప్లవం ఎవరు సాధిస్తారు? ఏ ఘన కార్యానికి ఎవరు దక్షులు? ఎవరివలన దేశం ఏ సమయంలో ఏ విధాన వృద్ధికివస్తుంది? ఇటువంటి విషయాలను సూక్ష్మంగా పరిశీలించి, నిర్ణయించేశక్తి ఈ ప్రపంచంలో మనకు తెలిసినంతవరకు ఒక్క ప్రజానీకానికే వున్నది. దానిపేరు బ్రిటిష్‌వోటర్లు, అంగ్లపౌరులు.

అరేబియాకు అల్లకల్లోలానికి ఇంత దగ్గర చుట్టరికమా!

రగిలింది నిప్పు. నాజర్ శక్తులకు నేత్రోత్సవమాయెను.

అరేబియాలోగల పురోగామి శక్తులు రెండేరెండు. ఒకటి నాజర్ ఛత్రఛాయలో అరేబియా- మళ్ళీమాట్లాడితే ఉ. ఆఫ్రికాలోని ముస్లిం రాజ్యాలకన్నిటికి వెలుగుబాటచూపించే మహాశక్తి. ఇది నియంతృత్వపుబాటిని దులాయిస్తుంది. అనుకూలురను అనుగ్రహిస్తుంది. ప్రతికూలురను నిర్దాక్షిణ్యంగా విరోధిస్తుంది. ఇటూ-అటూ తేల్చుకుంటుంది.

రెండవశక్తి బాత్ సోషలిస్టుపార్టీ. ఇది మనం అనుకవింటే డెమోక్రటిక్ సోషలిం మునకు సమీపంగావుండేతత్వాన్ని, పోకడను కలిగివున్నది. ఎప్పటికైనా, శాంతియుతంగా, సౌమ్యంగా అరేబియా నవ్యప్రపంచంలో స్థానాన్ని ప్రగతిపూర్వకంగా పొందవలెనంటె ఈపార్టీశక్తియే పెంపు గావలెను. అట్టిశక్తి, నాజర్‌శక్తుల తంత్రాంగమువలనచీలిపోతే, అరేబియాకిక నియంతృత్వపురాజ్యాలు, నిప్పుతోచెలగాటాలు శాశ్వతంగా నిల్చిపోతవి- ప్రజలకు ఈ దుష్కాండ దుర్భరమై, వారు తిరగబడే వరకు.

అప్పటైనా, తిరుగుబాటుదారులదృష్టి నియంతృత్వంకంటె ఉత్కృష్టమైన విధానానికి అనుకూలంగా పరిణమిస్తేనే, అట్టి తిరుగుబాటువల్ల ప్రజలకు ప్రయోజనం వుంటుంది. బాత్‌పక్షపు నడుములువిరిగితే ఆ వికాసాన్ని వెదజల్లేవారెవరు?

• • •

ఒక విప్లవాన్ని గావించినవారు రెండవదానిని గావించడానికి శక్తిహీనులై వుంటారు. అది సహజం. అందువలన, నాజర్ తన సామ్రాజ్యవాద విరుద్ధ విప్లవ

శక్రువుతో మంతనాలు జరిపి, జాతిగౌరవాన్ని మంటగల్పిన చేంబర్లేన్ పాలనకు స్వస్తి చెప్పించి, చర్చిల్ మహాశయుణ్ణి 'గద్దె' కెక్కించారు. ద్వితీయ మహాసంగ్రామ విజేతయైన ఆ మహానుభావునికి బ్రిటిష్‌ప్రజలు బ్రహ్మరథం పట్టినారు.

సంగ్రామానంతరం, దేశంలో అందరికీ ఆశ్రయం, వృత్తిరక్షణ, ఆర్థికభద్రత కావలసి వచ్చింది. అందుకు తగినవారు అట్లీ అనే సంకల్పాన్ని గలిగినవారై, బ్రిటిష్ వోటర్లు అంతటి మహావీరుడైన చర్చిల్ పార్టీని ఓడించి, అట్లీపార్టీని ఎన్నికలలో గెల్పించినారు.

అట్లీపార్టీ (లేబర్ పార్టీ) వలన పొందవలసిన ప్రయోజనాలన్నిటిని పొంది, పరిస్థితిని కొంత వ్యక్తి స్వేచ్ఛ దృష్ట్యా-సంపన్నమైన సామాజిక హాయిదృష్ట్యా, లేబర్‌పార్టీకంటె కన్సర్వేటివ్‌పార్టీ మెరుగని ఎంచి, దానిని 'సింహాసన' మెక్కించినారు. ఆ కార్యం నెరవేరింది. కన్సర్వేటివ్ పార్టీ అంతట తప్పుల తడకగా తయారైనది. మళ్ళీ ఇప్పుడు లేబర్‌పార్టీ నెగ్గతుందని అంటున్నారు.

12 ఏండ్ల కన్సర్వేటివ్ పాలనతో ప్రజలు విసిగినారు. నాడు ఏడెన్ హయాంలోని సూయజ్‌దాడివలన అంగ్లసీమకు లోకంలో తలవంపులైనవి. (కాని, ఆ సీమలోనే పురోగామి శక్తులు ఆ దాడిని ఖండించినందువల్ల,కొంత పరువు దక్కింది. నేటికి ఆ 'దాడి' బ్రిటిష్‌పాలనపైన మచ్చగా వున్నది. కాని, అదే సమయంలో హంగరీ మీద రష్యాచేసిన 'దాడి'కి ఎర్రటివారు సిగ్గుపడటం లేదు. గర్వంగా తిరుగుబాటును అణచినామని చెప్పుకుంటారు. అదేమంటే,

—8వ పేజీలో

FOR BRISK' & BEAUTY



RAYAVARAPU SANKARIAH & SONS,
CLOTH MERCHANTS
TRUNK ROAD (Tel: 138) NELLORE.

జయపూర్ కాంగ్రెస్ ధోరణి

కాంగ్రెస్‌వాదులు విధానాలపైనిర్మొగమోటంగా పోరాటం సాగించలేకుంటే అనర్థం తప్పదు

సోషలిస్టు తరహా సమాజనిర్మాణమును అస్పష్టంగా ధ్వనింపచేసిన కాంగ్రెసు కార్యక్రమం జయపూరు ఏ. ఐ. సి. సి. సమావేశంతో – తరహా వదలిపోయి, ఇప్పుడు నిశరమైన సోషలిజాన్ని స్థాపించ దానికి కాంగ్రెసు కృతనిశ్చయమైనట్లు– "సోషలిజం" అన్న తీర్మానం ద్వారా తెలుస్తుంది. యీ సమావేశాల వెనుక శ్రీ కృష్ణమీనన్, ఆయన అనుచరులని చెప్పబడే మనుషులు సాగించిన ప్రయత్నాలు, జరిపిన గ్రూపుసమావేశాలు పరిశీలిస్తే, కాంగ్రెసులో "అభివృద్ధి కాముకులు, అభివృద్ధి నిరోధకులు" మధ్య తెరవెనుక తీవ్ర పోరాటం సాగుతూందని తెలుస్తుంది. కాంగ్రెసులో పైన పురహరిం అనే ఆ సుమహా నాలు కాంగ్రెసులోవున్న కృష్ణమీనన్‌కు లేకపోలేదు. నెహ్రూ మాన సికంగా సోషలిస్టేగాని, ఆచరణలో కార్య వాది గాదని, అంతే విప్లవవాది కాదని, కాబట్టే కాంగ్రెసును కలగా పులగం చేసి వేస్తున్నారని కృష్ణమీనన్‌వర్గ అభిప్రాయం. ఈ కారణంవలన నెహ్రూ తేమకు దక్కగా ఉపయోగపడినా, ప్రత్యేకము తాని ర్మాణం అవసరమని యీ వర్గం భావిస్తుంది. ఇదే ప్రాతిపదికపై జయపూర్‌లో గ్రూపు సమావేశాలు జరిగాయి.

ఇక కాంగ్రెసులో అభివృద్ధి నిరోధకులు అని చెప్పబడుతున్న శ్రీ యస్. కె. పాటిల్, మొరార్జీదేశాయిల పాత్ర ఏమిటి అనే ప్రశ్న వుంది. వీరికి ఒక రాజకీయ మొరార్జీని పాటిల్‌పై పునిగొల్పు తున్నారు. నిజానికి మొరార్జీ – పాటిల్ మధ్య సఖ్యత, సామరస్యత అంతవరకు లేవు. పాటిల్ – మొరార్జీ తదితరులు అభివృద్ధి నిరోధకవర్గమని, కాంగ్రెసు పరిపాలనలో జరిగే అపకతవక దర్యలకంటా కారణం యీ అభివృద్ధి నిరోధకవర్గ కుట్రలేనని, కాంగ్రెసులో ఏదయినా మంచి జరిగితే అది నెహ్రూ–ఆయన వర్గమైన అభివృద్ధి కాముకులవలననేనని విస్తృత ప్రచారం కాంగ్రెసులోనూ, బయటా ముమ్మరంగా సాగించడం, దేశాయ్–పాటిల్‌ముఠా అని పేరుపెట్టికమ్యూనిస్టుపత్రికలు, కృష్ణమీనన్ అనుచరులు ప్రారంభించిన అనేక పత్రికలు వారిపై రాజకీయ, వ్యక్తిగత నిందా ప్రచారం విస్తృతం కావించడంతో– యీ వర్గం బెంగారయిపోయి, నెహ్రూపాలసీలకు వ్యతిరేకంగా మాట్లాడితే అభివృద్ధి నిరోధకులనే నిందను భరించవలసి వస్తుందని, ఆ విధంగా కాంగ్రెసులో తమ ప్రాబల్యం నశించుతుందని భయపడిపోయినట్లుంది.

నిజం మాట్లాడవలసివస్తే కాంగ్రెసులో ఒక నిర్దిష్టమైన పాలసీ కలిగినవర్గం కృష్ణమీనన్ వర్గంమాత్రమే. యీ పాలసీని అతి జాగ్రత్తగా అమలుజరుపుతూ నెహ్రూ మనస్తత్వాన్ని ఉపయోగించుకొని, యీ వర్గ దర్శలన్ని నెహ్రూ సలహాల పైన్నే

జయపూరు ఏ. ఐ. సి. సి. సమావేశానికి హాజరైన ఒక పరిశీలకుని స్వీయాభిప్రాయాలు

చిన రెండువర్గాలు నిజంగావున్నవా? వుంటే వాటికి నాయకులెవరు? వారి పరస్పర విరుద్ధవిధానాలు ఏమిటి? అని నమీక్షించి చూస్తే–వాస్తవమైనంతవరకూ కాంగ్రెసులో రాజకీయగ్రూపులేమీ లేవనిపిస్తూంది. వున్న దంతా స్పష్టమైన కార్యక్రమంతో దేశాన్ని కమ్యూనిజంవైపు నడిపించను కృష్ణమీనన్ వర్గానికి మాత్రమే ఒక ధ్యేయం అంటూ వున్నది. భారత ప్రధాని నెహ్రూ పూహో జనితవాది, ఆదర్శవాది, ప్రజాస్వామ్యవాది అంటారు. ఈ లక్షణాలు ఎంతవరకు ఆయనకు అన్వర్తిస్తాయో తెలియదు కాని– నెహ్రూ–"దారిద్ర్యదర్శను మినహాయిస్తే మార్క్సిజం మహోన్నతమార్గం" అని అనేకసార్లు ప్రకటించారు. అంటే మార్క్సిజంలో ఆయనకు నమ్మకం వున్నదని, ఆయన పాలసీలకుమూలం యీ నమ్మకమేనని, కాబట్టి కాంగ్రెసును సోషలిస్టుగమ్యానికి నెట్టను ఆయన ప్రయత్నిస్తున్నాడనేది గ్రహించడం కష్టంగాదు.

కాంగ్రెసు–దానిస్వరూపం, అందులో వున్న వారితో సోషలిజం సాధ్యమా విధానం వుందని నేననుకోను. వీరు ఒక రకమైన అవకాశవాద వర్గమేమోనని నా అనుమానం. తమ అవకాశవాదదర్శలను కప్పిపుచ్చుకొనను అప్పుడప్పుడూ ఏవో పాలసీలు మాట్లాడుతారు. వీరి ఉపన్యాస ములలో అప్పుడప్పుడు కమ్యూనిస్టు వ్యతిరేకత, స్వేచ్ఛావ్యాపార విధానములను మర్థతకనుపించడంవలన, కమ్యూనిజానికి దేశాన్ని బలియివ్వను ప్రయత్నిస్తున్న నెహ్రూ విధానములను ఎదిరించగలిగిన సమర్థులు వీరే ననే ఆశలు చాలామందిలో వున్నాయి. జయపూర్‌లో యీ వర్గ ప్రభావం సంపూర్ణంగా అదృశ్యమైపోయింది. రాజకీయ విధానములపై నిజానికి నెహ్రూతో పోరాడను యీవర్గం సిద్ధంగా లేదనేది జయపూరులో స్పష్టమైపోయింది. అంతేగాకుండా యీ వర్గాన్ని చిన్నాభిన్నంచేసి, నిర్వీర్యుల చేసివెయ్యను దక్కటి ఎత్తుగడలను నెహ్రూవర్గం జయపూర్‌లో అనుసరించింది. సోషలిస్టు తీర్మానమును మొరార్జీ ద్వారా ప్రవేశపెట్టించారు. ఆ విధంగా

—రవ 8 వ పేజీలో

ఎన్. జి. ఓ. ల సమస్య * * *

భత్యం పదిరూపాయలు పెంచితే తీరిపోతుందా?

శ్రీ పి. ఏ. సుబ్బారెడ్డి (ఎన్. జి. ఓ.) బి.ఏ.

మా కుటుంబం అంటే నలుగురం– నేను, భార్య, ఇద్దరుబిడ్డలు. కలెక్టరాఫీసులో గుమాస్తాగావుంటే నెలకు నూట ఏభైరూపాయలుజీతం వస్తుండేది. డెప్యూటీ తహశీలుదారుగాగానే నెలజీతం రెండు వందలాఏభైరూపాయలకు పెంచబడింది. మా కుటుంబఖర్చులన్నిటికీ జీతం చాలడం లేదు. స్వంతఊరినుండి బియ్యం, నెయ్యి, కర్రలు వగైరాలుతెప్పుకుంటే సర్కారు జీతం కొరవఖర్చులకు ఆదుకొంటుంది. అప్పుడప్పుడు సినిమాకువెళ్ళడంతప్పితే మాకు యేలాటి దురలవాట్లులేవు. మరి జీతం ఎందుకుచాలడంలేదు? గుమాస్తాగా వచ్చే నెలసరిజీతంకంటే డెప్యూటీ తహశీలుదారుగా వచ్చేజీతం యెక్కువగదా? అప్పుడైనా ఎందుకుసరిపోదని చదువరులు ఆదుర్దాగా అభిప్రాయపడవచ్చు. కాని మా కుటుంబానికి యేజీతంకాని జీవితం నాలు గంచులు ముడివెయ్యడానికి చాలడంలేదు. డెప్యూటీతహశీలుదారుకాగానే హోదా పెరిగిందని కూడా ఖర్చులు పెరిగాయి. అది హోదాకానీయండి, తెచ్చిపెట్టుకున్నహోదా (False prestige) కానీయండి– ఖర్చులుమాత్రం పెరిగాయి. సమస్య సమస్యగానే నిలిచిపోయింది.

ఇంటిదగ్గరనుండి బియ్యం, ఉప్పు, పప్పు నాలుగువస్తువులుతెచ్చుకొని యెవరికోరకు యీ నౌకరి చేయడమని మాలో మేము తర్జన భర్జనచేసుకొంటూ కాలం గడుపు తున్నాం. మనజీతంతో మన సంసారాల్ని పోషించుకోలేకపోతున్నాం, మన తోబుట్టువులకు సహాయంచేయలేకపోతున్నాం, సహాయం చేయలేకపోగా బియ్యానికి, గుడ్డలకు వాళ్ళను పీడించకపోలేనరి. పోనీ వుద్యోగములో గౌరవమున్నదాఅనిఅంటే అది యేనాడో మంటగలిసిపోయింది. మరెందుకీవుద్యోగం? విదేశాల్లో వుద్యోగస్తులకు అన్నివసతులుంటాయి. వాళ్ల బిడ్డల చదువుసంధ్యలకు యేలాటి ఇబ్బందులుండవు. కావున నాతోరా విదేశాలలో నీకుకూడ వుద్యోగంయిప్పిస్తానని సోదరుడంటే అందుకు మనస్సుపోవడంలేదు. కారణం ఇన్నాళ్ళు వుద్యోగంచేసి సంపాదించినసొత్తేమంటే 'చిరిజీవనం'. ఈనౌకరి వదలితే బ్రతకలేమేమోననుభీతి. అది నాలోనేకాదు, నా లక్షలాదిమంది ఎన్. జి. ఓ. ల మనస్సులలో నాటుకొని పాతుకొనిపోయిందంటే అతిశయోక్తి కాదు. చాలిచాలని ఈ ఉద్యోగం ఎందుకు చేస్తున్నామంటే జవాబు దొరకడంలేదు. సమాధానం పుట్టించిన భగవంతుడే తెలియజేయాలి.

మావుద్యోగ జీవితాన్ని ఒక్కసారి సింహావలోకనం చేసుకొంటే, నెలకువచ్చే జీతంలో ముప్పయిరూపాయలు మందులకు సరిపోతుంది. చిన్నబిడ్డలకు తరుచుగా జబ్బు చేస్తుంది. అందుకుతోడు భార్యకు అనారోగ్యం. నెలతిరిగేసరికి మందులకు ముప్పైరూపాయలు కనీసం అవుతుందనడంలో ఆశ్చర్యమేమీలేదు. ఈ ఖర్చు యన్. జి. ఓ.ల కుటుంబాలలో నూటికి తొంభైతొమ్మిదిమందికిమామూలనో, యింకను ఎక్కువగానో అవుతుందికాని, తక్కువమాత్రము కాదని నేను నొక్కిచెప్పగలను.

మాకుటుంబములోని బిడ్డలు పసివారు, ఎలిమెంటరీ స్కూలులో చదువుతున్నారు. ఇంక, పెద్దచదువులు చదివే అంతస్తుకు రాలేదు. ఇంతెందుకు, హైస్కూలు చదువు ప్రారంభించారంటే, వద్దురా భగవంతుడా ఈ ఖర్చులు అనేపరిస్థితికి వస్తాం. నాతోటి డిప్యూటీ తహశీలుదారుకు ఆరుమందిబిడ్డలు. పెద్దకుమారుడు ఏతవఫారం పుత్తీర్ణుడయ్యాడు. ఏమిరా పైకోర్సు చదువుతావ్ అని తోటి విద్యార్థులడిగితే, సమాధానం తండ్రినడిగాడు. ఈ చదువు చాలు, పై చదువుకు పంపించే శక్తి నాకులేదు,

—రవ 8వ పేజీలో

కాకినాడ సహకార ఆడిట్ అధికారి ఏమైనట్లు?

ఇరవైరోజులు దాటినా అచూకీలేదు: పోలీస్ శ్రద్ధవహించడంలేదు

(మా విలేఖరి)

కాకినాడలో జిల్లాసహకార ఆడిట్ అధికారిగా పనిచేస్తూ, శెలవుపెట్టి అక్టోబరు 30 తేది రాత్రి స్వస్థలమైన కావలికివచ్చుటకు బయలుదేరిన శ్రీ ముమ్మిడిశెట్టి వెంకటసుబ్బయ్యగారు, ఇటు కావలికి చేరలేదు; అటు కాకినాడలోనూలేరు; ఇరవైమూడురోజులు గడచిపోయినా వారు ఏమైనదీ అచూకీలేదు. అతనిప్రాణానికి విపత్తుయేమైనా సంభవించివుంటుందాఅని అతని బంధువర్గం ఆందోళనపడిపోతున్నది. ఒక గజెటెడ్‌ఆఫీసరు విషయంలోగూడా కాకినాడపోలీస్ తగిన శ్రద్ధానక్తులు ప్రదర్శించలేకపోయిందని వారు విచారిస్తున్నారు.

శ్రీ ముమ్మిడిశెట్టి వెంకటసుబ్బయ్యగారి స్వగ్రామం కావలితాలూకా జువ్వలదిన్నె. కావలిలో సహకార సంఘాల డిప్యూటీ రిజిష్ట్రారుగా పనిచేసి, ఐదుమాసాలక్రితమే జిల్లా సహకార ఆడిట్ ఆఫీసరుగా కాకినాడకు బదిలీఅయినారు. అతనిభార్య, ఐదుమంది పిల్లలు కావలిలోనే కాపురముంటున్నారు. శ్రీ వెంకటసుబ్బయ్య ఒక్కరే కాకినాడలో అర్బన్‌బ్యాంకి మిద్దెమీద వుంటున్నారు. తన సోదరుని శ్రాద్ధకర్మలకు కావలికి వచ్చుటకు నవంబరు 4 తేది వరకు శెలవుపెట్టి, అక్టోబరు 30 తేది రాత్రి 8–40గంటల ప్రాంతంలో కాకినాడలోనితనరూమునుండి రైల్వేస్టేషనుకు బయలుదేరారని, ఆ పిమ్మట అతని వునికి ఈనాటివరకు తెలియడంలేదని చెప్తున్నారు.

ఇంటికిని బయలుదేరి కావలికి చేరకుండా, కాకినాడలో లేకుండటం తెలిసిన శ్రీ వెంకటసుబ్బయ్యగారి అన్నదమ్ములు కాకినాడకు వచ్చి విచారించారు; శ్రీ వెంకటసుబ్బయ్య వుంటుండిన భవనానికి ఎదురుగావున్న కాకినాడ సెంట్రల్‌బ్యాంకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ కామేశ్వరరావు

—రవ 10 వ పేజీలో

H.G.E.C. రేడియోలను మా స్కీము ద్వారా పొందండి

స్కీము ప్రారంభం 1-12-1963

నెలకు రూ. 25/- లు చొప్పున 16 నెలలలో మీరు ఒక 6 వాల్వులు, 3 బ్యాండ్ల H. G. E. C. (SABA, West Germany) రేడియో పొందండి. అదనముగా ధరలోని తేడాను చెల్లించి H. G. E. C. టేబుల్ మోడల్ లేక పోర్టబుల్ ట్రాన్సిస్టరు రేడియో పొందవచ్చును.

ప్రతినెల ఒక బహుమతి యివ్వబడును. బహుమతి పొందినవారు మిగతా వాయిదాలకు పైకము చెల్లించనక్కరలేదు. రేడియో పొందవచ్చును.

పూర్తి వివరములకు

శ్రీ

వెంకటేశ్వరా రేడియో ఎలక్ట్రికల్స్,

(మెయిన్ సిటి మెయిన్ స్టోర్సు సర్కస్)

ట్రంకురోడ్డు - నెల్లూరు

CORPORATION BANK

is a

SAFE STOREHOUSE FOR YOUR SAVINGS.

Attractive interest rates are offered on Deposits.

For details, please contact your nearest Branch Agent:

The Canara Banking Corporation, Ltd.,

Regd. Office: UDIPI.

Admn. Office: MANGALORE.

* కలెక్టరు: కొండపి, రాపూరు పర్యటన; నెల్లూరు యానాదిసంఘాల సందర్శనం
* కనిగిరి పాలపాడి విచారణ: బియ్యం అమ్మకం ధరల నిర్ణయం
* పిన్నంరాజు సుబ్రహ్మణ్యశర్మ మృతి
* కోట కుట్టుపనికేంద్రం ప్రారంభం

కలెక్టరు సంచారం

కలెక్టరు శ్రీ ఎం. వి. రాజగోపాల్ 9 తేది కొండపి సమితిలోని పోలిరెడ్డి పాళెం, చినకండ్లగుంట, బొటాకులపాళెం, పెద్దేరు, జువ్విగుంట, తంగెళ్ల, బాళ్ళ పాళెం, పెద్దకండ్లగుంట, నేతివారిపాళెం గ్రామాలలోపర్యటించి ఐదు బ్రహ్మాండమైన బహిరంగసభలలో పుపన్యసించారు. కలెక్టరుగారితోటి సమితి అధ్యక్షుడు పాఠ్యపులు

—కొరవ 12 వ పేజీలో

దారి డొంకలులేని పై గ్రామాలలో కలెక్టరుగారు శ్రమను లెక్కించక పర్యటించడం ప్రజలకు ఆనందాన్ని కూర్చింది.

శ్రీ రాజగోపాల్, శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, ఆర్. డి. ఓ. శ్రీ జగదీశ్, తాసిల్దారు శ్రీ ఆల్‌ఫ్రెడ్, పౌరసంబంధాధికారి శ్రీ రామరెడ్డి ప్రభృతులతోకలసి, 13 తేది, నెల్లూరుతాలూకాలోని 14 గ్రామాలలోవున్న యానాదిసంఘాలను సందర్శించి వారి బాగోగులను పరామర్శించారు.

—కొరవ 12 వ పేజీలో

రెండు ఎండ్రిన్ చావులు

గతవారంలో నెల్లూరు తాలూకా పొదలకూరు ఫిర్కా వెంకనపాళెంలో ఒక గమల్ల యువకుడు—

రెండువారాల క్రితం అల్లూరులో ఒక రెడ్డి ఇల్లాలు—

ఎండ్రిన్‌త్రాగి ఆత్మహత్య చేసికొన్నట్లు తెలుస్తున్నది. ఈ చావులు బయటకు రాకుండా ఎప్పటికప్పుడు సమసిపోతున్నవి. లేకుంటే వీటి సంఖ్య భయంకరంగా వుంటుంది.

శ్రీ గుండవనేని పట్టాభిరామస్వామిచౌదరి, నువ్వుల కోటయ్యచౌదరిగారలుగూడా పర్యటించారు.

కలెక్టరుగారికి ఈ పర్యటనలో వచ్చిన అర్జీలు చిన్న నీటివసరులు, చెరువులరిపేర్లు, రోడ్లనిర్మాణం, వక్కీడిబావులు, వైద్యశాలలకు సంబంధించి వుండినవి. తమ సమితికి కనీసం వంద నక్కీడిబావులనైనా కేటాయించవలసిందిగా శ్రీ పట్టాభి కలెక్టరు గారికి విజ్ఞప్తి చేసారు. వర్తమాన సంవత్సరంలో మనజిల్లాకు 700 క్రొత్త నక్కీడి బావులు కేటాయింపబడివున్నవని కలెక్టరుగారు వెల్లడించారు. తంగెళ్ళ సభలో ఒక రైతామర్కు మిత్రుడు అమెరికాకు చక్కెర ఎగుమతి చేసినందున ప్రభుత్వానికి నష్టం వస్తున్నదని, చక్కెర కఱవును ప్రజలపై ప్రభుత్వంరుద్దిందనివిమర్శించగా; చక్కెర ఎగుమతివల్ల ప్రభుత్వానికి సాలీనా 30 కోట్ల రూపాయలు ఆదాయం వస్తున్నదని, ఇలాంటి అనవసరప్రచారాలను నమ్మవద్దని కలెక్టరుగారు ప్రజలను కోరారు.

ఆంధ్రప్రదేశ్, పబ్లిక్‌వర్క్సుశాఖ—నెల్లూరు

టెండరు నోటీసు

గవర్నమెంటు హాస్పిటల్‌కు క్రొత్తభవనములు నిర్మించుట, నెల్లూరు.

సూపరింటెండింగు ఇంజనీరుగారి ఆఫీసులో 12-12-63 తేదిన యల్. యస్. ఫారములలో సీల్డు టెండరులు 'ఏ-క్లాసు' కంట్రాక్టర్లవద్ద నుండి తీసికొనబడును.

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు	రూ. 61/- లు.
టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరుతేది	4-12-1963.
టెండరు ధరావతు రుసుము	రూ. 15,000/- లు.

—జె. రాజారావు,

సూపరింటెండింగు ఇంజనీరు - నెల్లూరుసర్కిల్ - నెల్లూరు.

నెహ్రూజీ నూరేళ్లు వర్థిల్లాలె!

జన్మదినంనాడు పల్లెపల్లెన బాల దీవెనలు

ప్రధాని శ్రీ జవహర్లాల్ నెహ్రూ 74వ జన్మదినోత్సవం బాలల పండుగగా పల్లెపల్లెన ఆనందంగా జరుపబడింది. శ్రీ నెహ్రూ నూరేళ్ళు వర్ధిల్లాలని బాల బాలికలు బ్రహ్మదీవెనలు గావించారు. భారత భాగ్యవిధాత అయిన శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ వార్తావళి చదవండి—

చిరమన: ప్రాథమిక పాఠశాల ఆవరణలో డాక్టరు కె. వి. అప్పలాచార్యుల వారి ఆధ్వర్యమున సభ, పాఠశాల ఆవరణలో వనమహోత్సవము జరిగినవి. ప్రధానోపాధ్యాయుడు శ్రీ పి. యల్. నరసింహయ్య వందనసమర్పణం గావించారు. —ఒ. వి.

కోదండరామపురం: కనిగిరి తా॥ కోదండరామపురం ప్రాథమిక పాఠశాలలో జరిగిన సభలో శ్రీ నెహ్రూను గురించి ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్. శ్రీరాములు పుపన్యసించారు. —ఒ. వి.

ఉచ్చిరెడ్డిపాళెం: జిల్లా పరిషత్తు హైయ్యర్ సెకండరీ స్కూలులో ఉదయం ఆటలపోటీలు జరిగి, సాయంత్రం సభలో హెడ్మాష్టరు శ్రీ కె. సీలకంఠరావు పుపన్యసించి బహుమతులు పంచిపెట్టారు.

—సి. సుబ్బారావు.



వాసిలి: సమితి హయ్యరు ఎలిమెంటరీ పాఠశాల ఆధ్వర్యాన ఆటల పోటీలు జరుపబడి, పిల్లలకు తినుబండారములుపంచబడ్డాయి. —మేకా అంకయ్య

అన్నారెడ్డిపాళెం: సాంఘికసేవా సమాజము ఉద్యోగబృందము, ఉపాధ్యాయుల ఆధ్వర్యాన పుత్సవము, సభ జరుపబడ్డాయి. పంచాయతీ అధ్యక్షుడు శ్రీ బండా రామచంద్రారెడ్డి పతాకము నెగురవేయగా హెడ్మాష్టరు శ్రీ ఎం. సి. కృష్ణారావుగారు పుపన్యసించిరి. —ఎ. రామచంద్రయ్య

కోవూరు: ప్రాథమికోపాధ్యాయ సంఘ అధ్వర్యాన జరిగిన సభకు ఆర్. డి. ఓ. శ్రీ పిచ్చయ్యగారు అధ్యక్షత వహించగా సమితిఅధ్యక్షులు శ్రీ కోడూరు శ్రీనివాసులురెడ్డి, తహసిల్దారు శ్రీ బాబురావు,డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీపి. వి. కృష్ణమూర్తిగారలుపన్యసించిరి. శ్రీ సుందరరాజాగారు అంగ్లమున రచించిన పంచరత్నములను తర్జుమాచేసి చదివారు. —ఒ. వి.

పెంగంపల్లి: సమితి ప్రాథమిక పాఠశాలఅధ్వర్యాన ఉత్సవము, సభ జరుపబడినవి. సభలో మాధ్యమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎజ. వి. దేవిప్రసాద్ పుపన్యసించగా ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ గుర్జం రత్నంగుప్త జాతీయగీతము నాలాపించిరి. —ఒ. వి.

గూడలి: పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ జె. శేషగిరిరావుచే పుత్సవము జరుపబడెను. సాయంత్రం జరిగిన సభకు పంచాయతీ అధ్యక్షులు శ్రీఎ. వాసుదేవయ్య అధ్యక్షత వహించగా, కవి కథకులు శ్రీ డి. వెంకటకృష్ణ భాగవతార్ పుపన్యసించిరి. —ఒ. వి.

దుండిగం: సోషల్ వెల్ఫేర్ స్కూలు విద్యార్థులచేత పుత్సవం జరుపబడింది. పేద విద్యార్థులకు కరణం శ్రీ కె. వి.శేషయ్య పలకలు బలపములు పంచగా, పంచాయతి ప్రెసిడెంటు శ్రీ గెలపాటి వెంకయ్య తినుబండారములు పంచారు. ఈ సందర్భమున జరిగినసభలో పంచా

—కొరవ 11 వ పేజీలో

వెంకటగిరి రాజకీయాలలో వినూత్న పరిణామం:

వెంకటస్వామిరెడ్డి నెదుర్కొనుటకు సంస్థానము - స్వతంత్రపార్టీయుల కలయిక!

ఒక పరిశీలకుడు

వెంకటగిరి రాజకీయాలలో అనూహితమైన వినూత్న పరిణామాలు సంభవిస్తున్నవి. స్వాతంత్ర్యానంతరం దాదాపు పదిహేనేళ్ల అధికార బలంతో వెంకటగిరి ప్రజా జీవితాన్ని తనగుప్పిటిలో పెట్టుకొనిగాసించిన శ్రీ పాదిలేటి వెంకటస్వామిరెడ్డి గారికి బలమైన ప్రతివర్గం ఏర్పడుతున్నది. ఈ వర్గానికి జిల్లా కాంగ్రెస్ నాయకుల ఆశీర్వాదబలం; వెంకటగిరి సంస్థానాధీశుల అండ;ఇంతవరకు స్వతంత్రపార్టీగా వ్యవహరిస్తుండిన శ్రీ వెంకటస్వామిరెడ్డి వ్యతిరేకవర్గ సహకారం వున్నవి. వెంకటగిరి రాజకీయాలలోసంభవిస్తున్న ఈ నూతనపరిణామాలు అత్యంత తీవ్ర సంచలనాన్ని, ఆసక్తిని కల్గిస్తున్నవి.

తొలుత వెంకటగిరిజమీందార్ల సహాయ సహకారాలను కలిగివుండిన శ్రీ వెంకటస్వామిరెడ్డి, క్రమంగా వారికిదూరమైనారు. వెంకటగిరి పంచాయతీ ఎన్నికలో రాజాగారి వర్గం – వెంకటస్వామిరెడ్డివర్గం బహిరంగంగా పుర్షణ పడినవి. రాజాగారివర్గం అభ్యర్థి అధ్యక్షుడయ్యారు. అప్పటినుండి శ్రీ వెంకటస్వామిరెడ్డి వారికి సన్నిహితం కాలేకపోయారు. శ్రీ వెంకటస్వామిరెడ్డితో సరిపడకపోయినా, రాజాగారు ప్రత్యక్ష రాజకీయాలలో ప్రవేశించకుండా, ఇంతవరకు తాటస్థ్యాన్ని, మౌనాన్ని వహించారు. కాని ఇటీవల రాజాగారి అభీష్టానికి వ్యతిరేకంగా శ్రీ వెంకటస్వామిరెడ్డి వెంకటగిరిలో మిడిల్‌స్కూల్‌ను నెలకొల్పించడంతో, రాజాగారికి చురుకెక్కి, తాటస్థ్యాన్ని వదలి, ఏవిధంచేతనైనా వెంకటస్వామిరెడ్డి ప్రవాహానికి అడ్డుకట్ట వేయుటకు నడుంకట్టారు. స్వతంత్రపార్టీవారిని దగ్గరకు చేర్చుకున్నారు; తాము కాంగ్రెసులో చేరి, స్వతంత్రపార్టీవారిని కాంగ్రెసులో చేర్పిస్తున్నారు. యువరాజాలతో—జిల్లాకాంగ్రెస్ యువనాయకులు చేతులు కలిపారు. అందువల్లనే ఈ వినూత్న పరిణామం ఒక్క వెంకటగిరి రాజకీయాలలోనే గాదు; జిల్లాకాంగ్రెస్ రాజకీయాలలోగూడా ఒక గణనీయమైన మార్పుఅని చెప్పక తప్పదు.

వెంకటగిరిలో శ్రీ వెంకటస్వామిరెడ్డికి వ్యతిరేకులైనవారు, శ్రీ పెళ్లూరు రాఘవరెడ్డి నాయకత్వాన స్వతంత్రపార్టీగా వ్యవహరిస్తూ, శ్రీ వెంకటస్వామిరెడ్డిని అడు

—కొరవ 11-వ పేజీలో

"స్వాహా"కారుడు

8 తేది సంచికలో శ్రీ నారపరెడ్డి సహా'కారు'ని నిర్వచనమూని ఒక మిత్రుడు మరో నిర్వచనాన్ని సూచించాడు-'స్వాహా'కారుడుఅని. కవిత్వ సామ్యంకూడావుండటూ, తెలంగాణా ప్రజాకవి "కాళోజీ" గారి గేయం చదివాడు.

'స్వాహా'కార సంఘాలకు
నక్కీడీల సంభావన
సర్వో'దరు'లకు
పాదపూజ నైవేద్యం.'



అశోకా శాండల్‌వుడ్ టాల్కం — ఫేస్-ఆల్పర్పస్ పౌడర్లు

శ్రీచందనముయొక్క విశిష్టతను గుర్తించి మనపూర్వులుఅనాదిగా శుభకార్యములయందును,దైవకార్యములయందును, పెద్దలనతిథులను చందనంతో సత్కరించుచుండిరి. నేటికిని దీనినేఅనుసరించు చున్నారు.

చందనములో పరిమళమేగాక, ఉష్ణతాపమునుతగ్గించుట, శరీరమునుచల్లగానుంచుట, మొటిమలు వగైరాలు, చర్మవ్యాధులను నివారించుట మొదలగు సుగుణములు గలవు. శ్రీచందనముతో నవీనపద్ధతులను మేళవించి పై పౌడర్లు తయారైనవి. ప్రతిదినం ఉపయోగించిన చాలా మంచిని పొందగలరు.

విజయా కెమికల్స్ - మద్రాసు-7

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌వర్క్సుశాఖ - నెల్లూరు

టెండరు నోటీసు

కె.లక్ష్మీవాగుకు అడ్డముగా రెజర్వాయరు నిర్మించుట. మాలక్ష్మీ గ్రామంవద్ద - కనిగిరి తాలూకా - నెల్లూరుజిల్లా.

సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసులో 16-12-63 తేదిన పై పనికి కె. టి. ఫారములో సీల్డు టెండరులు తీసికొనబడును.

టెండరు డాక్యుమెంటు ఖరీదు	రూ. 25—50 న. పై.
టెండరు డాక్యుమెంట్లు కోరుటకు ఆఖరుతేది	7-12-1963.
టెండరు ధరావతు రుసుము	రూ. 12,000/- లు.

—జె. రాజారావు.

సూపరింటెండింగ్ ఇంజనీరు, నెల్లూరుసర్కిల్ - నెల్లూరు.

నెల్లూరు వుత్తరాల్లు

విమర్శకుడు

20 ఏండ్ల అనంతరం కంటి చూపు!

వెంకటగిరి వాస్తవ్యుడు శ్రీ గురుపుగారి వెంకటకోటేశ్వరరావుకు ఇరవైఏండ్ల క్రితం రెండు కండ్లకూ చూపుపోయింది. దానితో చేస్తున్న రైల్వేవుద్యోగంగూడా పోయింది. పిచ్చి వూళ్లో తిరిగాడు; ఎందరో డాక్టర్లను చూచాడు; ఎంతగానో తపస్సు చేసాడు; తన పిత్రార్జిత విత్తాన్నంతా ఖర్చుపెట్టుకున్నాడు. కాని దృష్టికిమాత్రం అతను నోచుకోలేదు.

శ్రీ కోటేశ్వరరావు మొన్న జూలైలో హైదరాబాదులోని సరోజనీదేవి కంటి ఆస్పత్రిలో చేరాడు. 29-8-63 తేది అతని ఎడమకంటి పాపను తీసివేసి, దాని బదులు విగతజీవుడైన రెండేళ్ల బాలుని పాపను అమర్చి, సెప్టెంబరు 26 తేది డిశ్చార్జి చేసారట. ఆ కంటిచూపు మామూలుగా వచ్చింది. ఇరవైఏండ్ల క్రితం అంధకారమైపోయిన అతని జీవితానికి వెలుగును ప్రసాదించిన మహావ్యక్తి, ఆ హాస్పిటల్ డి. సూపరింటెండెంటు డాక్టరు కె. అప్పల నరసయ్యగారట. శ్రీ కోటేశ్వరరావు మా కార్యాలయానికివచ్చి డాక్టరుగారి ప్రతిభను గూర్చి, సౌజన్యాన్నిగూర్చి చెప్పి, తన ఆనందాన్ని వ్యక్తంజేసాడు. తన రెండవ కంటి చూపుకై త్వరలో తిరుగా అచ్చటకే పోబోతున్నానని చెప్పాడు.

కోటేశ్వరరావుకేగాదు, అలాంటి చీకటి జీవితాలలో దీపంపెట్టే డాక్టరు అప్పల నరసయ్యలాటివారి జీవితాలు సార్థకాలు, ధన్యములు. ఈ డాక్టరుగారు, మన జూబిలి హాస్పిటల్ డాక్టరు, సేవాస్వరూపిణి అయిన అప్పలనరసమ్మగారి బంధువని వినడం మాకూ సంతోషంగావున్నది. పోయిన చూపునుపొందిన కోటేశ్వరరావు కంటే ముందు; ఇలాంటి అపూర్వమైన ఆపరేషనును నిర్వహించి, తన ప్రతిభతోనే గాక, తన సేవానక్తతతోగూడా రోగుల ప్రేమాదరాలను పొందుతున్న డాక్టరు అప్పలనరసయ్యను అభినందిస్తున్నాము.

పాలిటెక్నిక్ ఉత్సవం

నెల్లూరు పాలిటెక్నిక్ ఇంజనీరింగు విద్యార్థుల సంఘ ప్రారంభోత్సవం 9 తేది నెల్లూరు పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగు ఇంజనీరు శ్రీ జె. రాజారావు, బి. ఇ., ఎ. ఎం. ఐ. ఇ. గారిచే జరుపబడింది. ఈసందర్భంలో జరిగిన సభకు ప్రిన్సిపాల్ శ్రీ సి. బి. గుప్త అధ్యక్షత వహించారు. శ్రీ రాజారావు దేశాభివృద్ధి కార్యాలలో ఇంజనీర్ల కీలక పాత్రను గూర్చి చక్కగా ఉపన్యసించారు.

పిమ్మట మానోయాక్టర్ శ్రీ వేణుమాధవ్ ధ్వన్యనుకరణము,ఏకపాత్రాభినయాన్ని గూర్చి, అభినయ పూర్వకంగా వుపన్యసించారు. తర్వాత బేబీ భారతీగుప్త నాట్యం చేసింది.

సిండికేటు బ్యాంకు ఆదర్శ ఏర్పాటు

పిల్లల సేవింగ్సు వారోత్సవ సందర్భములో, కెనరా ఇండస్ట్రియల్ అండ్ బ్యాంకింగ్ సిండికేటు నెల్లూరు బ్రాంచి మేనేజరు శ్రీ జి. ఎస్. మైయా, పండిట్ శ్రీ నెహ్రూ జన్మదినోత్సవంనాడు చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆరోజు 11 గంటలకు 75 మంది విద్యార్థులు గిఫ్ట్ కూపన్ పద్ధతిలో సేవింగ్సు అకౌంట్సు ప్రారంభించారు. సిండికేటుబ్యాంకి విజయవంతమైన జీవితాన్ని ప్రతిబింబించే సారస్వతంతో ఒక ప్రదర్శనం ఏర్పాటుచేయబడింది. "బ్యాంకి అకౌంటు, దానివల్ల నీకు చేకూరే ప్రయోజనం" అను విషయాన్ని గూర్చిన తెలుగుపుస్తకం ప్రత్యేకంగా విద్యార్థులకు పంచబడినది. ఈ సందర్భములో ఏర్పాటైన పోటీలలో గెలుపొందిన 6 మంది విద్యార్థులకు బహుమతు లివ్వబడినవి.

సాయంకాలం శ్రీ కె. ఎస్. సుందర రాజారావు అధ్యక్షతన జరిగిన సభలో, ట్రెయినింగ్ కాలేజి అధ్యాపకుడు శ్రీ వి. శ్రీనివాసరావు విద్యార్థులలో పొదుపువుద్యమాన్ని ప్రోత్సహిస్తున్న సిండికేటు బ్యాంకును అభినందించారు. వక్తలు ఈ సేవింగ్సు పద్ధతిని ఉపాధ్యాయులకు గూడా వర్తింపజేయవలసిందిగా కోరారు. అల్పాహార విందుతో, బ్యాంకి మేనేజరు శ్రీ మైయా వందన సమర్పణంతో నాటి కార్యక్రమం పరిసమాప్తమైంది.

12-18 ఏండ్ల మధ్య వయస్కులైన విద్యార్థులు ఈ బ్యాంకి సేవింగ్సు లెక్క పెట్టుకొని, పావలామొదలు ఎంతైనా కట్టుకోవచ్చు. అవసరమైనపుడు వారే విత్‌డ్రా చేసుకోవచ్చు. డిపాజిట్ మాత్రం రూ 5లు వుండాలి. 14 తేది మొదలు 20 తేదివరకు అకౌంటు ప్రారంభించిన విద్యార్థులకు మాత్రం, వారు రూ 4 లు డిపాజిట్ కడితే బ్యాంకి వుచితంగా దానికి ఒక రూపాయ చేర్చింది.

సిండికేట్ బ్యాంకి కల్పించిన ఈసదవకాశాన్ని హైస్కూల్ విద్యార్థులందరూ వినియోగించుకొని, చిన్నప్పటే పొదుపుకు అలవాటు పడడం భవిష్యత్ జీవితానికి మేలుగావుంటుంది. ఈనూతన పద్ధతిని ప్రవేశపెట్టిన సిండికేట్ బ్యాంకివారిని అభినందిస్తున్నాము.

తపాలాశాఖోద్యోగుల క్రీడోత్సవాలు

నెల్లూరు డివిజన్ తపాలాశాఖోద్యోగుల సాంస్కృతిక క్రీడోత్సవాలు 17 తేది నేత్రానందంగా జరిగాయి. వి. ఆర్. కాలేజి ప్రిన్సిపాలు శ్రీ ఆర్. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం జరుపగా, జిల్లా పోలీస్ సూపరింటెండెంటు శ్రీ పి. వి. జి. కృష్ణమాచారి అధ్యక్షత వహించారు. కృష్ణమాచారి సతీమణి బహుమతులు పంచారు. శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు నాటి ముఖ్యఅతిథి.

బాడ్‌మింటనులో ఆర్.ఎం.ఎస్. వై డివిజను; కబాడిలో నెల్లూరు పోస్టల్‌టీము; క్యారమ్సులో రామారావు అండ్ పార్టనరు (టెలిఫోన్సు); టేబిల్ టెన్నిస్‌లో శ్రీ రామకృష్ణయ్య గెలుపొందారు. 1963 స్పోర్ట్సు ఛాంపియన్‌గా సింగరాయకొండ బ్రాంచిపోస్టుమాస్టర్ శ్రీ ఎస్. రోశయ్య నిర్ణయింపబడినాడు. సాంస్కృతిక కార్యక్రమాలలో వై. రామారావు పార్టీ; మానోయాక్టింగ్, లైట్‌మ్యూజిక్‌లో శ్రీ ఎస్. ఎల్. నరసింహం మొదటి బహుమతులు పొందారు. పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ వి. వి. రత్నంగారుగూడా బ్యాడ్‌మింటన్‌లో రన్నర్సుగా బహుమతిగ్రహించడం విశేషం.

టెలిఫోన్సు ఇంజనీరింగు సూపర్‌వైజర్ శ్రీ కె. సుబ్బారావు ఆహూతులందరికి దివరస ధన్యవాదములు చెప్పారు.

నెహ్రూ జన్మదినం

శ్రీ రేబాల సుబ్బరామరెడ్డి-దమయంతి దేవిగారల రెడ్‌క్రాస్ సంఘములో-

శ్రీ వై. రామయోగిగారి ప్రధానాధ్యాపకత్వంలోవున్న శ్రీ కస్తూరిదేవి విద్యాలయములో ప్రధాని శ్రీ నెహ్రూ జన్మదినోత్సవం బాలల వుత్సవంగా ఆనందంగా జరిగింది.



నెల్లూరు పాలిటెక్నిక్ ఇంజనీరింగు విద్యార్థుల సంఘానికి ప్రారంభోత్సవం జరుపుతున్న సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ జె. రాజారావు. ప్రిన్సిపాల్ శ్రీ గుప్తగారుగూడా చిత్రంలో కలరు.

మాజీకమ్యూనిస్టుపై కమ్యూనిస్టుల హత్యాప్రయత్నం

ఇందుకూరుపేటలో దురంతం: 9 మంది అరెస్టు

నెల్లూరుతాలూకా ఇందుకూరుపేటలో, శ్రీ గోళ్ల రమణయ్య అను మాజీ కమ్యూనిస్టుపై, 14 తేది సాయంకాలం చీకటిపడే సమయంలో హత్యాప్రయత్నం జరిగి, తీవ్రమైన గాయాలతో అతను పెద్దాస్పత్రిలో చేర్చబడి, కోలుకుంటున్నాడు. 14 తేది సాయంకాలం అతను పొలంనుండి తిరిగి వస్తుండగా కొంతమంది అతనిని కర్రలు, గొడ్డళ్ల వగైరా ఆయుధాలతో అడ్డగించి బలంగా గాయపరచారని, ఇంతలో అతని రక్షణకు గ్రామంలోని జనం రావడంచూచి వారు పరారయ్యారని తెలుస్తున్నది. ఆ సందర్భంలోనే ఉతటా శేషయ్య, కోటయ్య అనువారుగూడా కర్రలతో మోదబడినారని తెలుస్తున్నది. సమయానికి గ్రామంలోనివారు రాకుంటే, రమణయ్యను అచ్చటికచ్చటే చంపివేసివుందురని ఆ గ్రామస్థులంటున్నారు.

ఈ సందర్భంలో శ్రీయుతులు పూనమల్లి సుబ్బరామరెడ్డి, దామరమడుగు లింగస్వామి, పూనమల్లి రమణయ్య, బిడవలూరు నాగభూషణం, బిడవలూరు పెంచలయ్య, పూనమల్లి వెంకటసుబ్బయ్య, పూనమల్లి లక్ష్మయ్య, పూనమల్లి బుజ్జయ్య, తలమాలి వెంకటసుబ్బయ్య అరెస్టు గావింపబడి, రిమాండుకు పంపబడినట్లు తెలుస్తున్నది.

హత్యాప్రయత్నానికి గురియైన శ్రీ రమణయ్య ఆ గ్రామంలో పలుకుబడి గలిగిన కమ్యూనిస్టుగావుండి; ఇటీవలే ఆ పార్టీ నుండి వైదొలగి, కాంగ్రెస్ వర్గంలో చేరినాడని, ఆ ఆక్రోశంతో కమ్యూనిస్టులు ఈ దౌర్జన్యానికి పూనుకున్నారని ఆ గ్రామస్తులు చెప్తున్నారు. ఆ గ్రామంలో రాబోవు పంచాయతీ ఎన్నికలకు అప్పుడే ప్రయత్నాలు తీవ్రంగా ప్రారంభమయ్యాయని; కమ్యూనిస్టులు దుమ్మెత్తిన వ్యవహారాన్నికదానిని స్థాపించి, విరాళాల సేకరణకు గూడా పూనుకున్నారని; అట్లనే కాంగ్రెస్ అభిమానులైన ఆ గ్రామ రైతాంగమంతా గూడా ఐక్యమై, ఆ పంచాయతీకి కమ్యూనిస్టుల బంధంనుండి విముక్తి కల్గించుటకు పూనుకుంటున్నారని; రైతాంగంయొక్క ఈ కృషికి శ్రీ గోళ్ల రమణయ్య సహాయ సహకారాలుగూడా లభించాయని; శ్రీ రమణయ్య తమకు వ్యతిరేకమైతే, బలమైన అతని బంధువులుగూడా తమకువ్యతిరేకులు కాగలరని, అప్పుడు తాము పంచాయతీకి వచ్చేఅవకాశం ఏమాత్రంవుండదని;గ్రామస్తులను బెదరగొట్టే వుద్దేశ్యంతో రమణయ్యమీద కమ్యూనిస్టులు ఈ అత్యాచారానికి పూనుకొనివుంటారని ఆ గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.

వీస్తరేనేమి రాగల పంచాయతీ ఎన్నికలు ఎంత తీవ్రంగా, వుద్రిక్తంగా వుండబోయేదీ తెలిసికొనుటకు ఈ ఇందుకూరుపేట సంఘటనను దర్పణంగా భావించవచ్చు. ఇందుకూరుపేట గత జనరల్ ఎన్నికల సమయంనుండి అత్యంత వుద్రిక్త వాతావరణంలో వుంటున్నది. ఆ గ్రామ శాంతి భద్రతల విషయంలో పోలీస్ ప్రత్యేకశ్రద్ధ వహించడం అవసరం. —మా.వి.

గుడ్లూరు ఎన్నిక మళ్లీ వాయిదా

నిన్న జరిగి వుండవలసిన గుడ్లూరు పంచాయతీ ఎన్నిక, హైకోర్టు స్టే మూలంగా, తిరుగా నిల్చిపోయింది.

నవంబరు 7 తేది నామినేషన్లు దాఖలు చేసిన శ్రీ లక్కంరాజు నరసరాజు వగైరా ఆరుమంది అభ్యర్థనలపై న్యాయమూర్తులు శ్రీ సత్యనారాయణరాజు, శ్రీ అనంత నారాయణయ్యర్‌గారలు 21 తేది ఎన్నిక జరగకుండా 19 తేది ఉత్తరువు చేసారు.

7 తేది తాము అర్ధరంమాత్రమే నామినేషన్లు దాఖలుచేసాము కాబట్టి, తాము ఎన్నికైనట్లు ప్రకటించవలసిందని; కాని తమ ఆరు నామినేషన్లతోపాటు, అంతకు ముందు దాఖలుచేయబడిన 12 నామినేషన్లను కలిపి కందుకూరు రివిన్యూ డివిజనల్ ఆఫీసరు ప్రకటించడం తప్పని వారి వాదం.

మొట్టమొదట ఈ సమితి ఎన్నికకు కార్యక్రమం నిర్ణయింపబడినప్పుడు ఇరువర్గాలకు సంబంధించి 12 మంది నామినేషన్లు దాఖలుచేసారు. ఎన్నిక నిల్చిపోయి, తిరుగా తేదీ నిర్ణయమైన ప్రతిసారి, ప్రభుత్వం, పాతనామినేషన్లను చెల్లుబాటు చేస్తూ, క్రొత్తవారికి అవకాశం కల్పించుటకు క్రొత్తగా నామినేషన్లు స్వీకరించే ఏర్పాటు చేస్తున్నది. ఈసారిగూడా అవిధంగానే జేసింది. అయితే ఈసపారంగరాజు వర్గంవారు మాత్రం నామినేషన్లు దాఖలు చేశారు. రామకృష్ణారెడ్డి వర్గంవారు దాఖలు చేయలేదు. పాతనామినేషన్లు చెల్లవని, ఇప్పుడు తామొక్కరమే నామినేషన్లు దాఖలుచేశాముగాబట్టి తాము పోటీలేకుండా ఎన్నికైనట్లు భావించాలనేది వీరి అభిప్రాయంగా వుండవచ్చు.

గుడ్లూరుబ్లాకు సమితిగా వి దుర్మహూర్తాన గావింపబడిందో; ఎన్నికల తేదులు ఏ రాహుకాలాన నిర్ణయమవుతున్నవో గాని, ఈఎన్నిక వ్యవహారం ఒకనాటికి తెగేట్టు లేదు. —మా. వి.

కేసులు - తీర్పులు

కరిచేడు మునసబు శిక్ష ధృవీకరణ

1953 లో రూ 79-2-6 లు, 1954 లో రూ 49-15-0 లు రైతులవద్ద శిస్తులు వసూలుచేసి, రసీదులుయిచ్చి, జమకట్టనందుకు కరిచేడు గ్రామమునసబు శ్రీ పెనుకొండ లక్ష్మీరెడ్డికి కనిగిరి జిల్లా మునిసిఫ్ మేజిస్ట్రేటుగా 4 మాసాలచొప్పున శిక్షలు విధించినదానిపై, శ్రీ లక్ష్మీరెడ్డి చేసుకున్న అప్పీలును జిల్లా సెషన్సుజడ్జి శ్రీ ఎం. రామచంద్రరాజుగారు విచారించి, పై శిక్ష ధృవపరుస్తూ, 18 తేది తీర్పు చెప్పారు.

ఈ కేసులో ముద్దాయి పక్షంగా కనిగిరి న్యాయవాది శ్రీ ఎ. వి. ఎస్. సుబ్బారావు, ప్రాసిక్యూషనుకు పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ వి. సారంగపాణి వాదించారు.

త్రోసివేయబడిన హత్యానేరం

30-6-63 తేది సయ్యద్ మీరా సాహెబు అనువానిని రోకలితో తల పగులగొట్టి చంపారని, అతని భార్యను, సోదరుని కొడుకును గాయపరచారని, ఉదయగిరి తాలూకా వెంకటాపురం గ్రామస్తులు సయ్యద్ ఖాజావల్లి, సయ్యద్ బాదర్‌వల్లి, సయ్యద్ రంతుజాని, సయ్యద్ రంతుల్లా, సయ్యద్ నాసూర్‌సాహెబు, సయ్యద్ ఖాజావల్లిలపై మోపబడిన నేరాన్ని, అడిషనల్ సెషన్సుజడ్జి శ్రీ ఎం. వి. ఎ. మూర్తిగారు విచారించి, కేసును త్రోసివేస్తూ 21 తేది తీర్పుచెప్పారు.

ఈ కేసులో ముద్దాయిలపక్షంగా శ్రీ వి. అనంతరామయ్య, ప్రాసిక్యూషనుకు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటరు శ్రీ కొండా రామచంద్రారెడ్డి గారలు వాదించారు.

చోరీ కేసులు

ఇటీవలి మాసాలలో నెల్లూరుటవునులో జరిగిన వివిధ చోరీలకు సంబంధించి 11 మంది నేరస్తులపై సంతపేట పోలిస్‌స్టేషను వారు పెట్టిన కేసులను అడిషనల్ జిల్లా మునిసిఫ్ మేజిస్ట్రేటు శ్రీ ఎస్. కృష్ణమూర్తిగారు విచారించి; 6 మాసాలు మొదలు 2 సంవత్సరాలవరకు శిక్షలు విధిస్తూ తీర్పులు చెప్పారు.

ఈ చోరీ నేరాలను పట్టుకొనుటలో శ్రద్ధ చురుకుదనాలను ప్రదర్శించిన శ్రీ కంబయ్య, శ్రీ రామమూర్తి ప్రభృతులను; టవున్ ఇన్‌స్పెక్టరు శ్రీ నారాయణరెడ్డి గారిని; రెండేళ్ళవరకు ఈ పాత కే. డి. ల పీడ ప్రజలకు లేకుండాచేసిన న్యాయమూర్తి శ్రీ కృష్ణమూర్తిగారిని అభినందిస్తూన్నాం.

టవున్ కేసులు

5 తేది ట్రంకురోడ్డులో జరిగిన కత్తిపోట్ల సంఘటనకు సంబంధించి 5 మందిపైన ఇం. పి. కో. 148, 324, 307, 114 సెక్షన్లక్రింద ఛార్జిషీటు దాఖలు చేయబడింది. ముద్దాయిలందరూ రిమాండులోనే వున్నారు. —మా. వి.

నెల్లూరు మంచినీటి, మురుగునీటి పథకాలు

ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కదలించకుంటే ఈ దుస్థితి తొలగదు

నెల్లూరు పట్టణంలో మంచినీటి పథకమునకు శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారు చేర్మెనుగా వున్నప్పుడు మనముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డిగారిచే 1957 సంవత్సరంలో ప్రారంభోత్సవం జరిగింది. యీ పథకానికి షుమారు 40 లక్షలు ఖర్చవుతుందని, 5 సంవత్సరములకు పూర్తి కాగలదని అన్నారు.

ఆనాటి నెల్లూరు పట్టణంలో 270 పబ్లికు కొళాయిలు, 1100 ప్రయివేటు కొళాయిలు మాత్రం వుండినవి. ఈ నూతన పథకము పూర్తి కాగానే 8000 కొళాయిలు అధికంగా యివ్వబడుననిన్నీ, 15 రూపాయలు పన్ను గట్టబడే ప్రతియింటికి ఒక కొళాయి ఇవ్వ దానికి వీలౌతుందని ఆనాడు చేర్మెన్‌గా వున్న శ్రీ వి. సి. సుబ్బారెడ్డిగారు, ఇతర అధికారులు ప్రారంభోత్సవ సభలో చెప్పినారు.

శ్రీ గుండాల వెంకట సుబ్బారెడ్డి

నిర్మాణవ్యయం అనాడు 40 లక్షలన్నది 60 లక్షలకు పెరిగింది. అయిదేళ్ళన్నది పదేళ్ళు కావస్తున్నది. కానిపనిమాత్రం పూర్తి కాలేదు. ఆలస్యానికి కారణం పథకానికి అవసరమైన పరికరాలను సకాలానికి తెప్పించుకోలేకపోవడం ముఖ్యమైనది. యింత పెద్ద పనినిర్వహించుటకు ఒక సూపర్వయిజరు, ఒకొక వర్కింగు ఇన్‌స్పెక్టరు, ఇద్దరుమేస్త్రీలనుమాత్రమే నియమించారు. అసలు టెక్నికల్ అధికారిలేరు. ఈ సిబ్బందితో యింత పని అనుకొన్న టైమునకు పూర్తికావడం సాధ్యమయ్యే విషయంకాదు. ఆలస్యం మూలంగాఖర్చులుఎక్కువై వృధాగా ప్రజల వద్ద పన్నులుచేసిన ధనం దుర్వ్యయమగుచున్నది.

ఈస్కీము పీతనరకమూలంగా కొత్త కొళాయిలువేసి మునిసిపాలిటి ఆదాయం పొందుటకు వీలులేకపోగా గవర్నమెంటు వారిచ్చిన 38 లక్షలకు వడ్డీ 100కి 5రూపాయల లెక్కన భరించవలసి వస్తుంది. ఈ విషయాన్ని గురించి మునిసిపాలిటీవారు అధికారులకు మంత్రులకు ఎన్నో విన్నపాలు చేసుకొన్నా ఫలితము సున్నాగానేవున్నది. దీనికితోడు క్రొత్తమెయిన్లను అమర్చడంలో మునిసిపాలిటి లోపాలు, వీటివల్ల నష్టాలు చాలవున్నవి.

మంచినీళ్ళ పథకమిలావుంటే మురికినీళ్ళ పథకమునంగతెలావుంటుందో ఆలోచించండి. ప్రజోపయోగానికి మంచినీటి పథకమెంతవసరమో, ప్రజారోగ్యానికి దింత అవసరం.

ఈ డ్రైనేజీస్కీము 5 సంవత్సరాలనాడే ప్రారంభమైనది. ఈ పథకానికిగా గవర్నమెంటువారికి నెల్లూరు మున్సిపాలిటీ 7 లక్షల రూపాయలు కట్టియున్నారు. ఇంత వరకు దీనిపని ఎత్తుకోనేలేదు. సింగాణీ గొట్టములు మాత్రము పట్టణంలో అక్కడక్కడా తోలిపెట్టియున్నవి. ఆ సింగాణీ పైపులు తెచ్చిన వెంటనే పని ప్రారంభించి పూర్తిచేయక పోవడంవలన, అవి వుండే స్థలాలకుబాడుగలు, కావలిదారులజీతాలు వగైరాల మూలంగా మున్సిపాలిటీనెలనెలా పదివన్నెండు వందలు ఖర్చౌతూ వుంటున్నది. యీపని ప్రారంభించటానికే ఇంకో పంచవర్ష ప్రణాళికన్నా పట్టగలదేమోననిపిస్తుంది. ఇక అది పూర్తయ్యేదెప్పుడో?

ప్రజలవద్దమాత్రం డ్రైనేజీస్కీముకు సంబంధించి 4½ పర్సెంటు పన్నులు చేయబడుతున్నది. వాటర్‌వర్క్సులాగానే దీనినీ ఒక సూపర్‌వైజరుతోనే ప్రారంభిస్తే ఇది మన హయాములోపూర్తిగాదు సరికదా పూరంతా గోతులతో మురికి పరోపరాలతో నిండి, మునిసిపాలిటీ డబ్బంతా ఆరోగ్యశాఖకు ఖర్చుపెట్టినా ప్రజలను అంటువ్యాధుల నుండి కాపాడలేము.

నిన్న మొన్నటిదాకా నెల్లూరు మునిసిపాలిటీ చుక్కల్లోచంద్రుడనిపించుకున్నది. పట్టణమెంతో పరిశుభ్రమైనదని పేరుగన్నది. పరిపాలనకు యితరులకు వరవడిగా కీర్తి గడించింది.

ఈనాడు యింత అధ్వాన్న స్థితికి దిగజారిపోవడం దురదృష్టం. ఈ పరిస్థితిని గమనించి, జిల్లాశాసనసభ్యులు, ఎం.ఎల్.సి.లు, పార్లమెంటుసభ్యులు జిల్లాకేంద్రమైన నెల్లూరుకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించి ప్రజలకు అతిముఖ్యమైన ఈ స్కీములు రెండు పూర్తి చేయుటకు ప్రభుత్వాన్ని కదలించగలరని ఆశిస్తున్నాను. ఈ దుస్థితిని తొలగించుట కింతకంటె దారి కనుపించదు.

గూడూరు వార్తలు

కమీషనర్‌కు వీడ్కోలు

మునిసిపల్ కమీషనరు శ్రీ వై. వెంకటరమణారెడ్డి ప్రమోషన్‌మీద సెలక్షన్‌గ్రేడ్ మునిసిపాలిటీ రాజమహేంద్రవరానికి వాల్యుయేషన్ ఆఫీసరుగా బదిలీకాబడిన సందర్భంలో 17 తేదిన చేర్మెన్ శ్రీ పొన్నలూరు కోటారెడ్డి, వైస్‌చేర్మెన్ శ్రీ సిద్దారెడ్డి వెంకట్రామరెడ్డిగార్లు మునిసిపల్ కార్యాలయ ఆవరణంలో వీడ్కోలు సభ అల్పాహారవిందు ఏర్పాటుచేశారు. సభకు జనాబ్ ఓడూరు హాషింసాహెబు అధ్యక్షతవహించగా, శ్రీ పొన్నలూరు కోటారెడ్డి, శ్రీ చాతుర్తి వెంకటశేషయ్య, శ్రీ చిట్టేటి చెంగయ్య, శ్రీ వి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు కొలదికాలంలోనే వారు చేసిన సమర్థనీయమైన కృషిని ప్రస్తుతించారు. ప్రత్యేకంగా వార్డుల పునర్విభజనలోను, ఆయుర్వేద ఆస్పత్రి నిర్మాణంలోను, సిటి ఎడ్యుకేషన్ తగ్గేకార్యక్రమంలోను వారి కృషి గణనీయమైనదన్నారు.

కమీషనరు, కవి, సాహితీపరుడు శ్రీ రమణారెడ్డిగారు తమకు జరిగిన సన్మానానికుచితరీతిగ సమాధానమిచ్చారు. వైస్‌చేర్మెన్ శ్రీ వెంకట్రామరెడ్డిగారు వందన సమర్పణ గావించారు. ప్రాథమిక మాధ్యమికోపాధ్యాయ బృందంవారు, మాలవ్యాగనగర్, జానకిరాంపేట, స్వతంత్ర నగర్ వాస్తవ్యులు, నేషనల్ ప్రింటర్స్ అధిపతి శ్రీ ఎం. చెంగల్రాయ్ ప్రభృతులుగూడ శ్రీ రమణారెడ్డి గారి వార్ధంబిందులు వీడ్కోలుసభలు గావించారు.

సహకార సప్తాహములు

ఈనెల 8 తేదిన గూడూరు పంచాయితీసమితి కార్యాలయంలో జరిగిన అఖిల భారత సహకార సప్తాహ కార్యక్రమం నెల్లూరు దక్షిణప్రాంత సహకార సంఘముల డిప్యూటీ రిజిష్ట్రారు శ్రీ యస్. మాలకొండయ్యగారి సహకార పతాకావిష్కరణతో ప్రారంభమైనది. సభకు ముత్యాలపాడు పంచాయితి ప్రెసిడెంటు శ్రీ వరిది రెడ్డి దశరథరామరెడ్డి అధ్యక్షతవహించారు. ఆహూతులకు సహకార విస్తరణాధికారి శ్రీ కె. వి. రామానుజాచార్య స్వాగతం చెప్పగా, శ్రీయుతులు సుబ్బరామయ్య, శ్రీ ఆర్. దనసింగ్, శ్రీ కె. వి. ఆర్. ఆచారి, శ్రీమతి అమరా లక్ష్మీకాంతమ్మ, శ్రీ పి. హనుమంతరావు, శ్రీ యస్. మాలకొండయ్య ప్రభృతులు ఉపన్యసించిరి. నెల్లూరుజిల్లా (సౌత్) కోఆపరేటివ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఇ. ఆర్. కె. మూర్తి దేశనాయకుల సందేశాలను చదివారు. శ్రీ కె. వి. రామానుజాచార్య వందన సమర్పణం గావించారు. ఈ సందర్భమున జరిగిన వక్తృత్వపు పోటీలలో, మైనింగ్ ఇన్‌స్టిట్యూట్ విద్యార్థిశ్రీసాయివరప్రసాద్ కు ఆంగ్లంలో ప్రత్యేకబహుమతి; వెంకటేశ్వరరావు, నారముని, రాజారాంరెడ్డిగార్లకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులొసగబడినవి.

• • •

గూడూరు కో-ఆపరేటివ్ హౌసుబిల్డింగ్ సొసైటీ కార్యాలయంలోగూడ సప్తాహ దినము శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డి ఎమ్. ఎల్. సి. అధ్యక్షతన జరిగింది. డిప్యూటీ రిజిష్ట్రారు శ్రీ యస్. మాలకొండయ్య సహకార పతాకము నావిష్కరించగా, సొసైటీ కార్యదర్శి ఆహూతులకు స్వాగతం పలికారు. శ్రీ పసుపులేటి సిద్ధయ్యనాయుడు ఎం. ఎల్. ఏ., శ్రీ నర్సవల్లి నారాయణరావు, శ్రీ వేణుంబాక శంకరరెడ్డి, శ్రీ యన్. సుబ్రహ్మణ్య అయ్యర్, శ్రీ ఇ. బాబా ప్రభృతులు, సహకార ఉద్యమాన్నిగూర్చి ఉపన్యసించారు. శ్రీ ఇ. ఆర్. కె. మూర్తి అంతర్జాతీయ ప్రమాణాన్ని చదివిన పిమ్మట శ్రీ ధనసింగ్‌గారి వందనసమర్పణంతో కార్యక్రమం ముగిసింది.

ఆంధ్ర శాసనసభ

(2 వ పేజీ తరువాయి)

రించబడడం జరిగింది. వ్యవసాయోత్పత్తులను ఇతోధికంచేసేందుకు ప్రయోజనకరం కాగల అవసరమైన ఇరిగేషన్ డబ్బు విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులువుండగా సువ్యవస్థితంగావున్న కొన్ని పరిశ్రమలలో మరింత ఖర్చు చేయదగునా అనేప్రశ్న యిప్పుడు ప్రాధాన్యం వహించింది. ఇంతకన్నా క్రమబద్ధమయిన ప్రణాళికను సిద్ధపరచు కొని కొత్తపరిశ్రమలు స్థాపించవచ్చుకదా?

పారిశ్రామిక రంగంలో కొన్ని భారీ పరిశ్రమలు, పెద్దపరిశ్రమలు ప్రభుత్వ యాజమాన్యాన జరగాలని అన్నివర్గాల వారూ అభిమతిస్తున్నారు. కనీసం ప్రయివేటు యాజమాన్యంకన్న ప్రభుత్వ యాజమాన్యాన్ని ఎక్కువ కోరుతున్నారని శాసనసభ చర్చలవల్ల స్పష్టమైంది. తర్వాత తర్వాత ఈ అభిమతాన్ని మార్చుకోలేము, అసలు మార్చుకోవక్కరలేదుకూడా. అందువల్ల ముమ్ముందు ఎక్కువ ప్రయోజనకరంగా ప్రభుత్వం యేయే పరిశ్రమలలో పాల్గొనవచ్చునో నిర్ణయించడంపట్ల అధిక శ్రద్ధచూపాలి. పారిశ్రామిక విధాన-తీర్మానం ప్రకారం ప్రభుత్వరంగంలో వుండవలసిన పెట్రోలు జర్దరి రంగ మొదలయిన వాటిని ప్రభుత్వ నిర్వహణలోనే ఉంచాలన్న సిద్ధాంతాన్ని ఉచితంగా అమలు పరచడం అవసరం.

బంజరుభూముల పంపిణీ

బంజరు భూముల పంపిణీ విషయంలో పద్ధతి మార్చాలంటూ కమ్యూనిస్టుపార్టీ వెల్లడిస్తున్న కోర్కెల్లోకూడా ప్రచార లక్ష్యం మినహాయిస్తే, ఆమోదయోగ్యమైన లక్ష్యమేమీ వున్నట్లుతోచదు. రాష్ట్రంలో ఎన్ని ఎకరాల బంజర్లు వున్నాయి, వాటిని పంపిణీచేస్తే భూములులేని కార్మికులకు గాని, వ్యవసాయ కూలీ కుటుంబాలకు గాని ఎన్నెన్ని ఎకరాలు లభిస్తాయి అన్న ప్రశ్నలకు సరయిన జవాబులు దొరకవు. పైగా సహకార వ్యవసాయ పథకం క్రమేపీ విస్తరించాలని ఒక కార్యక్రమం వున్నదని మనకుతెలుసు. కాగా బంజరు భూముల్ని వ్యక్తులకు పంచడంకన్న ఈ దృష్ట్యా సహకార సంఘాల పరంచేయడం లాభకరం.

అధిక ధరలు

ఆహారధాన్యాల అధికధరలను గురించి ప్రభుత్వ దృష్టికి తెస్తూ తేబడిన ఒక ప్రతిపాదనకు శాసనసభలో జవాబిస్తూ వ్యవసాయ మంత్రి శ్రీ అమ్మారి బలరామరెడ్డిగారు ధరలను అదుపులో వుంచేందుకు రాష్ట్రం అంతటా 1,200 చవుకధరల దుకాణాలను ఏర్పాటుచేసే సంకల్పం వున్నట్లు చెప్పారు. ఇప్పుడున్న 250 దుకాణాలుకాక తక్షణమే అదనంగా హైదరాబాదులో 33 దుకాణాలు, నెల్లూరులో 30 దుకాణాలు ఏర్పాటు కానున్నట్లుకూడా ఆయన చెప్పారు. టోకు వ్యాపారస్తులకు లైసెన్సులిచ్చే పద్ధతి, చిల్లర వ్యాపారస్తులు ధరల పట్టికలను ప్రదర్శించే పద్ధతిఅనుసరించేందుకు ప్రభుత్వం వుత్తరువులుచేసింది కూడా.

సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు మాసాలలో సాధారణంగా ధరలు పెరుగుతాయని ఏలాగూ తెలుసు కాబట్టి ఇటువంటి జాగ్రత్త చర్యలు ముందుగానే తీసుకొవాల్సివుంది. ఆ విషయాన్నే కొందరు సభ్యులు ప్రస్తావించారు. ఏమైనా ఇవన్నీ తాత్కాలిక చర్యలు మాత్రమే. ధరల్ని స్థిరంగా వుంచేందుకు ఒక శాశ్వత యంత్రాంగాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాల అవసరం.

ప్రశ్నోత్తరాలు

గతవారం అంతంలో శాసనసభలో కాంగ్రెసు సభ్యులు ఒక ఆక్షేపణ వెల్లడించారు. ప్రతిపక్షాలవారికే అనుబంధ ప్రశ్నలకు ఎక్కువకాలం కేటాయిస్తున్నట్లు వారన్నారు. సమాచారం రాబట్టుకోవటానికి కాంగ్రెసు సభ్యులకు ఇతరమార్గాలున్నవి కాబట్టి ఇక ప్రతిపక్షాలకు ప్రశ్నలు అనుబంధ ప్రశ్నలొకటే మార్గం కాబట్టి అధిక సమయం ప్రతిపక్షాల ప్రశ్నలకు కేటాయించడం న్యాయమేనని ప్రతిపక్షాలవారు అభిప్రాయపడ్డారు. రెండు అభిప్రాయాలూ సరయినవే. ప్రతిపక్షాలకు ఎక్కువ సమయం కేటాయించి సమాచారం రాబట్టడానికి అనుమతించే ఆ అవకాశం సరిగ్గా సక్రమపద్ధతిని ప్రయోజనకరంగా వుపయోగించబడితే దానివల్ల లాభం వుంటుంది.

శాసనసభలోని వివిధ వర్గాలవారికి సమాన ప్రాధాన్యమిచ్చి పత్రికలు వారి ఉపన్యాసాలు ప్రకటించడం లేదని కాంగ్రెసుపక్షంనుండి సభాధ్యక్షుల ప్రతిపాదన కూడా ఒకటివచ్చింది. కొందరు సభ్యుల ఉపన్యాసాలకు పత్రికలలో చోటే యివ్వడంలేదని, ఇచ్చినా తగురీతిని అవి ప్రకటించడం లేదని వారి అభిప్రాయం. సరిగ్గా ప్రతిపాదన రూపంలో ప్రవేశపెడితే ఆ విషయం ఆలోచిస్తానని సభాపతి ఒప్పుకున్నారు. శాసనసభ కార్యక్రమాలను సరిగా సమానప్రాధాన్యంలో పత్రికలవారు ప్రచురించడం విద్యుక్త ధర్మం. అయితే పత్రికలలోవుండే స్థలం, పత్రికల పాలసీ మున్నగునవి గూడా శాసనసభ కార్యక్రమాలను ప్రకటించేప్పుడు దృష్టిలో ఉంచుకోవలసి వుంటుందన్న సంగతి యీ సందర్భంలో గమనించబడాలి.

(కాపీరైట్:- ఇండియా న్యూస్ అండ్ ఫీచర్ ఎలయన్సు.)

చదలువాడ జయరామశాస్త్రి & సన్స్
గాంధీవిగ్రహం ఎదుట
ట్రంకురోడ్డు – నెల్లూరు.
మాయొద్ద సంస్కృతాంధ్రము, ఇంగ్లీషు, హిందీ పుస్తకములు, అన్ని రకములైన కాగితములు, నోటుపుస్తకములు వగయిరా స్టేషనరీ సామానులు - వెల సరసముగా దొరకును. సూత్రపంచకం క్రొత్తగా వెలవడినది. దాని వెల రూ. 1-0-0

గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. P. No. 16 of 1963.

వంటివారి కామాక్షమ్మ —పిటిషనరు.
వంటివారి రమణయ్య వగైరాలు —రెస్పాండెంట్లు.

యీ నెంబరు పిటిషనరు తనభర్త తాలూకు గూడూరు పోస్టల్ సేవింగ్సు అకౌంటులో వుండు మొత్తమునకు సర్టిఫికేటు యిప్పించమని కోరి యీ పిటిషను దాఖలుచేసుకొని వున్నది. యెవరికైననూ ఆక్షేపణ వున్నయెడల 28-11-63 తేదిన పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును. లేనియెడల మీ పరోక్షమందు వుత్తరువు చేయబడును.

—కె. శంకరం, బి॥ అడ్వొకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

I. A. 64 of 63. Scs. 622 of 62.

వడ్లపూడి దినవెంకటసుబ్బయ్య —వాది-పిటిషనరు.
సోమిశెట్టి రామయ్య —ప్రతివాది-రెస్పాండెంటు.

యీ నెంబరు ప్రతివాదికి, కడప యగ్జిక్యూటివ్ యింజనీరువారివల్ల రావలసిన బిల్లుమొత్తం ప్రతివాదికివ్వకూడదని Pro order ద్వారా జప్తి చేయించమని కోరి పిటిషను పెట్టినందుకు ప్రతివాదికి నోటీసు నిమిత్తం 29-11-63 తేదికి వాయిదావేసి వున్నది. అందువిషయంలో ప్రతివాదికిగల ఆక్షేపణ వాయిదా రోజు పగలు 10 గంటకు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—ఆల్లాడి సుబ్రహ్మణ్యం, వాది అడ్వొకేటు.

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

Kanigiri O. S. No. 90 of 61.
E. P. No. 60 of 63.

కటవర్తి దినసుబ్బరాయుడు —వాది.
యాతకోట వెంకయ్య —ప్రతివాది.

ప్రతివాది తాలూకు ఈక్రింద వసూదు చేసిన ఆస్తిని యీ కోర్టులో 6-1-64 తేది సా॥ 5 గంటకు వేలం వేయబడును.

—: షెడ్యూలు :—

కందుకూరు గ్రామ యూనియన్ 1-వ వార్డు, అసెస్మెంటు నెం. 68 రు కవాటు నంబ్రు 68 గల మోకాదుపా తెంలోని కవంతి యిల్లు-శాశ్వతముకు హద్దులు:- [తూ] పసుపులేటి వెంకటరత్నం తాలూకు ప్రహరిగోడ కొంతవరకు, గుండ్రెడ్డి లక్ష్మీనారాయణ తా॥ ఖాళీస్థలం [ద] కుప్పాల రఘునాయకులు యింటిగోడ, కొంతవరకు ఖాళీస్థలం [ప] ముత్యాల గుంటకట్ట సెరి హద్దు [ఉ] యాతకోట వెంకటాద్రి, ప్రతివాది తా॥ సరిహద్దుల జాయింటు యింటిగోడ, ప్రహరిగోడ. పై హద్దులలోని వంటిమాలాపుకోవంతియిల్లు 1. పెద్దగదులు 2. యింటికి [తూ-ప] గదులు 4-కి (పెద్దగదులు రెండు) యింటికి [ద] వసారా గది పెద్దది 1. కుల్లు:- 5 గదులు, తలుపులు, ద్వారబంధములు, పైకప్పు సామానులు, అడుగుసరకు.

—సర్కారుపాట రూ. 2000/- లు

—కనకవరపు పశ్చిమ నారాయణ, వాది అడ్వొకేటు.

గూడూరు డి॥ ము॥ కోర్టులో

O. P. No. 18 of 1963

యర్రమిల్లి శీతారామమ్మ —పిటిషనరు.
యర్రమిల్లి రాజా, శ్రీనాథం సా మ్రా జ్య లక్ష్మి —రెస్పాండెంట్లు.

ఈ పై నెంబరు పిటిషనులో యర్రమిల్లి శీతారామమ్మ లేటు యర్రమిల్లి కామేశ్వర రావుగారికి భార్యఅయినందున, గూడూరు స్టేటుబ్యాంకులో ఫిక్సెడ్ డి పా జి ట్టు లో దాచిన సైకమును తీసికొనుటకు వారసత్వపు సర్టిఫికేటు యివ్వమని కో రు చూ పిటిషను దాఖలుచేసియున్నది. యీవిషయ మునుగురించి ఎవరికైన్నా ఆక్షేపణలున్న యెడల 28-11-63 తే ది న తెలుపుకొనవచ్చును.

—శేమిరెడ్డి రామరాఘవరెడ్డి, పిటిషనరు అడ్వకేటు.

విజయనగరం డి॥ ము॥ కోర్టులో

O.S. 119 of 61. E.P. 121 of 63

మహమ్మద్ వలీపాషా వగైరాలు మైనర్లు Next Friend నయ్యద్ మహబూబ్ —వాదులు-(డిక్రీహోల్డర్సు.)
బెహరా సుందరరావు వగైరాలు —ప్రతివాదులు-జె. (డెటర్సు.)

వేలంప్రకటన:- పై నెంబరు ప్రతివాది బెహరా సుందరరావు పై నెంబరు తనఖా డిక్రీ ష్యెడ్యూలు దాఖలా తనఖా స్థిరాస్తులు పై నెంబరు డిక్రీప్రకం వగైరాలు రాబట్టుటకు వాది (డి. హో.) వేలము కోరగా ప్యాక్షమేనేజా షరతులకులోబడి కోర్టువారియెదుట 16-12-1963 తేది పగలు $10\frac{1}{2}$ గంటల లగాయతు యీలము కాబడును.

వేలముకాబడు ఆస్తులువివరం:-

1-వప్రతి:- విజయనగరం కొత్త పేట పుత్తవార్డు గొ ల్ల వి ది లో రోడ్డుకు వుత్తర శ్రేణిన వున్నటువంటిన్ని బెహరా సుందర రావు ప్రతివాది (J. D. Rs.) కు స్వాధీన మైనటువంటిన్ని M.O. డోర్ 248/12/4 నెంబరు, Asst. నె. 8202/156 రు కలిగి నటువంటిన్ని [తూ-ప] 14X36 చ. అ. గల పెంకుటిలుల్లు అందుల నివేశనం.

2-వప్రతి:- డిటో శ్రేణిని వున్నటువంటిన్ని [తూ-ప] 7X14 చ. గ. కొల్తలు గల పెంకుటిల్లు. అందుల నివేశనము మిగతా హంశములు వా దు లు అడ్వకేటు గారి ఆఫీసులో తెలుసుకోవలయును.

సదరు రెండు వ్య తు ల కు Upset Price Fixed Rs. 2000/-

—జి రెడ్డి - అడ్వకేటు.

ఏలూరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

E. P. No. 320 of 1963.
Sc. No. 211 of 1962 E. Sc. File

శ్రీ కాకిపల్లి సుబ్బారావు —వాది.
శ్రీ గారపాటి కృష్ణయ్య వగైరాలు —ప్రతివాదులు.

యీ దిగువ తెలిపిన ప్రతివాదులు తా॥ ఆస్తి యీ డిక్రీ బాకీక్రింద 9-12-63 తేది పగలు 11 గంటలు లగాయతు యీలము వేయబడును. ఆస్తివివరము:-

పశ్చిమ గోదావరిజిల్లా, చింతలపూడి తాలూకా, ధర్మాజీగూడెం గ్రామం తా॥
R. S. నెం. 627 రు, యె 9-58 సెంట్లు.
„ „ నెం. 628 రు, యె 4-06 సెంట్లు.

శిస్తుపతిగావున్న యె 13-64 ట్లులో పడమరవైపుయె 8-61 ట్లు మెరకబావతు భూమికి హద్దులు:- [తూ] గారపాటి శరభయ్య తా॥ యీ నెంబరులోని భూమి [ద] రామచంద్రపురం పొలిమేర [ప] రొడ్డా పిరయ్య తా॥ భూమి కొంతవరకున్నూ - వలపపల్లి పొలిమేర కొంతవరకున్ను [వు] కొ మ్మి న భ్రాహ్మయ్య - చిన్నం గంగులు వగైరాల భూములు. యీ హద్దుల మధ్య యె 8-61 ట్లు ప్రతివాదులకు పూర్తిహక్కు శిస్తు రూ. 32/- లు. లావాదేవీలు ఏమీలేవు.

వాదికిమ్మతు రూ. 4000/- లు.
సర్కారుపాటు రూ. 16,500/- లు.

—బులుసు జగన్నాధం, అడ్వకేటు.

జయపూర్ సోషలిజం

(4వ పేజీ కొరవ)

జరుగుతున్నాయనే విధంగా వీరు పనిచేయగలుగుతున్నారు. నెహ్రూ మానసికంగా మా ర్క్సి స్టు సూత్రాల నమ్ముతున్నాడు. ఆచరణలో అవరోధాలు వచ్చినప్పుడు పూ గి న లా డు తుం టా డు. ఆ విధంగా నెహ్రూ వూగిసలాటకూడా మీనన్ వర్గానికి తోడ్పడుతూంది. భారత దేశంలో సోషలిజం అనివార్యమని, అంటే ఆస్తులను ప్రభుత్వపరం చెయ్యకతప్పదని, ఇదే అభివృద్ధి కా ర్య క్ర మ మ ని వారు నమ్ముతున్నారు. యీ కార్యక్రమానికి ఏ ఎత్తుగడలు అవసరమైతే అవి వుపయోగించను సంసిద్ధమవుతున్నారు. ఈ క్ర మం లో కమ్యూనిస్టుపార్టీ వారికి అండగా వుంటుందని భావిస్తున్నారు. జయపూరులో మాట్లాడుతూ శ్రీ నెహ్రూ "దేశంలో సోషలిజం కావాలనే పార్టీలు చాలావున్నాయి. కాని అవి నిజంగా సోషలిజం తెలియని పార్టీలు. కొన్నిమాత్రం నిజంగా సోషలిజానికి కృషి చేస్తున్నాయి. అవి కాంగ్రెసులో చేంతే బాగుంటుంది. లేక వాటితో ఏదో పద్ధతిలో కలిసి పనిచెయ్యటానికి నాకు అభ్యంతరం లేదు" అన్నారు. అంటే సోషలిజంపేరుతో కమ్యూనిస్టు పా ర్టీ తో కలిసి పనిచెయ్యటానికి వారికి అభ్యంతరం లేదని అభిజ్ఞుల అభిప్రాయం. చైనాదురాక్రమణ లేకుంటే, కమ్యూనిస్టుపార్టీ కోరుతున్న "జాతీయ ఐక్య సంఘటన" పేరుతో కాం గ్రె సు లో కమ్యూనిస్టులు జొరబడటం పూర్తి అయి వుండేదనికూడా అభిజ్ఞులు భావిస్తున్నారు.

అభివృద్ధికాముకులమని చె ప్పు కు నే వర్గముయొక్క సంబంధాలన్నీ ప్రధానంగా కమ్యూనిస్టు పార్టీతోనే వున్నాయని, యీ గ్రూపులవరసుచేసేవనులుచూస్తే ఈవర్గం తన రాజకీయ స్వార్ధానికి ఎట్టిపనికయినా సిద్ధమేననికూడా తెలుస్తూంది. కమ్యూనిస్టు దేశాలతో వ్యాపారంచేయను కమ్యూనిస్టులను, యీవర్గ కాంగ్రెసువాదులను కలిపి జాయింటు వ్యాపారములు చె య్య డ ం, అందులో వచ్చే లక్షలాది లాభాలను రాజకీయకుట్రలకు ఖర్చుపెట్టడం, యీ ప్రయత్నాలలోనే సురాజుద్దీన్ కంపెనీలాంటివి వెలిశాయని చెప్పబడుతూంది. పం జా బు ముఖ్యమంత్రి కైరాన్‌పై వచ్చిన ఆరోపణలపై చర్య తీసుకోకుండా చూడగలమని మీనన్‌వర్గం ఆయనను తమవైపుకు తిప్పుకున్నారని, ఈకారణంవల్లనేకమ్యూనిస్టులు మీనన్‌వర్గం పంజాబు వ్యవహారములలో మౌ నం వ హిం చా ర ని అం టా రు. అ దే వి ధ ం గా రా జ స్థా న్ లో కాంగ్రెసుప్రభుత్వం ఒక్కఓటు మెజారిటీతో బ్రతుకుతూంది. కాంగ్రెసులో ము ఠా ల వలన ఏ యిద్దరు కాంగ్రెసు స భ్యు లు అసెంబ్లీకి హాజరుకాకపోయినా మ ం త్రి వర్గం పడిపోతుంది. ఈ ప్రమాదమునుండి రాజస్థాన్ ముఖ్యమంత్రి సుఖాడియాను రక్షించను మీనన్‌వర్గం కమ్యూనిస్టుల సహకారం కాంగ్రెసుకు ఇప్పిస్తూన్నదని; కే ర ళ లో కమ్యూనిస్టు వ్యతిరేకులయిన శంకర్, చకో వర్గాన్ని పడగొట్టను అవసరమైన అల్లరికి కమ్యూనిస్టుల సహకారమును నేటి కేరళకాంగ్రెసు అధ్యక్షుడయిన గోవిందనాయకర్‌కు లభిం చేట్లు కృష్ణ మీనన్ ఏర్పాటుచేశాడని, ఇదేరకమైన తెరవెనుక నాటకాలు అన్ని రాష్ట్రాలలోనూ జరుగుతున్నాయని అభిజ్ఞులఅభిప్రాయాలు.

నెహ్రూ వర్గమని చెప్పుకుంటూ,నెహ్రూ ఆదర్శవాదం చాటున స్పష్టమైన రాజకీయ విధానం (సోషలిజం పేరుతో కమ్యూనిస్టు నియంతృత్వంలాంటిది), అంటే వుత్పత్తి పరికరాలను, ఆస్తులను ప్రభుత్వపరంచేసి, అవిధంగా నేడు అమలులోనున్న నామ మాత్ర ప్రజాస్వామ్యాన్నికూడా రద్దుచేసి, దేశాన్ని రష్యా శిబిరంలోచేర్చివెయ్యను మీనన్‌వర్గం చా లా తీ వ్ర ం గా కృషి చేస్తూంది. కాంగ్రెసుకు పట్టిన యీ దుర్గతిని ఎదుర్కొని కాంగ్రెసును సరిఅయిన ప్రజాస్వామ్య పునాదులపై నిలబెట్టను పని చేసే సుసంఘటితవర్గం కాం గ్రె సు లో లేదేమో ననిపిస్తూంది. వ్యక్తిగత, ముఠా అధికారములను, ఆయా రాష్ట్రాలలో అధికారం తమన్వంత జా గి ర్లు చేసుకొనను ప్రయత్నిస్తున్న పాటిల్, అతుల్యఘోష్, దేశాయ్, గుప్తా వగైరానుములు కేవలం రాజకీయ అవకాశవాదులు, జూదరులు అనిపిస్తున్నారు. ఎందుకంటే వీరి గు త్తా ధి కారానికి అడ్డం వస్తుందనుకుంటే నెహ్రూను ఎదిరిస్తామంటారు. వీరి ప ద వు ల కు ప్ర మా ద ం లేదనుకున్నప్పుడు నెహ్రూ జిందాబాద్ అంటుంటారు. అంతకుమినహా వీరికి స్పష్టమైన కార్యక్రమంలేదు. కావుననే జయపూర్‌లో యీ వర్గం ఏమీచేయలేకపోయింది. నెహ్రూ వర్గం అనుకునేవారు వీరిని ఒ క వై పు అదుపులోపెట్టుతూ రెండవవైపు వీరి రా జ కీ య ప్రతిఘటన లేకుండా చూస్తున్నారు.

కావున కాంగ్రెసు పాలసీలకు కాంగ్రెసులో ప్రతిఘటనఅంటూ వుండదేమోనని పిస్తుంది. నెహ్రూవయసు పండిపోతుందని, ఆయన త్వరలో అ దృ శ్య మ వు తా డ ని, అప్పుడు అధికారం మాదంటే మాదని మీనన్, పాటిల్ వర్గాలు వూహిస్తున్నాయి. పరిస్థితులు ఇలాగే సాగితే కాంగ్రెసులో కృష్ణమీనన్ వర్గం బలపడక త ప్ప దు. అంతేకాకుండా అభివృద్ధికర కార్యక్రమాల పేరుతో, ప్రజాస్వామ్యంపైనా, మిక్సెడ్ ఎకానమీపైనా అసంతృప్తిని రేకెత్తించే ప్రయత్నాలు జరుగుతాయి. దేశంలో కను పించే ప్రతి అసంతృప్తికి కారణం కాంగ్రెసులో అభివృద్ధి నిరోధకుల వర్గమని, సోషలిజం రాలేదు కావున ఈ కష్టాలు వంటి విస్తున్నాయనే భ్రమలను పురికొల్పుతారు. ఇట్టి కృత్రిమ వాతావరణాన్ని ఎ దిరి స్తే ఎక్కడ అభివృద్ధి నిరోధకులు అనిఅంటారో నని, కాంగ్రెసులో అధిక సంఖ్యాకులు పార్టీ మీటింగులలో ప్ర తి దా ని కీ తల వూపుతూ, ప్ర యి వే టు గా గొణుగు తుంటారు. దీనివలన జరిగే ప్రయోజనం ఏమీ వుండకపోగా, అంతాకలసి దేశాన్ని క్రమేపీ ఒక నియంతృత్వానికి బలిచెయ్యను సోపానాలు వేస్తున్నారా అనిపిస్తూంది. దీనికి పునాదులు జయపూరులో పడ్డాయి. భువనేశ్వర్‌లో ఒకరూపం ధరించనున్నాయంటే అతిశయోక్తి కాదు.

ఎన్. జి. ఓ లు

(4 వ పేజీ కొరవ)

సర్వీసు కమిషనుకు కట్టుకో అనేసరికల్లా బిడ్డ దిగాలు పడిపోయాడు. బాకు తాలి వేసింది. ఫలితం రెండు కన్నీటిచుక్కలే. జీవిత సర్వస్వం వుద్యోగంమీద కేంద్రీకరించి రెక్కలాడించుకొనే యన్. జి. ఓ తన బిడ్డను వున్నత చదువుకు పం ప లే క పోయాడు. పదిఎకరముల భూమిగలరైతు తన బిడ్డను విదేశాలకుకూడా పంపిస్తున్నాడు. వ్యాపారస్తుడు, అంగడి బంకు పెట్టుకొని జీ వి ం చే వా డు కూ డ తనబిడ్డలు డాక్టర్లో, యింజనీర్లో కావలెనని కలలుకొని, ఆశయాల్ని నెరవేర్చుకోగలుగుచున్నాడు. మధ్యాహ్నం పది మంటలు టంగు టంగు మనగానే, వుడికీ వుడకని నాల్గుమెతుకులు పొట్టలోవేసుకొని, యిల్లు వసి, వాకిలివసి, తుదకు భా ర్యా బి డ్డ ల ఆరోగ్యమనక, చమటలు కార్చుకొంటూ భయభక్తులతో ఆఫీసుకు వెళ్ళి వుద్యోగం చేసే యన్. జి. ఓ. తన ఆ శ యా ల్ని చంపుకొని, తన బిడ్డల భావి జీవితాన్ని చేతులారా త్రుంచివేస్తున్నాడు. ఈ సమస్య తీరడానికి, నేడు ఆక్రందనం చేస్తున్న భత్యం పదిరూపాయలు సరిపోతుందా?

తనబిడ్డలు ఆరోగ్యవంతులుగా, గుణవంతులుగా వుండాలని, వున్నత విద్యను అభ్యసించి గౌరవ ప్రదమైన జీవితాన్ని గడపాలని ప్రతిజీవి ఆశిస్తాడు.అందుకు ఆరాటపడుతాడు. బిడ్డలు మంచి పరిస్థితిలోవస్తే తనబాధ్యత నెరవేరుతుందని సంతోషపడుతాడు. అదే మానవుడు కోరుకునేది. యన్. జి. ఓ. కూడ మానవుడే. వారి ఆశయం కూడా అదే. ఆ ఆశయం నెరవేరడానికి పదిరూపాయలు భత్యం పెంచితే సరిపోతుందా? సరిపోదు. మరేంచెయ్యాలి? ఎన్. జి. ఓ.లకు, వాళ్ళ బిడ్డలకు వుచిత వైద్య విద్యా సహాయం నిరాటంకంగా చేస్తే వాళ్ల జీవిత సమస్యను చాలవరకు పరిష్కరించినట్లవుతుంది.

ఉచిత వైద్యసహాయం

ప్రతితాలూకా హె డ్ క్వా ర్ట ర్సు లో సర్కారు వైద్యశాలవుంది. గవర్నమెంటు డాక్టరున్నాడు. అతనికి పర్మినెంటుఫండు క్రింద కొంతడబ్బు సర్కారువారుమంజూరు చెయ్యాలి. ఎన్. జి. ఓ. లు వైద్యసలహాకు అ త న్ని సంప్రదిస్తారు. ఉదాహరణం- భార్య గర్భవతి అనుకోండి. అమెరికా వంటిదేశ వైద్యశాలలలో అన్నివసతులు వుంటాయి. తాలూకా స ర్కా రు డాక్టరు, గర్భవతిని అచ్చటకుపంపితే, ప్రసవమైన పిమ్మట వైద్యశాలవారు బిల్లును తాలూకా డాక్టరుకు పంపుతారు. డాక్టరు డ బ్బు ను పర్మినెంటుఫండునుండి తీసుకొని, చెల్లించి తర్వాత భ ర్తీ చే సు కో వ చ్చు ను. ఈవిధంగా జిల్లాలోని జబ్బులకు త గి న అ ను భ వ స్తు లు (Specialists) గల డాక్టర్లవద్దకు యన్. జి. ఓ. లను పంపి, తదుపరి బిల్లులను తెప్పించుకొని, అందుకై జరుగు ఉత్తర ప్రత్యుత్తరాలు సంతయును తాలూకా డాక్టర్లు నిర్వహించిన, యన్. జి. ఓ.లకు నిజంగా వైద్యసహాయంలో న్యాయం చేకూర్చినట్లవుతుంది.

వుచిత విద్యాసహాయం

యన్. జి. ఓ. తన జీతంలో బిడ్డలను యింజనీరింగుకో, మెడికల్, అగ్రికల్చరల్ కోర్సులకో పంపించలేడనే సంగతి లోకవిదితమే. కాని నౌకరియే తన సర్వస్వమని, ఫ్యాక్టరీలలోవలె బోనసులు యితర సౌకర్యాలు లే కు ం డా వుద్యోగంచేసే యన్. జి. ఓ. బిడ్డలకు వుచిత వు న్న త విద్యనివ్వడం అక్రమమవుతుందా? రిటైరయిన వుద్యోగుల బిడ్డలకు తప్పనిసరిగా ఆయా డిపార్టుమెంట్లలో పి లి చి ఉద్యోగాలు యిచ్చిన రోజులులేవా? ఉద్యోగాలు తప్పనిసరిగా వాళ్లబిడ్డలకు యివ్వమని అడగడంలేదు. కాని కనీసం వుచితవిద్యను లభింపజేయమనడం యన్. జి. ఓ. లకు అత్యాశ కానేరదు. ఏకోర్సుకువెళ్ళినా, ఏ చదువుచదివినా యన్.జి.ఓ.బిడ్డలకు జీతం లేదని యేర్పాటుచేస్తే ని జ ం గా విద్యా సమస్యను పరిష్కరించినట్లవుతుంది.

ఏనాడు వుచిత వైద్యవిద్యాసహాయం లభిస్తుందో ఆ ది న ం యన్. జి. ఓ. ల సమస్య చాలవరకు తీరినట్లవుతుంది. కాని భత్యం పదిరూపాయలు కాదుగదా నూరు రూపాయలు నెలకు అదనంచేసినా, వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్న యీ రోజుల్లో యన్. జి. ఓ. ల స మ స్య ను యేమాత్రము పరిష్కరించినట్లు కా ద ని ఘంటాపథంగా చెప్పవలసివస్తుంది.

వారం...వారం

(3వ పేజీ కొరవ)

శక్తిని పెంచడానికి దోహదమిచ్చే విధంగా ప్రవర్తిస్తే, అందరు ఆనందిస్తారు.

నెహ్రూ 74 ఏండ్ల యు వ కు డు గా పరిణమించినాడు. భగవంతుడు ఈ మహానా య కు నికి ఆయురారోగ్యైశ్వర్యాలను ఇనుమిక్కిలిగా ప్రసాదించుగాక! ఈరోజు లగాయతు ఈయన ఆధ్వర్యాన జరగబోయే దేశీయ, అంతర్జాతీయ కార్యక్రమం చరిత్రాత్మకం కానున్నది. ఈయన ముకుటంలేని చక్రవర్తి కాదు గనక, తాను ప్రతిపాదించిన ప్రజాస్వామిక సోషలిజానికి బాహాటంగా ఎదురైన గొప్ప సవాలును అందు కుని, జయప్రదంగా పురోగమించవలసి యున్నది. ఇది తేలికయైన ప ని గా దు. కాకున్నా కాలపురుషుడు అనుకూలించగా, పట్టు - విడుపులుగల చిత్తవృత్తి కలిసిరాగా, ఈయన ఏదోవిధాన తన సంకల్పానికి రూపు దిద్దగలడు.

గాంధివలె గురుతుల్యుడుగాడు; తన తండ్రివలె మహా పండితుడుగాడు; పటేల్ వంటి దక్షుడుగాడు; ఇవన్నీ కాకున్నప్పటికీ నెహ్రూ మనకీసమయంలో తగినటువంటి నాయకుడైనాడు. మమ్మల్నడిగితే ఆ లక్షణాలేవీ ఈయనకు లేవు గనకనే ఈయన మనకు సరియైననాయకుడైనాడు- ఈ సమయానికి కావలసిన మార్గదర్శకుడైనాడు.

గాంధివంటివాడు అధికారం దాపురు రాడు. మహాపండితుడు ప్రపంచాన్ని లక్ష్య పెట్టడు. దక్షుడైనవాడు నియంత కావడానికి ఎంతోకాలం పట్టదు. ఇవేవీ తాను కాడుగనకనే, గగనవిహారి లాల్ మెహతా అన్నట్లు డిక్టేటర్ చలాయించడానికి అవకాశాలున్నా, వాటిని విసర్జించి డెమొక్రాట్ గానే నెహ్రూ వుండిపోయినాడు. అందువలన, నెహ్రూ పొరపాటులన్నిటినీ విరివిగా మనం వ రి శీ లి ం చ డ ం సహజము, న్యాయము అయినప్పటికీ అది వ్యక్తి ఆరాధనగా మారకుండా జాగ్రత్త పడవలెనని ఆయన (మెహతా) హెచ్చరికచేసినాడు.

తన జన్మదినం పెద్ద ఉత్సవంగా జరగడం నెహ్రూ కిష్టంవుండదు. డెమొక్రటిక్ తత్వంగల వాడెవడూ అట్టి వుత్సవాలను, వూరేగింపులను హర్షించడు. కాని ఒకవ్యక్తి ఒక జాతీయ శక్తిగా పరిణమించిన రోజున ఆయనగుణగణాలను పేర్కొని ఆయన గావించిన ఘనకార్యాలను ప్రస్తుతించక మానరు. కాని, కవులను-గాయకులను భూరాళంగా భట్రాజుల బాపతుగా ఇటువంటి సందర్భాలలో వదలివేయడం వల్ల, మనం గౌరవింప దలచిన మహామన్యునికే కొంత లేనిపోని అవస్థ సంప్రాప్తంకావచ్చును. చిన్నపిల్లల సంరంభంతో ప్రజాస్వామిక వేత్తల జన్మదినోత్సవాలను కల్పడంమంచిదిగాదనికూడా ప్రపంచంలో కొందరు ప్రాజ్ఞులంటారు. ఐనా, ఈ చర్చలన్నీ మనకప్రస్తుతం.

వందిమాగధులద్వారా తన కీర్తిచంద్రికలు దశదిశల వ్యాపించవలెననే ఉబలాటం నె హ్రూ కు లే దు. పసిపిల్లలు, చిన్నలు, పెద్దలు అంతా తన్నే అందరికంటె మిన్నగా స్మరించవలెననే భావం ఆయనకులేదు. అందువలన మన ప్రజాస్వామిక నాయకుడు నియంత కానేకాడు. కావుననే, మేమన్నట్లుగా పై చర్చలన్నీ అప్రస్తుతం.

సంవత్సరంక్రితం ఏదోఒక సందర్భములో, గాంధి ననుసరించి గట్టి నిర్ణయాలను తీసుకోరాదా అని పత్రికలవారడిగితే 'గాంధి సార్వభౌముడు (King - Emperor) నేనొక దీనప్రజాస్వామికుడను (poor democrat)' అని చలోక్తిగా నెహ్రూ అన్నాడు.

చలోక్తిగా అన్నా, అది అ క్ష రా లా నిజం.

మూడు దశాబ్దాలక్రితం పేరులేకుండా ఒకవ్యాసం 'మా డ ర న్ రి వ్యూ' లో పడింది. రచయిత ఆత్మవిమర్శనం చేసుకున్నాడు. ముక్కుమీద కోపం, చికాకు, అదర్శాలకై పరుగులాట, అసహనంగల తాను ఎ టు వ ం టి ప్రజాస్వామికవాది, ప్రజాస్వామిక వర్తనుడు కాగలడో అనే సంశయాన్ని వెలిబుచ్చినాడు.

కాని, అట్టిసంశయం పటాపంచలైనది. ఈ ప్రపంచంలో, ముఖ్యంగా ఆగ్నేయాసియాలో, ప్రజాస్వామికాన్ని చెక్కుచెదరకుండా నిల్పిన అగ్రేసరుడు, మాన్యుడు, పూజనీయుడు ఎవరయ్యా అంటే నెహ్రూ అని చెప్పకతప్పదు.

——

సరోజాదేవికి రాతిదెబ్బ!

షూటింగులో గురితప్పిన ఫలితం

సరోజాదేవి తమిళమార్కెట్‌లో బాగా స్థిరపడిపోయి, క్రమేణా హిందీరంగం లోకికూడా ప్రవేశించింది. ప్రస్తుతం బొంబాయిలో షూటింగ్ జరుగుతున్న ఒక హిందీచిత్రంలో నటిస్తోంది. ఆ చిత్రం తాలూకు ఔట్‌డోర్ షూటింగు పూనా దగ్గర ఒక గ్రామంలో జరుగుతోంది. ఈ ఔట్‌డోర్ షూటింగుకుగాను ఆమె ఆగ్రామం వెళ్ళింది.

ఆ చిత్రంలో ఆమె ఒక పల్లెటూరిపిల్ల వేషం వేస్తోంది. కడవ చంకనబెట్టుకొని, కాలువకువెళ్ళి నీళ్ళు తెస్తుంటుంది. ఏ అల్లరి పిల్లవాడో, ఆమె కుండకు గురిచూచి రాయి విసురుతాడు. కుండకు చిల్లిపడి, నీళ్ళు కారిపోతాయి. ఈ దృశ్యాన్ని అరోజు చిత్రీకరించాల్సివుంది. షాట్‌లోకి సరోజాదేవి వెళ్ళింది. కడవ చంకనబెట్టుకొని నడిచి వస్తోంది. అసిస్టెంటుడైరెక్టరు ఆ కుండను గురిచూచి రాయి విసిరివేశాడు. కాని, గురితప్పి ఆ రాయి సరోజాదేవి నుదుటికి తగిలింది. రాయి తగలటమేతడవుగా, నుదుటినుంచి రక్తం స్రవించసాగింది. వెంటనే ఆమెకు స్పృహ తప్పిపోయింది. నిర్మాణబృందమంతా హడలెత్తిపోయింది. అక్కడామెకు ప్రథమచికిత్సచేసి, పూనాలోని ఆసుపత్రికి తీసుకవెళ్ళి చికిత్స చేయించి కట్టుకట్టారు. అప్పటికి షూటింగ్ షెడ్యూలు క్యాన్సిల్‌చేసి, ఆమె బొంబాయి వెళ్ళిపోయింది. బొంబాయినుంచి విమానములో మద్రాసుకు వచ్చింది సరోజాదేవి.

ఇక్కడకు రాగానే, ఆమెడాక్టరువద్ద పరీక్షించి 15 రోజులు విశ్రాంతి తీసుకోవాలని సలహాయిద్దారు. అలాగే ఆమె ఉన్న కార్యక్రమాన్నంతా రద్దుచేసుకొని విశ్రాంతి తీసుకుంటోంది. ఈవార్త విన గానే మద్రాసులోని నిర్మాతలు, ఆమె శ్రేయోభిలాషులు ఎడతెరిపి లేకుండా ఆమెను పరామర్శిస్తున్నారు.

ఈగాయంనుంచి కోలుకోగానే, తిరుపతివెళ్ళి వెంకటేశ్వరస్వామిని దర్శించుకవస్తానని మ్రొక్కుకున్నదామె!

ప్రకాష్‌స్టుడియోపునఃప్రారంభం

టి. వరలక్ష్మి, కోవెలమూడి ప్రకాశరావులు కలసి నెలకొల్పిన ప్రకాష్ స్టుడియోస్ యిటీవల కొంతకాలంగా మూతపడింది. ఎంతో ఆదర్శప్రాయంగా స్టుడియోను నిర్వహించాలనుకున్న ప్రకాశరావు

> మా మద్రాసు సినీవిలేఖరి
>
> 'శారద'

స్టుడియో నిర్వహణలో అనేక అవకతవకలు చేశారు. స్టుడియోను స్థాపించిన తర్వాత ఆయన నిర్మించిన చిత్రాలుకూడా అంతగా ఆర్థిక విజయాన్ని సాధించలేకపోవటంతో, ఆయన ఆర్థిక చిక్కుల్లో పడ్డారు. ఫలితంగా స్టుడియో తలుపులకు మూతలు పడ్డాయి.

కొన్నాళ్ళు గడిచిన తర్వాత ఆస్టుడియోలోని సౌండ్ డిపార్టుమెంట్‌ను శ్రీనివాస రాఘవన్ తీసుకుని నిర్వహించారు. అదేదో తాత్కాలికమైన ఏర్పాటేగాని శాశ్వతం గాదు. ఆర్థిక యిబ్బందుల్లోంచి బయటపడి, స్టుడియోను ఎలాగైనా నిర్వహించాలని ప్రకాశరావు ప్రయత్నిస్తూనే వున్నారు. ఆయన ప్రయత్నాలు యిప్పటికి ఫలించినవి. ఈ వారంలోనే ఆయన మేనేజిమెంట్‌లో స్టుడియో తెరవబడింది. అభ్యుదయ భావాలు గల ప్రకాశరావు, ఈసారైనా స్టుడియోను సక్రమంగా నిర్వహించి ఉత్తమ చిత్రాలను నిర్మిస్తారని ఆశిద్దాం.

తాపీ చాణుక్య తొలి జానపద చిత్రం

తాపీ చాణుక్య యింతవరకూ సాంఘిక చిత్రాలకే దర్శకుడుగా పనిచేశారు. కాని, తొలిరోజుల్లో, ఆయన సహాయదర్శకుడుగా పనిచేసిన చిత్రాలన్నీ జానపద చిత్రాలే! ఆనాటి అనుభవం ఆయనకిప్పుడుపయోగిస్తోంది. తాజుద్దీన్ బాబ్జాప్రొడక్షన్సువారు 'గుణశీలునికథ' అనే జానపద చిత్రాన్ని వాహినీ స్టుడియోలో చాణుక్య దర్శకత్వాన నిర్మిస్తున్నారు. కాంతారావు, కృష్ణకుమారి, రాజనాల మొదలైనవారు నటిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చకచకా సాగుతోంది.

పోటీ శకుంతల

తెలుగు నిర్మాతలకు పురాణగాథలమీద మనసు లగ్నమైంది. 'లవకుశ' 'నర్తనశాల' చిత్రాలు విజయవంతమవటం వారికి మరీఉత్సాహాన్ని చేకూర్చింది. పురాణాలన్నీ తిరగవేసినా, వాటికి సబ్జక్టు దొరక్క, ఒకే కథకు పోటీలు పడటంకూడా ప్రారంభించారు. ఈ పోటీల్లో 'శకుంతల' కూడా చిక్కిపోయింది. 'శకుంతల' చిత్రాన్ని నిర్మించటానికి బి. వి. సుబ్బారావు స్క్రిప్టు పనిని పూర్తిచేశారట, 'లవకుశ' నిర్మాత శంకరరెడ్డికూడా 'శకుంతల' చిత్రాన్నే

—తరువాయి 10-వ పేజీలో



జగపతివారి మూడవచిత్రంలో కేలంగి–గిరిజ

ఆంధ్రరాజధానిలో రెండు చిత్రనిర్మాణ సంస్థలు

నవరత్న చిత్రానికి అమంచర్ల దర్శకత్వం

(మా హైదరాబాదు విలేఖరి)

ఆంధ్ర రాజధాని నగరంలో విజయదశమి – దీపావళి మధ్య మండలం రోజుల లోను రెండు కొత్త ఫిలిం నిర్మాణసంస్థలు వెలిశాయి. విజయదశమినాడు ఆదినారాయణా ప్రొడక్షన్సు, గత 7 తేదిన నవరత్న ఫిలింసుకు ప్రారంభోత్సవాలు వేడుకగా జరిగాయి. ఈ రెండు సంస్థలకు కథకుడు శ్రీ కె. వేణుగోపాల్‌గారేనట. నవరత్నవారికి శ్రీ అమంచర్ల శేషగిరిరావు డైరెక్టరుగా వుంటారట. వారి తొలిచిత్రానికి యింకా నామకరణం జరక్కపోయినా, నాయకీ నాయకులుగా జమున, యన్. టి. రామారావుగారలు బుక్ అయ్యారనీ, యితర యూనిట్లుగా పెరుమాళ్ళు, శారద, సూర్యకాంతం, బాలయ్యగారలు బుక్ అయ్యారనీ ప్రారంభోత్సవసభలోనే ప్రకటించారు. "నవరత్న" ఫిలింసు ప్రారంభోత్సవాన్ని స్పీకర్ బి. వి. సుబ్బారెడ్డిగారు జరిపారు. ఆనాటి సభకు డిప్యూటీ

—తరువాయి 10 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

ఆర్. రాజగోపాల్, సర్వేపల్లి.

ప్ర: ఎన్. వి. టి. సంస్థ చిత్రం తీయుటకు సన్నాహాలు జరుపుతున్నదట. నిజమా?

జ: నిజమే! జనవరిలో ప్రారంభిస్తామంటున్నారు.

జి. నాగభూషణరావు, కావలి.

ప్ర: ఎన్. టి. రామారావు హైదరాబాద్ వెళ్ళుతారని వినికిడి. నిజమేనా?

జ: ఆయన వెళ్ళరు.

> **ప్రశ్నలను**
>
> ఈ క్రింది చిరునామాకే పంపాలి.
>
> "శారద"
>
> 69 లేక్‌వ్యూరోడ్, మాంబలం,
>
> మద్రాసు—33.

సి. రాజేశ్వరరావు, కావలి.

ప్ర: హరనాథ్, రాజశ్రీలను హిందీ నిర్మాతలు తీసుకున్నారట. నిజమేనా?

జ: నిజమే.

తంగిరాల హైమావతి, నెల్లూరు.

ప్ర: కృష్ణకుమారిని వరించిన అదృష్టం తనసోదరి జానకిని వరించలేదేం?

జ: దానినే అదృష్టమంటారు.

వి. సాయినాథ్, నెల్లూరు.

ప్ర: 'పెంచినప్రేమ' డబ్బింగ్ చిత్రమా?

జ: డబ్బింగ్‌చిత్రమే!

జి. బుజ్జమ్మ, కావులూరు.

ప్ర: ఇటీవల నాతో జమున మాట్లాడుతూ 'ఇక నేను తెలుగు పిక్చర్లకు పోను, హిందీచిత్రాలకే బుక్ అవుతా'నన్నది. కాని యిప్పుడామె తెలుగుచిత్రాలకే బుక్‌అగుటకు కారణం?

జ: జమున మీతో ఆమాట అన్నప్పుడు, ఆమెనే అడుగకపోయారా!

ఎస్. గౌస్‌బాషా, నాయుడుపేట.

ప్ర: ప్రతిచిత్రంలో రేలంగికి జతగా గిరిజనే బుక్‌చేస్తారు యెందువలన?

జ: ఇద్దరూ జోడుగా బ్రీగా నటిస్తారు కాబట్టి.

జి. వి. రాయుడు, గొట్టుగట్టు.

ప్ర: ఏ. నాగేశ్వరరావును అమెరికావారు ఆహ్వానించినట్లే, ఎన్. టి. రామారావును ఇంగ్లాండువారు ఆహ్వానించారట. యెంతవరకు నిజం?

జ: ఇక్కడి ప్రేక్షకులు పోటీపడ్డట్టుగా ఆ రెండుదేశాలుకూడా పోటీపడ్డాయని భ్రమిస్తున్నారా!

కె. కోటేశ్వరరావు, కావలి.

ప్ర: నటులకు నటనసేర్పేదర్శకుడే ఎందుకు నటించకూడదు?

జ: ప్రేక్షకులు చూడరట్టూ!

మహబూబ్‌బాషా, వాకాడు.

ప్ర: మద్రాసు వాహినీ స్టుడియో అంత

—తరువాయి 10 వ పేజీలో



మీరు చేసేదని వ్యవసాయ క్షేత్రములోనైనా, కర్మాగారములోనైనా, కార్యాలయములోనైనా—ఇదివరలో ఎన్నడూ పనిచేయనంతటి పట్టుదలతో పనిచేసి ఇదివరలోకంటె రెట్టింపు అంతకంటె ఎక్కువ ఉత్పత్తిని సాధించండి. మీరు కష్టించి పని చేసినట్లైతే దేశరక్షణ శక్తికి మరింత పటిష్ఠత చేకూరుతుందనే విషయాన్ని మరచిపోకండి.

ఇతోధికమైన ఉత్పత్తికి, పటిష్ఠమైన దేశరక్షణ శక్తికి



స్థిర నిశ్చయముతో పనిచేయండి

మీరు ప్రతి నిత్యమూ
నమ్మకంగావాడతగినది.

నేషనల్
కాఫీపొడి
వక్కపొడి

అన్ని షాపులలోను
లభించును.

* * *

నేషనల్
కాఫీవర్క్సు,
ట్రంకురోడ్డు—నెల్లూరు.

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

పసిరికలు -
- కామెర్లు
భయపడపనిలేదు
*
డాక్టరు సి. రామయ్యంగారు,
రంగనాయకుల పేట—నెల్లూరు.

విజయనగరం
సబార్డినేటు జడ్జికోర్టులో
O. S. 24 of 62 E. P. 6 of 63
మోగంటు కన్నాంబమ్మ—వాది (D Hr.)
గోపి కొండయ్య వగయిరాలు
—ప్రతివాదులు (J.D.S.)

పై నెంబరు తనఖా డిక్రీ వ ను ల రం రాలబ్బుటకు ప్రతివాదులు తాలూకా క్రింద వివరములుగల స్థిరాస్తులు వాది వేలం కోరగా వేలంమేరకు 16-12-63 తేదీకి వాయిదా అయివున్నదికాబట్టి ఆ రోజు ఉదయం 10½ గంటలకు పై కోర్టువారి ఎదుట హాజరై వదరాస్తులు వలయువారు వేలంపాట ప్రాక్లమేషను షరతులకులోబడి పాడుకొనవచ్చునని యిందుమూలముగా ప్రకటనచేయడమైనది. విజయనగరం కొత్తపేట వార్డువార్డు బ్లాకు - పేట కాపు వీధిలోవున్న 1 to 3 లాట్లు తనఖాఆస్తులు 1-వ ప్రతి: [తూ-ప-ద] 16 అ. [ఉ] 27 అ. [ఉ-ద-తూ] 69 అ. [ప] 107½ అ. కొలతలు Asst. No. 3437/5-93/1 గల ముందు దాబాయిల్లు తరువాత పడిపాకలు ఆ తరువాత పెంకుటిల్లు పెరటు నివేశనములు మరుగుదొడ్డి నూతిహక్కులతో సహా Upset price fixed రూ. 4000 లు. 2-వ ప్రతి: 1-వ ప్రతికి తూర్పుగావున్న [తూ-ప] 30 అ. [ఉ-ద] 89½ అ. Asst No. 3439/599 గల పెంకుటిల్లు పెరటు నివేశనం సర్కారుపాట రూ. 1000/- లు. 3-వ ప్రతి: 2-వ ప్రతి దక్షిణం భాగంకు తూర్పుగా వున్న [తూ-ప] 15½ అ. [ఉ-ద] 20 అ. Asst. No. 3436/597 గల కాళీస్థలం సర్కారుపాట రూ. 1000 లు. మిగతా ఆస్తుల విషయమున్నా వివరాలు వాది ప్లీడర్ కేటుగారి ఆఫీసులో పూర్తిగా చెప్పబడును.

—జి. రెడ్డి, వాదిఅడ్వొకేటు.

శివారెడ్డి పద్యాలు

శ్రీధర్ పెళ్ళి

శ్రీధరునిపెళ్ళి వైభవ
మా దర్జా ఠీవిచెప్ప వలవిగాదు బ్ర
హ్మాదులకైనన కవులకు
సాధారణమానవులకు సాధ్యమె పొగడన్.

మూర్ఖినాలు రెక్కముక్కాల్ల ప్రోగ్రాము
వైనుకోవ్వ తార్ల రంగిమాలు
నందులేదు తండ్రి వన్నాయిమేళాలు
చెన్నపురికి పెళ్ళివన్నగూర్చి.

బాలబుద్ధిశాలి చదువుకున్నమ్మాయి
కన్నె చేవసేవ వెన్నముద్ద
యేలుకోర స్వర్గమింతకంటె వేరు
లేదు అది వుకారు శ్రీధరయ్య.

సహకార సప్తాహం

సభలు పుత్సవాలు సప్తాహములుచేస్తె
కళ్ళనీళ్లుమడిస్తె కాపు వసులు
అమలుపరచలేరు ఆదరించాలేరు
అడిగెదిక్కు లేదు అంతె కోపం.

పి. సి. మందివారు ఏమేమొజెపుతారు
ఆర్. డి. యారు నివ్వ అయితెమాత్రం
ఎత్తుబడినదాన్ని యెవరబ్బతర మండి
లేవదీను దాని సేవజేయను.

శేరు బియ్యం

అన్నిగూడ ప్రియమె ఆహార ధాన్యాలు
ఎందుకానూ పీకె ఎజ్జగెడ్డు
మిర్చి చింతపండు మిర్యాలు ధనియాలు
అలివిగానిధరలు అడిగిచూడు.

వర్షగింజలుదప్ప వచ్చేఆదాయమ్ము
లేదు వేరె రైతుసోదరునకు
రైతు బాగుపడితె రాజ్యం సుభిక్షంర
ధరలు యింకకాస్త పెరగనీర.

పేదసాదకొరకు పెట్టారె రోక డి
పోలు వెంబ్కె లేకపోతె గలభ
చెడ్డపేరు ప్రజలు దీవాట్లు వెటతారు
గవర్నమెంటుజాస్తి గమ్మునుంటె.

జమీన్‌రైతులో బ్లాకు

రాయువరపు శంకరన్న! ఈ అమ్మాయి
బ్లాకు యేడనుంచి బట్టకొస్తి?
చీరె రవిక పులకితరు సందర్భించి
మురిసిపోయిన బాదు మూర్ఛబోయిన.

ఎల్లి సోదరా!

వట్టినిన్ను కేసుబెట్టింది కోపూరు
పోలీసోరు తెలిసి పోలుమూల
నిందితుణ్ణిజేసి నిన్ను శిక్షించింది
మున్నసూబుకోర్టు, వన్నుదిడిలె!

కృతజ్ఞత

జర్నలిస్టులార జగతికి వన్నె వ
త్యాన్నిబాటు అన్నదమ్ములార
మిత్రులార నేను మీకు కాకివర్ష
అంపలోకి ముఖర ఆటవెలది.

టి. బి. అస్పత్రి

టి. బి. ఆసుపత్రి వైభోగమెన్నంగ
వశమూగాదు యెంతవానికైన
మటను ఈవినింగు మార్నింగు హంబారు
మధ్యమధ్య మిల్కు మందిమైటు.

రేకాల రమాదేవి

జగతిమూర్తమయ్య వంపితె శివలేఖ
కాదనేదిలేదు దేమగాడు
రాపలంపెటాప రాత్రిళ్ల ఆర్. వి. వి.
వించుచిన్న తృప్తిబొందవాస్తే.

అధికారి ఏమైనట్లు?

(4 వ పేజీ తరువాయి)

గారు శ్రీ వెంకట సుబ్బయ్య 30 తేదీ రాత్రి భోజనం, టిప్ సందితో బయలుదేరదాన్ని తాను చూచినట్లు చెప్పారని; శ్రీ వెంకట సుబ్బయ్యవద్ద వుండిన జవాను మాత్రం ఆయన షరాయి తొడుక్కొని రిక్షాలో స్టేషనుకు చేరినట్లు, వెయిటింగ్ రూములో వుండగాగూడా తాముచూచినట్లు ఒకసారి; వారు రూంనుండి బయలుదేరిన తర్వాత తనసైకిల్‌కు లైటు లేనందున తనను వారు ఇంటికి వెళ్లమన్నారని, తాను పోయానని మరొకసారి చెప్పాడని; రూము తాళాలు ఆ ప్యూనువద్దనే వుండినవని, రూములో శ్రీ వెంకట సుబ్బయ్యగారి పడక పరిచే వుండినదని, కాన్ఫిడెన్షియల్ బాక్సు తెరచి వుండినదని, వారు వుపయోగించే బూట్ గూడా రూములోనే వుండినదని కాకినాడకు పోయివుండిన శ్రీ వెంకట సుబ్బయ్య గారి బంధువులు చెప్తున్నారు.

శ్రీ వెంకటసుబ్బయ్య ఆచూకీ ఎచ్చటా తెలియకపోవడం; వారు మంచి ఆరోగ్యవంతులుగావుంటూ, మతిస్థిమితం గలిగి, గృహచ్ఛిద్రాలేమీ లేకుండావున్న కారణంగా వారు చెప్పకుండా ఎచ్చటకైనా వెళ్లిపోయే ప్రశ్నేలేదని; వారు అవిధంగా పోయేవారైతే తన అక్టోబరువేతనాన్ని మనియార్డరు ద్వారా కావలికిపంపమని ఆదేశించివుండరని (రూ 200 ల మనియార్డరు తర్వాత కావలికిచేరిందట); అందువల్ల వారిపట్ల ఏదైనా అత్యాచారం జరిగివుంటుందా అని వారిబంధువర్గం అనుమానిస్తూ, ఆందోళన చెందుతున్నది. శ్రీ వెంకటసుబ్బయ్యగారి వద్దవుండిన జవాను పరస్పర విరుద్ధంగా చెప్పడం వారి అనుమానాన్ని బలపరుస్తున్నట్లున్నది. అంతేగాక కాకినాడ సముద్రతీరాన ఆ సమయంలోనే ఒకమనిషి మృతదేహం ఒడ్డుకు కొట్టుకొనివచ్చిందని, అది చర్మము మాంసముగూడాలేక కేవలం అస్థిపంజరంగా వుండినదని, ఆ శవాన్ని గూర్చి అచ్చటి పట్టువారుయిచ్చిన దహారా దాదాపు శ్రీ వెంకటసుబ్బయ్యకు వర్తిస్తుందా అనే సందేహం కలిగేట్లువుండినదని, వారిబంధువులు ఆ అస్థిపంజరాన్ని పోలీసుకు అప్పగించారని, పోలీస్ దానిని వైద్యపరీక్షకుపంపిందిని తెలుస్తున్నది.

శ్రీ వెంకటసుబ్బయ్య నటీపుడనే ఆళ వారి బంధువులలో కనుపించడంలేదు. కాని వారు అత్యాచారానికి గురికావలసిన కారణాలేమైనా వున్నవా అను విషయాన్ని వారు వూహించలేకున్నారు. వారు నీతి నిజాయితీపరుడైన అధికారిఅని, ఇతరులతో ఎక్కువ సంబంధం పెట్టుకునేవారుగూడా కాదని ఇదివరలో వారివద్ద పనిచేసిన ఒక సహకారోద్యోగి అంటారు.

ఈ విషయంలో కాకినాడ పోలీస్ మొదట ఏమాత్రం శ్రద్ధవహించలేదని, యిప్పుడిప్పుడు కదలిక కనుపిస్తున్నదని చెప్తున్నారు. ఒక గజిటెడ్ ఆఫీసరు ఆచూకీ 25 రోజులనుండి తెలియకుండా, అతను అత్యాచారానికేమైనా గురియై వుంటాడా అనే అనుమానం వ్యక్తం చేయబడుతున్నప్పుడు, పోలీస్ యింతవరకు దానిని బయటకు తీయలేక పోవడం అవమానకరం. మద్రాసు పోలీస్ అయితే ఈ పాటికి దీని అంతు తేల్చివుండరు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక సి. ఐ. డి. లనైనా నియమించి, శ్రీ వెంకటసుబ్బయ్య ఏమైనది బయటకు తీయడం అవసరం.

చిత్రజగత్

(9 వ పేజీ తరువాయి)

నిర్మించటానికి నిశ్చయించుకున్నారని యింతకుముందు మీకు తెలియచేశాను. ఇప్పుడు వీరిద్దరిలో వి. వి. సుబ్బారావు తన ప్రయత్నాన్ని విరమించుకున్నట్లుగా తెలిసింది. కాని ఆయనస్థానే యిప్పుడు 'నర్తనశాల' నిర్మాతలు రాజ్యం పిక్చర్స్ 'అభిజ్ఞాన శాకుంతలము' పేరుతో 'శకుంతల' చిత్ర నిర్మాణానికి పూనుకున్నారు. వీరితో సుందర్‌లాల్ నహతాకూడా చేతులు కలిపారు. కాబట్టి శంకరరెడ్డికన్నా, రాజ్యం పిక్చర్స్ అండ్ రాజ్యలక్ష్మి పిక్చర్స్‌వారి 'అభిజ్ఞాన శాకుంతలం' చిత్రం త్వరగా బయటపడేందుకు అవకాశాలు హెచ్చుగా వున్నవి. ఈ ద్వంద్వ నిర్మాతలు నిర్మించబోయే చిత్రంలో శకుంతలగా సావిత్రి, దుష్యంతుడుగా రామారావు, కణ్వమహర్షిగా రంగారావు నటిస్తారు. దర్శకుడు కమలాకర కామేశ్వరరావు.

సరోజాదేవికి పోటీ సావిత్రి!

సావిత్రి తెలుగు బిడ్డ అయివుండికూడా తమిళ తెరపై ప్రముఖతారగా వెలుగొంది 'నడిగైయర్ తిలకం' అనే బిరుదునుకూడా పొందింది. తమిళచిత్ర జగత్తు శివాజీగ్రూప్, ఎం. జి. ఆర్. గ్రూప్‌లుగా విడిపోయి ఒక్కొక్కహీరో, ఒక్కొక్క హీరోయిన్‌ను బలపరచటం సాగించారు. ఈతంతు చాలా కాలంవరకూ జరిగింది. ఇప్పుడూ కొద్దిగా జరుగుతుందికూడా! సావిత్రి ఎం.జి.ఆర్.తో కొన్నాళ్ళు నటించినా, శివాజీ వర్గం మనిషిగా కొన్నేళ్ళు పరిగణించబడింది. పద్మిని వివాహం చేసుకున్న తర్వాత ఆ స్థానాన్ని సావిత్రి సునాయాసంగా ఆక్రమించింది. ఆమె నటన క్రమేణా ఎవరెస్ట్ శిఖరాన్నికూడా అధిరోహించింది. శివాజీ గణేశన్, సావిత్రి కలిసి నటించిన చిత్రాలు కొన్నింటిలో శివాజీకన్న మిన్నగా నటించి, తన అధిక్యతను చాటుకుంది సావిత్రి. ఇది తన వునికికే ప్రమాదమనుకున్నాడేమో, ఆయన, క్రమేణా సావిత్రిని తొలగించి, విజయకుమారి, దేవిక మొదలైన తారలను తీసుకోటం ప్రారంభించాడు! ఆవర్గంనుండి బయటపడ్డ సావిత్రిని, ఇప్పుడు ఎం. జి. ఆర్. వర్గం అభిమానిస్తున్నారు. ఇన్నాళ్లుగా సరోజాదేవి, ఎం. జి. ఆర్. లతో చిత్రాలను నిర్మించిన దేవర్‌ఫిలింస్‌లాంటి వారుకూడా యిప్పుడు సరోజాను తొలగించి, సావిత్రిని నియమించుకుంటున్నారు. సరోజాను తొలగించటంలో ఎంతవరకు సరోజాదేవియే కారణమో మనంచెప్పటం భావ్యంకాదు కాని, ఆమెస్థానాన్ని సావిత్రి ఆక్రమించి యిప్పుడు ఎడతెరిపిలేకుండా పనిచేస్తోంది.

రాజధానిలో రెండు చిత్రనిర్మాణ సంస్థలు

(9 వ పేజీ తరువాయి)

స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్ అధ్యక్షత వహించారు. పూర్ణా పెళ్ళరాజ్, నగరంలోని సాంస్కృతిక కళాకారులు పలువురు హాజరై, నవరత్నవారి ఆతిథ్యాన్ని ఆప్యాయంగా స్వీకరించారు. కార్యక్రమానంతరం మూర్తి, ఉషారాణి, కృష్ణారావుగారల గానసుధామృతాన్ని చవిచూపించారు.

హైదరాబాదు యావద్భారత దేశానికి సాంస్కృతిక కూడలి కేంద్రంగా పేరు గాంచుతున్నది. దేశంలోని వివిధ సంస్కృతులకు కూడలియైన ఈ నగరంలో నవ్య సంస్కృతికి కొలబద్దగా తయారైన సినీపరిశ్రమ విస్తరణ అభివృద్ధికికూడా యిక్కడ అనన్యావకాశాలున్నాయని శ్రీ సుబ్బారెడ్డి (స్పీకర్) పల్కారు. సినీ పరిశ్రమాభి వృద్ధికి మనరాష్ట్ర ప్రభుత్వం చేతనైనదంతా చేస్తుందని అమ్మకన ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రులు యిచ్చిన హామీలను పురస్కరించుకుని, కొత్త స్టూడియోల నిర్మాణం జరుగగలదనే ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

యిప్పుడు ఈ నగరంలో ఒకే ఒక సారధీ స్టూడియోస్ వున్నది. అందులోనూ రెండేరెండు ఫ్లోర్లు వున్నాయి. అందువల్ల యిక్కడ చిత్రనిర్మాణానికి టేక్ సింగ్ ఏర్పడింది. ప్రఖ్యాత సినీ తారలు ఈ పూరివారే చాలామంది వున్నారు. జయరాజ్, శైలశంకర్, కాంతారావు, ప్రభాకర రెడ్డి ప్రభృతులంతా ఈ ప్రాంతీయులే. కొత్తగా అక్కినేని, సూర్యకాంతం, రేలంగి ప్రభృతులంతా యిక్కడే స్థిరనివాసం ఏర్పరచుకుంటున్నారు. చాలకాలంగా మూలబడిన తన స్టూడియోను మహవీర్‌సింగ్ తిరిగి తీర్చిదిద్ది జాస్తున్నారు. బెంగుళూరు నుంచి ఒక స్టూడియో నిర్మాత యిక్కడ స్థలం చూచుకువెళ్ళాడు స్టూడియోకు. ఇవన్నీ సినీరంగంలో హైదరాబాద్‌కు ఉజ్వల భవిష్యత్తును సూచిస్తున్నాయి.

నవరత్నవారు తమ చిత్రాలలో పౌరాణిక, స్థానిక నటీనటులకు, కళాకారులకు, గాయకులకు మంచి అవకాశాలు కల్పించి, సినీ పరిశ్రమకు నూతన మార్గము నుచూపాలనుకుంటున్నారు. ఈ సంస్థలో భాగస్తులు ఖాదిర్, హబీబ్, రాజమల్లికార్జునరావు, సోహన్‌లాల్ జైన్‌గారలు.

ప్రశ్నోత్తరావళి

(9-వ పేజీ తరువాయి)

పెద్దది, అందమైనది బొంబాయిలో కూడాలేదంటారు నిజమేనా?

జ: ఆసియాఖండంలోనే పెద్దది వాహినీ స్టూడియో!

ఎన్. బుజ్జమ్మ, తిన్నెలపూడి.

ప్ర: 'నర్తనశాల'లో సైరంధ్రిగా సావిత్రి తలలో పూలుపెట్టుకొని నటించడం తప్పుగాదా?

జ: శపథంప్రకారంచూస్తే అది తప్పు. కాని ఆమె ద్రౌపదిగా విరాటరాజు కొలువులోకి చేరలేదని, మారువేషంలోనే చేరినదని, జుట్టుముడివేసుకున్నదని భారతంలో ఏదో కొంతఆధారమున్నదని కొందరు వాదిస్తున్నారు.

ఎం. మహబూబ్, గండవరం.

ప్ర: 'మారనిమనసులు'లో హీరో ఎవరు?

జ: కళ్యాణకుమార్.

స్వాతిబాయ్, నెల్లూరు.

ప్ర: హిందీలోనిర్మిస్తున్న 'కులగోత్రాలు' చిత్రానికిగూడ నిర్మాత వి. వి. సుబ్బారావుగారేనా?

జ: ప్రసాద్‌ప్రొడక్షన్స్‌వారు నిర్మిస్తున్న ఈచిత్రానికి నిర్మాత ఎల్.వి.ప్రసాద్. వి. వి. సుబ్బారావుగారికిగూడా కొంతం భాగం లేకపోలేదు.

పి. వసుమతి, చింతలపాళెం.

ప్ర: మా చెల్లాయికి వయస్సు 8 సంవత్సరాలు. చక్కగుంటుంది. ఆ పాపకు మీరు సినిమాల్లో అవకాశంఇప్పిస్తారా?

జ: మీ చెల్లెలు రూపురేఖావిలాసాలను చూడనిదే యెట్లాచెప్పగలను.

పి. వెంకురెడ్డి, కొమరిక.

ప్ర: 'తిరుపతమ్మకథ'లో తిరుపతమ్మపై గోపయ్యకు కోపమువచ్చి, ఆమెను నిరాకరించాడు. ఆమె యేమి తప్పు చేసినదని?

జ: ఆమెచేసినతప్పయేమిటో అతనికే తెలియదు. కాని తానెప్పుడు వుత్సాహపడినా ఆమె యేకోణకవనిలో వుంటటమువల్ల క్రమేణా అతనికి విరాకెత్తింది.

ఏ. వెంకారెడ్డి, అల్లూరు.

ప్ర: టి. ఎస్. రంగాగారి 'మహాకవి క్షేత్రయ్య' చిత్రంలో క్షేత్రయ్యగా యెవరునటిస్తారు?

జ: 'అమరశిల్పి జక్కన్న' యిప్పుడు విడుదలౌతుందో యింకా తెలియలేదే! ఇది పూర్తిఅయినతర్వాత విషయంగదా!

ఎన్. రామారావు, కావలి.

ప్ర: శ్రీమతి సావిత్రి హిందీచిత్రాలకు బుక్ అయినదన్నవార్త యెంతవరకు నిజం? ఆమె అడ్రసుకూడా తెలుపండి.

జ: పూర్తిగా నిజం. అడ్రసు— 11. హబిబుల్లారోడ్, మద్రాసు-17.

నెహ్రూ జన్మదినోత్సవం

(5వ పేజీ తరువాయి)

యతి ప్రెసిడెంటు పుపన్యసింపగా, హెడ్మాష్టరు శ్రీ అలవంకి సుబ్రహ్మణ్యం వందన సమర్పణ గావించారు. సాయంత్రం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నవారికి శ్రీ వి. యస్. కొల్లారు బహుమతులు పంచారు. — ఒ. వి

విరువూరు: జిల్లా పరిషత్తు మిడిలు స్కూలులో జరిగిన సభలో ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా, పీవింగు టీచరు శ్రీ ఎ. వెంకటేశ్వర్లు పతాకమునెగురవేశారు. నెహ్రూజీ చిత్రపటమును తెలుగు పండితుడు శ్రీ సి. వి. రత్నాచారిగారు ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు శ్రీ పి. చంద్రన్, శ్రీ ఎమ్. అబ్రహామ్, శ్రీ ఎ. వెంకటేశ్వర్లు జన్మదినోత్సవ ప్రాముఖ్యాన్నిగూర్చి ఉపన్యసించారు. ఆటల పోటీలలో గెలుపొందిన బాలబాలికలకు శ్రీ పి. చంద్రన్ బహుమతి ప్రదానం గావించారు.

—బి. వెంకటరెడ్డి

చాముదల: జూనియర్ బేసిక్ పాఠశాల విద్యార్థులు ఉత్సవం జరిపారు. ఈ సందర్భమున జరిగిన సభలో ఉపాధ్యాయుడు శ్రీ పి. అబ్రహాం ఉపన్యసించారు. శ్రీ కొర్లంరెడ్డి మునలారెడ్డి జాతీయపతాకము నెగురవేశారు. — ఒ. వి.

సంగం: పాఠశాలయందు గ్రామమునసబు శ్రీ కోటు వెంకటకృష్ణారెడ్డి గారు జండా నెగురవేశారు. ఉదయం జరిగిన ప్రార్థనాసమావేశంలో హెడ్మాష్టరు శ్రీ సి. రామమూర్తి ఉపన్యసించారు. పిల్లలకు ఆటలు, వ్యాసరచనల పోటీలు జరుపబడినవి. మధ్యాహ్నం జరిగిన సభకు శ్రీ శ్రీ సి. రామమూర్తిగారు అధ్యక్షత వహించగా ఉపాధ్యాయులు శ్రీ డి. సి. కృష్ణమూర్తి, శ్రీ కె. సుందరరాజయ్య, శ్రీ వి. విజయగోపాలరెడ్డి, శ్రీ జి. మస్తానయ్య, శ్రీ పి. వెంకటేశ్వర్లు ఉపన్యసించారు. స్కూలు కమిటీ ప్రెసిడెంటు శ్రీ కోటు భాస్కరరెడ్డిగారిచే యివ్వబడిన బహుమతి వస్తువులు, శ్రీ కిష్టం రాఘవుల శ్రేష్ఠిగారిచే బహూకరింపబడినవి. — ఒ. వి.

ఎ. యస్. పేట: జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాల ఆవరణలో హెడ్మాష్టరు శ్రీ వి. కృష్ణారెడ్డి జండానెగురవేశారు. సభకు హెల్తు అసిస్టెంటు శ్రీ ఎస్. పకీరయ్య అధ్యక్షతవహించగా, సోషల్ వెల్ఫేరు బాలురహాస్టలు మేనేజరు శ్రీ కంచర్ల శేషయ్యనాయుడు, హెడ్మాష్టరు శ్రీ కృష్ణారెడ్డి, నెహ్రూనుగురించి, ఆ దినపు ప్రాధాన్యతనుగురించి ఉపన్యసించారు. పిల్లలు క్రమశిక్షణతో పూరంతా పూరేగింపుతో తిరిగి స్వీటులు పిల్లలకొరకు నిధి వసూలుచేశారు. ఈ కార్యక్రమాలన్నిటను నిర్వహణకు స్వచ్ఛంద సేవాదళపతి శ్రీ వి. పేరారెడ్డి తోడ్పడ్డారు.

—ఎం. అబ్దుల్ బషీర్.

అనంతసాగరం: జిల్లా పరిషత్తు పున్నత పాఠశాలలో జరిగిన బాలల దినోత్సవంలో డాక్టరు శ్రీ బి. దశరథరామరెడ్డి పతాకావిష్కరణ జరిపారు. సభకు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. మహబూబు అధ్యక్షతవహించగా, శ్రీ టి. సుబ్బారావు, శ్రీ ఎమ్. ఎ. జబ్బార్ పుపన్యసించిరి.

—పి. అంజనేయులు.

వరగలి: జిల్లాపరిషత్ మాధ్యమిక పాఠశాలలో డాక్టరు శ్రీ వి. వరదరాజులు జాతీయపతాకము నెగురవేశారు. బాలబాలికలు పుపాధ్యాయునమేతంగా గ్రామవీధులలో పుత్సవం జరిపారు. సాయంత్రం జరిగిన సభకు గూడూరు పంచాయతీ నమితి అధ్యక్షులు శ్రీ వి. రామచంద్రారెడ్డి అధ్యక్షతవహించగా, హెడ్మాష్టరు శ్రీ సి. టి. కృష్ణారావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, నాట్యసాంస్కృతికను గూర్చి ముచ్చటించారు. — ఒ. వి.

ఆత్మకూరు: పంచాయతీ నూతన భవన ఆవరణంలో అధ్యక్షులు శ్రీ గుండాల వెంకటరమణారెడ్డి ఆధ్వర్యాన జాతీయ పతాకము అధిష్ఠింపబడినది. పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

—వి. వెంకటయ్య

వాకాడు: విద్యా సంస్థల బాలల దినోత్సవం శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి ఆధ్వర్యాన జరుపబడినది. జిల్లా పరిషత్ ఛేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డిగారు పిల్లలకు బంకపిల్లను బహుమతిగావంపారు. శ్రీ యస్. జనార్దనరెడ్డి మాట్లాడుతూ, జాతీయభావం విద్యార్థులలో అలవడ చేయడానికి మన విద్యావిధానాలు సహకరించాలని అన్నారు. అనేకమంది విద్యార్థులు గూడా మాట్లాడినారు. — ఒ. వి.

ఈదగాలి: సమితి ప్రాథమిక పాఠశాలలో బాలలదినోత్సవం వైభవంగా జరిగింది. ఊరేగింపుపతాకవందనము, పిల్లలకు ఆటలపోటీలు జరిగినవి. సాయంకాలం జరిగిన సభకు గ్రామసేవకుడు శ్రీ గూడూరు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. హెడ్మాష్టరు శ్రీ వి. కృష్ణమూర్తి రావు పుపన్యసింపగా, సహాయోపాధ్యాయుడు శ్రీ వి. ఆదిశేషయ్య జాతీయగీతములు పాడిరి. ఈ సమయంలో పిల్లలకు మధ్యాహ్నభోజన పథకిర్తై, ఒక కమిటీగూడ ఏర్పాటు చేయబడినది. — ఒ. వి.

సింగరాయకొండ: అయితా రామయ్యశ్రేష్ఠి ఉన్నతపాఠశాలలో జరిగిన బాలలదినోత్సవంలో ప్రధానోపాధ్యాయులు జండానెగురవేశారు. శ్రీ జి.వెంకయ్యగారి అధ్యక్షతన జరిగినసభలో పుర ప్రముఖులు శ్రీ పి. లక్ష్మీనారాయణ, శ్రీ పి. వెంకటేశ్వర రావు, శ్రీ యస్. రాధాకృష్ణమూర్తి, శ్రీ యస్. వెంకటసుబ్బయ్యశ్రేష్ఠి, శ్రీ యమ్. వెంకటసుబ్బయ్య మరికొందరు విద్యార్థులు ఉపన్యసించారు. బాలబాలికల వైజ్ఞానిక ప్రదర్శనములనంతరం పాఠశాల పార్లమెంటు స్పీకరు శ్రీ అద్విరెడ్డి వందన సమర్పణతో సభ ముగిసింది. — ఒ. వి.

మల్లాం: స్థానిక మిడిల్‌స్కూలులో ప్రైమరి హెల్త్సెంటరు డాక్టరు శ్రీ పి. సుందరయ్య పతాకము నెగురవేశారు. సభకు సూళ్లూరుపేట డిప్యూటీ తహసిల్దారు అధ్యక్షత వహించారు. నాయుడుపేట పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ ఈపూరు కుమార స్వామిరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఆర్. వి. జి. కృష్ణమూర్తి గారలు ఉపన్యసింపగా, శ్రీ కె. సుందరరామయ్య వందనసమర్పణం గావించారు.

—మారా వీరాస్వామి

మనుబోలు: జిల్లాపరిషత్తు మిడిల్ స్కూలులోజరిగిన బాలల దినోత్సవసభకు హింది అధ్యాపకులు శ్రీ రమణయ్య అధ్యక్షత వహించారు. ఆటల పోటీలు జరుపబడినవి. పిల్లల సంక్షేమనిధికి సయాసైన విరాళములనుగూర్చి తెలిపారు. —ఒ. వి.

నలదలపూరు: జిల్లా పరిషత్తు మాధ్యమిక పాఠశాలయందు జరిగిన జన్మదినోత్సవసభకు, కంచుకూరు బ్లాకు ప్రతినిధి శ్రీ బత్తిని వీరనింహులునాయుడు పతాకము నెగురవేసి అధ్యక్షతవహించారు. ప్రాథమిక మాధ్యమిక పాఠశాలల విద్యార్థులకు వక్తృత్వపోటీలు నిర్వహింపబడి గెలుపొందినవారికి తెలుగుఉపాధ్యాయుడు శ్రీ వి. పి. కొండయ్య పెన్సిళ్లు, నోటు పుస్తకాలు బహూకరించారు. —ఒ. వి.

కనిగిరి: ట్రెయినింగ్ స్కూల్లో వైభవోపేతంగా జరిగింది. శ్రీ వి. రామసుబ్బారెడ్డి పతాకావిష్కరణం జరిపారు. డి. ఇ. ఓ. కుమారి వర్మాపరిచేటిగారి అధ్యక్షతన జరిగినసభలో శ్రీ ఎ. కోటేశ్వర రావు స్వాగతం పలికారు. తాసిల్దారు శ్రీ వెంకటేశ్వర్లు పుపన్యసించారు. 'ఇంటి దొంగలు' అను నాటిక చక్కగా ప్రదర్శింపబడింది. హెడ్మాష్టరు శ్రీ సిహెచ్. నాగభూషణంగారు వందన సమర్పణం గావించారు. —మా. వి.

కావలి: జిల్లాపరిషత్తు మల్టీపర్పస్ స్కూల్‌లో బాలల దినోత్సవం జరిగింది. బాలబాలికలు రంగురంగు దుస్తులతో నేత్రోత్సవంగా ఆటలపోటీలలో పాల్గొన్నారు. శాంసన్, అమీర్‌బాషా, కృష్ణారెడ్డి, వెంకయ్యగారలు ఆటపాటలను చక్కగా ఏర్పాటు చేసారు. —మా. వి.

వెంకటగిరి రాజకీయాలు

(5-వ పేజీ తరువాయి)

గడుగున ప్రతిఘటిస్తున్నది. వెంకటస్వామిరెడ్డికి వ్యతిరేకమైనా రాజాగారి అనావశ్య వైఖరివల్ల కాలాకాలో వ్రేళ్లు పాతుకొనిపోయిన శ్రీ వెంకటస్వామిరెడ్డిని ప్రతిఘటించుటకు స్వతంత్రపార్టీ పేరుపెట్టుకున్న ఈ వర్గానికి శక్తి చాలలేదు. అట్లనే వెంకటస్వామిరెడ్డి వ్యతిరేక వర్గంవారు కాంగ్రెస్ వాదులు కానందున, రాజాగారికీ పట్టు దొరకలేదు. అందువల్ల యువరాజాలిద్దరూ స్థానిక స్వతంత్రపార్టీ వారితో మంతనాలు సాగించారు. కాంగ్రెస్‌లో చేరుటకు, ఈ 'పవిత్ర పోరాటం'లో తమను అనుసరించుటకు వారిని ఒప్పించుకున్నారు. వెంకటగిరి రాజాలు జిల్లా కాంగ్రెస్ నాయకుల నుండి తగినహామీలు పొందారు; భవిష్యత్ పరిణామాలకు సంబంధించి స్వతంత్రపార్టీ వారిలో కలిగిన అనుమానాలను, సందేహాలను తీర్చారు; వారికి హామీయిచ్చారు. తామి హామీ యివ్వకమేగాక, స్వతంత్రపార్టీ ముఖ్యులను కొందరిని నెల్లూరుకు తీసుకొనివచ్చి 'తీర్థం'గూడా ఇప్పించారని వినికిడి. ఇక ముమ్ముందు పరిణామాలను, సంఘటనలను మనం వెండి 'వెండి తెరపై' చూడవలసి వుంటుంది.

జిల్లా రాజకీయాలలో వెంకటస్వామిరెడ్డిపాత్ర ప్రత్యేకమైనది. వారు తొలుత స్వర్గీయ బత్తెన రామకృష్ణారెడ్డి శిష్యుడు. తర్వాత మంత్రివర్గీయుడు, అంటే శ్రీ పి. సి. అనుయాయుడుఅయినాడు. పిమ్మట శ్రీ పి.సి. తో సంబంధంలేకుండా, నేరుగా శ్రీ నీలం సంజీవరెడ్డి అభిమానానికిపాత్రుడైనాడు. శ్రీ అద్దూరు బలరామ రెడ్డికి ఆప్తుడైనాడు. ఈవిధంగా శ్రీ వెంకటస్వామిరెడ్డిది జిల్లాలో ఒక ప్రత్యేకమైన స్థానం. అందువల్లనే శ్రీ వెంకటస్వామిరెడ్డిని పి. సి. వర్గంవారు తమ స్వవర్గీయుడుగా పరిగణించరు. లోగడ శ్రీ వెంకటస్వామిరెడ్డిని జిల్లాపరిషత్తు వైస్‌ఛేర్మెన్‌గా చేయమని ముఖ్యమంత్రి సలహాయిస్తే, పి. సి. వర్గీయులు వారి పరోక్షంలో దానిని త్రోసివేయడం జరిగింది. అయితే వెంకటగిరితాలూకాలో వెంకటస్వామిరెడ్డికి వ్యతిరేకంగా, తమ స్వంతవర్గంగా వ్యవహరించేవారు ఎవరూ కనపడనందున పి. సి. వర్గీయులు శ్రీ వెంకటస్వామిరెడ్డినే తమ వర్గీయుడుగా నామకార్థంగా పరిగణిస్తూ అవకాశంకొరకు యెదురుచూస్తుండినారు. ఇప్పుడు ఆ అవకాశం లభ్యమైనది.

శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీపి.సి.అత్యంత సన్నిహితంగావున్న ఈ సమయంలో, సంజీవరెడ్డి వర్గీయుడుగా భావింపబడే శ్రీ వెంకటస్వామి రెడ్డిని పి. సి. వర్గీయులు త్రోసివేయడం సాధ్యమవుతుందా? అది పి. సి. శ్రేయోదృష్టితో ఎంతవరకు అభిలషణీయము? ఈ విషయంలో శ్రీ పి. సి. వైఖరి ఏమిటి? ఈ ప్రశ్నలకు లభించే సమాధానాలు చాల ప్రధానమైనవిగా వుంటవి. జిల్లాలో ఇతర అనేక సందర్భాలలో జరుగుతున్నట్లు వెంకటగిరి రాజకీయాలకు సంబంధించిగూడా పి. సి. వైఖరి—వారి వర్గీయుల ధోరణి విభేదిస్తాయా అనేది గూడా గమనించవలసిన విషయమే. ఈ ప్రశ్నలకు మనకు బహుశా 1964 లో గాని ప్రత్యక్షంగా సమాధానాలు దొరకక పోవచ్చు.

ఏది ఏమైనా శ్రీ వెంకటస్వామిరెడ్డి నిరంకుశ ముఠా స్వార్థ పాలనతో విసిగివేసారిన వెంకటగిరి తాలూకా ప్రజలు ఈ నూతన పరిణామానికి ఆనందిస్తున్నారనే సత్యాన్ని మరుపురాదలేము. వెంకటస్వామిరెడ్డిని వ్యతిరేకించుటకు స్వతంత్రపార్టీని ఆలంబనంగా చేసుకొని, అవసరంతీరిన తర్వాత దానిని తృణీకరిస్తున్న వెంకటగిరి స్వతంత్రపార్టీయులదర్శ్య అవకాశవాదమని, రాజకీయ అవినీతి అని అభిప్రాయపడేవారుగూడా దుర్భరమైన శ్రీ వెంకటస్వామిరెడ్డి ప్రాబల్యాన్ని అరికట్టవలసిన అవసరందృష్ట్యావారిపార్టీమార్పు అప్రధానమైన విషయమని భావిస్తున్నారంటే శ్రీ వెంకటస్వామిరెడ్డివట్ల వ్యతిరేకత, అసంతృప్తి ఎంతగావుండేది తెలుసుకోవచ్చునని వ్యాఖ్యానిస్తున్నారు. —ఒ. రా. వ.

లోకవృత్తం

(3వ పేజీ తరువాయి)

అదంతా పాసిస్టుల విజయం చేయిందారు గనక అలాటి తప్పులేదంటారు.)

నేడు మళ్ళీ కీలకన్యోపాఖ్యానంలో చిక్కువడిపోయిన కన్సర్వేటివ్ ప్రభుత్వగాథ హృదయవిదారకమైనది.

ఈ మధ్యలో యింకెన్నోమజిలీలో, కన్సర్వేటివ్‌ప్రతిష్ఠ క్షీణించింది. (ప్రపంచ శాంతివిషయంలో మాక్మిలన్ ప్రభుత్వదర్శ్య ప్రశంసనీయం. రాబోవు (?) లేబర్‌పార్టీ యైనా, ఈ విషయంలో ఆ బాటనే నడువవలెను).

అంతేగాక, కొత్త కన్సర్వేటివ్‌ప్రధాను లను, మధ్యేమార్గాన, మాక్మిలన్‌వలెనే నవ వైనమార్గాలు అనుసరింపజాలరనే అపఖ్యాతికూడా అర్జింపబడినది.

అందువలన, కొంతిమాసాలైనపిదప జరగబోవు ఎన్నికలలో లేబర్‌పార్టీ నెగ్గవచ్చునని అంటున్నారు.

ఈవిధంగా విదేశంలో అనేక ఇజముల సహజీవనం, సర్దుకాటును బ్రిటిష్ సీమ ప్రదర్శిస్తున్నది.

పంచాంగం

కార్తీకము

నవంబరు 17 తేదీనుండి డిశంబరు 15 తేదీవరకు కార్తీకమాసము.

వృష్టిఫలములు

ఖండఖండముగ స్వల్పాది వర్షములు కురియును.

నవంబరు 25, 26, 27, 28 తేదీలు వృష్టియోగములు. బ్రాహ్మణుల ధరలు నిలకడకల్గియుండును.

అనూరాధ

నవంబరు 20 తేది ఉదయం 7-46 గంటలకు అనూరాధకార్తె ప్రవేశం.

నవంబరు తిథులు

23 శని	నవమి	రా. 7-31 గ. వ.	
24 ఆది	అష్టమి	రా. 7-11 గ. వ.	
25 సోమ	నవమి	సా. 6-19 గ. వ.	
26 మంగళ	దశమి	సా. 5-00 గ. వ.	
27 బుధ	ఏకాదశి	మ 3-14 గ. వ.	
28 గురు	ద్వాదశి	మ. 1-03 గ. వ.	
29 శుక్ర	త్రయోదశి	ఉ. 10-49 గ. వ.	

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి.

పురాతన హిందూ దేవాలయ పునరుద్ధరణ

కొడవలూరు గ్రామంలో చోళరాజులచే నిర్మింపబడిన శ్రీ కామాక్షితాయి సమేత శ్రీ నాగేశ్వరస్వామి వారి దేవాలయములో జీర్ణోద్ధరణలు జరిగి ద్రవ్య లేమివల్ల ధ్వజప్రతిష్ఠ, శిఖర ప్రతిష్ఠ వగైరాలు కొన్ని నిలిచిపోయినవి. దాతలను విరాళముల కొఱకు అర్థించుచున్నాము.

ఇట్లు,

కార్యవర్గము, కొడవలూరు,

కాకినాడ డి॥ ము॥ కోర్టులో

పిలాదు D. M. C.

O.S. 474 of 51 E.P. 304 of 63

శ్రీ గవర్నమెంటువారు —D. H. R.

1. మంగా వెంకట్రావు 2. యీ. సూరమ్మ సా॥ కాకినాడ జగన్నాథపురం—J. Ds.

డిక్రీహోల్డరుగారికి రావలసిన బాకీ యీదిగువ షెడ్యూలుదాఖలా ఆస్తి పై కోర్టువారిచేమట 24-12-63 తేదికి వేలం కాబడును అని యిందుమూలముగా తెలియచేయడమైనది.

షెడ్యూలు:- తూర్పు గోదావరిజిల్లా, కాకినాడ తా॥ కాకినాడ జగన్నాథపురం గ్రామం తా॥ వార్డు నె 22 రు, టి. యస్. నె 599 బ్లాకు నె 12 రు డోర్ నె 5061 రు పెంకుటింటికి హద్దు లు:- [తూ] కాకర్లపూడి గోపాల నరసింహరాజుగారి యిల్లు [ప] కోగా అప్పలస్వామి యిల్లు [ఉ] మున్సిపలు రోడ్డు [ద] తావాడ శిరామయ్య ఖాళీస్థలం నడుమ హద్దులమధ్యనైన పెంకుటిల్లు ఖాళీస్థలం వగైరాలలో ¼ వంతు యావత్తు హక్కులునహా వేలం కావలెను. సర్కారుపాట రూ. 1000/- లు.

—యల్. యస్. సత్యనారాయణ్,

D. H. R. అడ్వకేటు.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

S. C. S. No. 409 of 63

వంగర వెంకటసుబ్బమ్మ పు॥ రఫ్ సుబ్బరత్నమ్మ —వాది.

సయ్యదు రంతుల్లాసాహేబు —ప్రతివాది.

ప్రతివాది అయిన సయ్యదు రంతుల్లా సాహేబుగారికి. ఈ నెంబరు దావాప్రకారము రూ 500/- లున్ను దరిమిల్లా వడ్డీ వ్యాజ్యపు ఖర్చులున్ను మీవల్ల రాబట్టుకొనుటకై, దావాలో కోరినమేరకు మీ మీద, వాదిపేర డిక్రీప్యాసు చేయమని కోరుతు మీమీద దావాచేసినందులకు, మీకు దావా నోటీసులు పత్రికాముఖద్వారా జారీ చేసికొనుటకుగాను 2-12-63 తేదీకి వాయిదావేసియున్నారు. గనుక మీకు యిందువిషయమై ఆక్షేపణలు వున్నయెడల పై తేదీన వుదయం 10 గంటలకు మీరు కోర్టులో హాజరయి మీయొక్క ఆక్షేపణలను తెలువుకొనవలసినది.

—కె. కోదండరామయ్య, అడ్వకేటు.

నెల్లూరు డి. ము. కోర్టులో

S. C. S. No. 381 of 63

పాశేటి వీరరాఘవరెడ్డి —వాది.

బండారు సుబ్బరామిరెడ్డి —ప్రతివాది.

ఈ నెంబరు వాదిపేరటికి ప్రతివాది 15-7-60 తేది వ్రాయించియిచ్చివుండు దావా ప్రాంసరినోటు కా॥ అసలుఫాయిదాలు రూ. 500/- లు. రాబట్టుకొనుటకుగాను వాది ప్రతివాదిమీద దావా దాఖలు చేసియున్నాడు. సదరు దావా ప్రతివాదికి నోటీసు నిమిత్తం 28-11-63 తేదికి వాయిదా వేసియున్నారు. యిందు విషయంలో ప్రతివాదికి ఆక్షేపణలున్నయెడల పై వాయిదారోజు పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరయి తెలుపుకోవలెను.

—వెల్లంకొండ రాఘవాచారి,

వాది అడ్వకేటు.

పల్లెలు

(5-వ పేజీ కొరవ)

హరిజన గిరిజనులకు కల్పించే సహాయాలను యానాదులకుగూడా కల్పించవలసిందిగా శ్రీ రాఘవయ్యగారు కలెక్టరుగారిని కోరారు. ఇండ్ల నివేశన స్థలాలు, గృహవసతి, మంచినీళ్ళ బావులు, సేద్యానికి భూములు, గృహనిర్మాణములు – యానాదులకు కావలసినవని ఇవిఅని శ్రీ రాఘవయ్యగారు పేర్కొన్నారు.

శ్రీ రాజగోపాల్ అల్లిపురం, చెన్నపల్లి పాళెం, పాపిరెడ్డిపాళెం, తోటపల్లిగూడూరు, వరకవిపూడి గ్రామాలలో యానాదుల సుద్దోధిస్తూ, వారికి తనచేతనైన సాయం చేయగలనన్నారు.

' ' '

కలెక్టరు శ్రీ రాజగోపాల్ 14 వేది రాపూరు హైస్కూలు బాలబాలికలు నిర్వాటుచేసిన ప్రధాని శ్రీ నెహ్రూ జన్మదినోత్సవ సభలో పాల్గొనిరి; శ్రీ నెల్లూరు వెంకటరెడ్డిగారి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించి; అక్కడనుండి బయలుదేరి సైదాపురాల్లె, వెలిగోడు, కొమ్మిపాడు, బాగణం, సైదాపురం గ్రామాలను చూచారు. సైదాపురంలో బట్టువనికేంద్రానికి; సైదాపురాల్లె, బాగణం, కొమ్మిపాడు గ్రామాలలో రోడ్డువనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. సాలుగునభలలో పువన్యసిస్తూ శ్రీ నెహ్రూను 'నాయకమణి' అంటూ వేనోళ్ళ పొగిడారు.

జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ పి. మల్లికార్జునం, సంక్షేమ శాఖాధికారి శ్రీ రంగయ్య, ఆర్. డి. ఓ. శ్రీ జగదీశ్వర, పంచాయతీ శాఖాధికారి శ్రీ భక్తవత్సలం నాయుడు, ఏ. పి. ఎం. అధికారి శ్రీ రామారెడ్డిగారులుగూడా ఈ సందర్భంలో కలెక్టరుగారిని అనుసరించారు.

కనిగిరి వార్తలు

కనిగిరి నమితి పాలపాడి దుర్వినియోగపు ఆరోపణలకు సంబంధించి హైదరాబాదునుండి ఒక ప్రత్యేకాధికారి ఒకరు; 'కేర్' సంస్థ ప్రతినిధి ఒకరువల్లి ఈనెల మొదటివారంలో విచారణ జరిపారు. 4, 5 తేదీలలో ది. ఇ. ఓ. గారుగూడా విచారణ జరిపారు. ఒకరిద్దరు తప్ప, మిగతా వారందరూ పాలపాడి పంపకం సక్రమంగా జరిగినట్లు చెప్పారని తెలుస్తున్నది. ఈ విషయాన్నిగూర్చి ఏ. డి. ఓ. గారిని ప్రశ్నించగా, రాజకీయ కారణాలతో కొందరు ఈ ఆందోళనను చేపినారని, త్వరలోనే నిజం బైటపడగలదని అన్నారు.

' ' '

తాసిల్దారు శ్రీ పై. వెంకటేశ్వర్లుగారు, 14 వేది ఉదయంలోని వ్యాపారులను సమావేశ పరచి, వారివద్ద ఇప్పటివరకు నిల్వవున్న బియ్యమును ఈ క్రింది ధరలకు అమ్మునట్లు నిర్ణయించారు–

మిలగొలకులు 61 కి.గ్రా.	రూ	53-00
,, 2వరకం ,,		50-00
తెవాలి నవ్వాలు ,,		47-00
,, 2వ రకం ,,		45-00
మొ. బియ్యం చిల్లరగా సేరు		0-89
,, 2వ రకం ,,		0-84
తెనాలి నవ్వాలు ,,		0-79
,, 2వ రకం ,,		0-76

తాసిల్దారుగారి ఈ కృషి ప్రశంసనీయమైనది. ఏమైనా పౌరసరఫరాలు ఎంతైనా అవసరం.

' ' '

16 వేది శ్రీ చేవిరెడ్డి ఎర్రిరెడ్డి అధ్యక్షతన జరిగిన పంచాయతీ సమావేశంలో రోడ్డు కాంట్రాక్టును తీసికొని పని పూర్తి చేయని కారణంగా శ్రీ షేక్ గాన్‌బాషా ధరావతును రద్దుచేస్తూ, దానిని పంచాయతీ నిధులలో కలుపుకొనుటకు నిర్ణయించబడింది. దమ్ము జయరావు కోవెలం పాడు కాపురస్తుడై పోయినందున, అతని పంచాయతీసభ్యత్వాన్ని రద్దుపరుస్తూగూడా తీర్మానించబడింది. —మా. వి.

కావలి కబుర్లు

జిల్లా పరిషత్తు వున్నత పాఠశాలలలో 25 సంవత్సరాలు, కావలి కళాశాలలో పదేండ్లు సంస్కృత భాషా పండితుడుగా పనిచేసిన శ్రీ పిన్నంరాజు వెంకటసుబ్రహ్మణ్యశర్మ, తన 62వ ఏట, 13 వేది దివంగతులైనారు. వీరి స్మారకార్థం కళాశాల 18 వేది మూయబడింది.

' ' '

బదలి అయిన ఏ. డి. ఓ. శ్రీ పి. కృష్ణరావుకు పిడ్కోలు, వారిస్థానంలో వచ్చిన శ్రీ పి. వి. రంగారెడ్డికి స్వాగతము చెప్పుటకు ఉపాధ్యాయ సంఘంవారు సభ, అల్పాహారవిందు ఏర్పాటు చేసారు. దీని కంచే విశేషం, నలభైపండ్లు డివ్యూ బీ ఇఇ స్పెక్టరు జవానుగా పనిచేసి, ఉద్యోగ విరమణ గావిస్తున్న శ్రీ వి. వెంకయ్యకు శాలువకప్పి ఉపాధ్యాయులు సన్మానించడం.

' ' '

18 వేది రాత్రి శ్రీ వెంకటేశ్వరబాబీసు వద్ద బిక్కిటు తీసుకుంటుండిన శ్రీ ఎం. కోటారి రామరెడ్డిగారి సతీమణి మెడలోని 2½ సవర్ల బంగారు గొలుసును ఎవరో తెంపుకొనిపోయారు. ఇంతవరకు దొంగ అచూకీలేదు. —మా. వి.

' ' '

సహకార సప్తాహం సందర్భంలో న్యాయవాది శ్రీ వసుమర్తి సత్యనారాయణగారి అధ్యక్షతన 6 వేది సభజరిగింది. అధికారులు, అధ్యాపకులు సహకారోద్యమ ప్రాశస్త్యాన్ని వేనోళ్ల వుగ్గడిస్తూ వుపన్యసించారు. డివ్యూబీ రిజిస్ట్రారు శ్రీ ఎఱ్. శ్రీనివాసులునాయుడుగారు సందేశాలు వదివారు. 'సహకారం' అను అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహింపబడి, బహుమతుల పంపకం జరిగింది. శ్రీ ఏ. ఎల్. నారాయణ ధన్యవాదములు చెప్పారు.

' ' '

ఎఱ్. ఐ. ఓ. హోంకు, క్లబ్బుకు డిప్టీ కలెక్టరు శ్రీ ఆళ్ళ పిన్నయ్యగారు 3 వేది ప్రారంభోత్సవం గావించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు పోస్టు మాస్టరు శ్రీ ఎస్. మహాదేవయ్యగారు అధ్యక్షతవహించారు. శ్రీ వి. రామసుబ్బయ్య ధన్యవాదములు చెప్పారు.

' ' '

6 వేది శ్రీ వి. రామసుబ్బయ్య అధ్యక్షతన ఎఱ్. ఐ. ఓ. ల కోర్కెలదినం జరిగింది. కాలేజీటీచర్సు అసోసియేషన్ సెక్రెటరీ శ్రీ ఎం. వె. మాణిక్యాలరావు, శ్రీ వి. శ్రీహరిరావు, శ్రీ కె. శేషగిరిరావు, శ్రీవి. వెంకటేశ్వర్లు, శ్రీ ఏ. వెంకటేశ్వర్లుగారలు వుపన్యసించారు.

' ' '

శ్రీ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో, శ్రీ అయిలావరపు సుబ్బరాయశర్మగారి వర్యవేక్షణలో, ముప్పయిమంది ఋత్విక్కులతో శత చండీయాగము జరిగింది. దేవీ అలంకార ప్రదర్శనములు, హరికథపురాణ భరతనాట్య గానములు, అన్నదానములు జరిగినవి. యాగమును వేలాది ప్రజలు సందర్శించారు. —జి. ఎస్. నారాయణ

కోట కుట్టువని కేంద్రం

సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యమున ఏర్పాటు చేయబడిన స్త్రీల కుట్టువని శిక్షణ కేంద్రమునకు, గ్రామీణ సహకార బ్యాంకు సొంత భవనమునకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి 6 వేది ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంలో జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ

33 చొక్కబియ్యం దుకాణాలు

జిల్లాకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఆనం సంజీవరెడ్డి, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారలు హైదరాబాదులో ముఖ్యమంత్రి, వ్యవసాయమంత్రిగారలను కలసుకొని, జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితులను నివేదించిన ఫలితంగా, జిల్లాలోని ముఖ్యకేంద్రాలలో వెంటనే 33 చొక్కబియ్యం దుకాణాలు తెరువవలసిందిగా ప్రభుత్వం కలెక్టరును ఆదేశించిందట. తర్వాత మరొక 40 అంగళ్ళుగూడా ప్రారంభింపబడవచ్చునని తెలుస్తున్నది.

నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో బ్యాంకు అధ్యక్షుడు శ్రీ పుచ్చలపల్లి జయరామరెడ్డిగారు అహ్వానితులకు స్వాగత మివ్వగా; కోట సమితి అధ్యక్ష ఉపాధ్యక్షులు శ్రీయుతులు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి, సి. సి. ఆర్. గోపాలరెడ్డి, వాకాడు హోస్టలు నిర్వాహకుడు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి, జిల్లాపరిషత్తు కార్యదర్శి పి. మల్లికార్జునం ప్రభృతులు వుపన్యసించారు. వి. డి. ఓ. శ్రీ యానాది వందన సమర్పణం గావించారు.

ఈ సందర్భంలోనే యువనాయకద్వయానికి బాణసంచా కాల్చుకోళ్, మేళతాళాల మ్రోతలతో మనమైన స్వాగతము, గొప్ప వుత్సవము జరిగినవి.

అత్మకూరునుండి పూడవెరికి, కోటకు తరలించబడిన కేంద్రం ఇదేనా? దీనికథ చాలావుందిలెండి!

పార్వపల్లి మహూచి

మహుచి నివారణ కార్యక్రమం 11 వేది నుండి 14 వేది వరకు ఆరోగ్యశాఖవారు నిర్వర్తించారు. ఇల్లిల్లు తిరిగి, సూదికి 80 మందికైగా టీకాలు వేశారు. జిల్లాఆరోగ్యశాఖాధికారి డాక్టరు బి శేషాద్రిరెడ్డి శ్రద్ధ తీసుకులు అనుపమానమైనవి. కోపూరుసమితి హెల్త్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎఱ్. శ్రీనివాసమూర్తి సహకార ప్రోత్సాహాలు ప్రశంసనీయం.

ఆరోగ్యశాఖ ఈ మహుచి నిర్మూలన కార్యక్రమంలో నిమగ్నమైవున్నవుడే; ఒక మహుచిరోగిని తటస్థించగా, అతనిని వెంటనే వ్యాఖలో నెల్లూరు అంబులెన్సులు ఆస్పత్రికి పంపించారు.

ఆరోగ్యశాఖవారి ఈ కృషికి పంచాయతీ అధ్యక్షుడు తదితరులు పూర్తిగా సహకరించారు. —ఓ. వి.

పొదిలి పాలపాడి

పొదిలి పాలపాడి కుంభకోణపు వార్తలనుగూర్చి విచారించాను. డి. ఇ. ఓ. గారిపడిగితే 'మేము ప్రభుత్వోద్యోగులం, ఇలాంటినంగతులు బయట పెట్టడం మంచిది కాదు. ఈ విషయం దయచేసి అడుగవద్దు' అన్నారు.

ఇతరులు కొందరిని విచారించగా డి. ఇ. ఓ. ఆగ్రామం క్యాంపుపోవడం,న్యూలు విడుట చేయడం, స్టేబ్ మెంటు తీసుకోవడం నిజమేనని తెలిసింది.

— మా. క. వి.

పొత్తెంపాడు మరణం

ప్రముఖ రైతు, మైకామైనరు శ్రీ పిరియం శేషారెడ్డిగారు 10 వేది స్వర్గస్థులైనారు. వారి ఉత్తరక్రియలు 20, 21 తేదీలలో వారి అల్లుళ్ళు జరిపారు.

నల్లమడుగుల కరణం

ఇతని అవినీతి గ్రంథం భారతమంతవున్నది. గ్రామపంచాయతీగూడా విచారణ జరిపించవలసిందిగా పై అధికారులకోరింది. కాని ఇంతవరకు ఏ అధికారి పట్టించుకోక పోవడానికి ప్రబలమైన కారణం ఏమిటాఅని గ్రామస్తులు ఆశ్చర్యపోతున్నారు. మంచివాడైన కనిగిరి తాసిల్దారుగారు ఏమంటారు? —ఓ. వి.

క్రొత్తపల్లి క్రీడోత్సవాలు

ఆంధ్రరాష్ట్ర దినోత్సవ సందర్భంలో నిర్వాటుచేయబడిన ఆటలపోటీలలో విద్యార్థులు అత్యంతుత్సాహంతో పాల్గొన్నారు. పంచాయతీ విరాళంతోపాటు, శ్రీ వి. ఓబులు, ఆర్. సీతాపతిరావుగారల విరాళాలుచేర్చి, విజేతలకు బహుమతిప్రదానం గావించారు. సాయంకాలం పంచాయతీ ప్రెసిడెంటు శ్రీ వెలుగోటి కోటిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో, శ్రీ ఓబులు పాఠశాలలో వుచిత మధ్యాహ్న భోజనవసతి కల్పించవలసిన అవసరాన్నిగూర్చి, గ్రంథాలయ స్థాపనావశ్యకతనుగూర్చి వుపన్యసించారు. —స్టూడెంట్సు యూనియన్.

చెన్నపల్లిపాళెం హైస్కూలు

ఇందుపూరు వెంకురెడ్డి మెమోరియల్ జిల్లాపరిషత్తు హైస్కూలులో "నీతాయితి నిరూపణతపాలాపీసు" జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వి. స్వామిదాస్‌గారిచే ప్రారంభించబడింది. ఈ అదర్శపోస్టాపీసు ఉద్యమంవలన విద్యార్థులలో నీతాయితి, సత్యవర్తనలు పెంపొందగలవనే ఆశాభావాన్ని శ్రీ స్వామిదాస్ వెలిబుచ్చారు.

వాకాడు బేసిక్ ట్రెయినింగ్‌స్కూలులో శ్రీ ఎఱ్. జనార్దనరెడ్డి ప్రారంభించి, విజయవంతంగా రుపావుజేసిన అదర్శము; విద్యాశాఖాధికారి శ్రీ స్వామిదాస్ ప్రోత్సాహము వల్ల ఈ అదర్శపోస్టాపీసు వుద్యమము జిల్లాఅంతటా వ్యాపిస్తున్నది. దీనివలన కలిగే సత్ఫలవర్తన, నిత్యజీవితంలో ప్రతిబింబింపగలిగినప్పుడే ఈ పోస్టాపీసుల ప్రారంభోత్సవసృష్టి సార్థకమవుతుంది. ప్రకటనార్థంగా, ఆరంభశూరత్వంగా ఇవి ప్రారంభంకాగూడదనిమాత్రం మేము కోరుకుంటున్నాము.

కలికవాయి బిట్రగుంట

శ్రీ చెన్నకేశవస్వామి, శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానములకు 1961 లో 5 గురు ధర్మకర్తలను ప్రభుత్వం నియమించింది. కాని పాత ట్రస్టీ ఈ నాటికీ క్రొత్తవారికి రికార్డు స్వాధీనంచేయలేదు. ఈ విషయమై జిల్లాస్థానాల కమిషనరుగారికినూడా విన్నవించుకున్నాము. కాని ఫలితం శూన్యం. ఇక ఏదేవుడికి చెప్పుకోమంటారు? ప్రభుత్వం ఈ విషయంలో ఇప్పటికైనా తగు చర్యతీసుకోవడం అవసరం. —గ్రామస్థుడు.

కలెక్టరు కార్యక్రమం

శ్రీ రాజగోపాల్‌గారి కార్యక్రమం–

నవంబరు 22 వేది పొ. 4 గం. సింగరాయకొండ; 23 వేది ఉ. 10–30 నెల్లూరు ప్రయాణం; 24 నెల్లూరు; 25 పొ. 5–30కి ఆత్మకూరు ప్రయాణం; 26 రాపూరు, మోపాడు; 27 వేది కనిగిరి, సింగరాయకొండ; 28 ఉ. 8–30 నెల్లూరు ప్రయాణం; 29 వేది మరుపూరు, మ. 2–30 నెల్లూరు; 30 వేది నెల్లూరు.

గుంటూరు లేఖ

(ముందటి పేజీకొరవ)

గుంటూరు బార్ డ్రమెటిక్ అసోసియేషన్‌వారు 13–11–63 వేది సాయంత్రం శ్రీ సీకాదండయ్య పంతులు హాలులో శ్రీ భమిడిపాటి రాధాకృష్ణ విరచిత, 'కీర్తిశేషులు' నాటకాన్ని జయప్రదంగా, సర్వజనాకర్షణీయంగా ప్రదర్శించారు.

వందేమాతరం గేయాలాపనతో ప్రారంభమైన ఆనాటి సభలో కార్యదర్శి నివేదికా సమర్పణానంతరం,అసోసియేషన్ ప్రెసిడెంటు స్వాగతవాక్య సమర్పణ శ్రీ యస్. వి. యస్. నరసింహారావు (బార్-ఎట్-లా) గారు చేశారు. సభాధ్యక్షులు డిస్ట్రిక్టు సెషన్సు జడ్జి శ్రీ ఎ. డి. వి. రెడ్డి ఎం. ఎ. బి. ఎల్. (బార్-ఎట్-లా) గారి ప్రసంగానంతరం 'కీర్తిశేషులు' నాటక ప్రదర్శన జరిగింది.

నాటకంలో వివిధపాత్రధారుల నటనా చాతురి ఒకఎత్తుకాగా, జమీందారు పాత్రధారి, శ్రీ మాడభూషి శ్రీ నివాసాచారి (అడ్వొకేట్)నటన ప్రేక్షకులను ముగ్ధుల్ని గావించింది. ఆ పాత్రలో రచయిత భావాలకు అపగుణమైన హుందాపూరితనటనను ప్రదర్శించి, శ్రీ శ్రీనివాసాచారిగారు ఆ పాత్రకు క్రొత్త వరవడులు తిర్చి దిద్ది, దక్కని రూపకల్పనచేసి అవరంజకంగా పోషించారు.

శ్రీ గంటి గోపాలం (అడిషనల్ డిస్ట్రిక్టు మున్సిఫ్) బి. ఎస్సీ., బి. ఎల్. గారు, పాత్రల పరిచయాన్ని శ్లాఘాపాత్రంగా చేశారు. 'జన గణ మన'తో ఆనాటి ప్రదర్శనం సర్వజనామోదకరంగా ముగిసింది.

శాసనసభలో నెల్లూరు

(ముందటి పేజీకొరవ)

గాని సైంకర్యం జరిగిన బావతు వివరాలను ఒక నెల్లూరు సభ్యుడు కోరారు. కాని దానికి సంబంధించిన వివరాలు కావాలంటే వేరేప్రశ్న వేయాలని మంత్రిగారు తప్పుకు పోయారు.

భూమిశిస్తు బకాయిలు

గత (1963) మార్చి ఆఖరునాటికి రాష్ట్రంలో భూమిశిస్తు బకాయిలు మొత్తం రు 9,88,26,962. ఇందులో కొత్త బకాయిలు రు 6 కోట్ల 663 వేలని, పాత బకాయిల మొత్తం రు 3 కోట్ల 76 లక్షల 64 వేలని అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి రామచంద్రారెడ్డిగారు నివేదించారు.

ప్రభుత్వం యిచ్చిన అప్పులబాపతు బకాయిలుకూడా 1963 మార్చి ఆఖరునాటికి రు 4,70,76,706 లు అని వారు తెల్పారు.

నెల్లూరుజిల్లాకు సంబంధించి పాతశిస్తు బకాయిలు రూ. 30,98,222 లు మాత్రమే. కొత్త శిస్తుల బకాయిలుకూడా మొత్తం రూ. 37,26,482 లు మాత్రమే. ఇుజాల బకాయిలూ నెల్లూరు జిల్లాలో రూ. 29,56,326–70 లు అనివారు సమర్పించిన స్టేట్ మెంటువల్ల తెలుస్తున్నది.

SIEMENS (జర్మన్) రేడియోలు

6 వాల్వులు 4 బ్యాండ్లు రూ. 415/-
6 వాల్వులు 4 బ్యాండ్లు
3 స్పీకర్లు Hi-Fi } రూ. 575/-

సేల్సుటాక్సు అదనం

సిటీ రేడియో మార్టు

ట్రంకురోడ్డు — నెల్లూరు

Edited, printed and published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore. (A. P)